నువ్వు ఎదగాలంటే ఇలా ఉండాలి

అన్నీ తెలుసుకో, అన్నీ నేర్చుకో కానీ..
ఏమీ తెలియని వానిలాగే కనిపించు
సమాజానికి.. ఎందుకంటే..
లోకానికి ఈర్ష అసూయలు పెరిగిపోయాయి..
ఎదిగేవాణ్ణి చూసినా, బాగుపడేవాడు బ్రతికినా
చూసి తట్టుకోలేకపోతోంది...!


నిజాల నిగ్గు తేల్చే

# చర్చ

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155




తెలంగాణ , సంపుటి : 28 సంచిక : 64 శుక్రవారం, నవంబర్ 28, 2025 , పేజీలు - 12 వెల : 2/-




## రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా

# డాక్యుమెంట్

- భవిష్యత్ ప్రణాళికలు వివరించేలా ఉండాలి
- 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రం
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ
- స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీలో కనిపించాలి
- ఆర్థికాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించాలి
- సమ్మిట్‌కు ప్రధాని మోదీని ఆహ్వానిస్తున్నాం
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై సీఎం
- రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్‌పై సమీక్ష



**హైదరాబాద్,నవంబర్ 27:** పాలసీ డాక్యుమెంట్‌పై సీఎం రేవంత్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా.. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై సీఎం రేవంత్ రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్‌పై ఈ భేటీలో చర్చించారు. 2034 నాటికి ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను మిగతా2లో...

## యువత వల్లే

# స్టార్టప్ విప్లవం

● ప్రపంచానికే ఆదర్శం మన యువత ● దేశంలో 1.5 లక్షల స్టార్టప్‌ల ఏర్పాటు ● మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్ ● ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు

**న్యూఢిల్లీ, 27 :** భారత యువత, ముఖ్యంగా జెన్-జెడ్ తరం వారి ఆత్మ విశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సానుకూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-I'ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మిగతా2లో...

# 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు ఊరట

సింగిల్ బెంచ్ ఉత్తర్వులు కొట్టివేత
ఉత్తర్వులను సస్పెండ్ చేసిన సీజే ధర్మాసనం
తదుపరి విచారణను 6 వారాలకు వాయిదా



2లో

## రాజకీయాల్లో

# గెలుపోటములు సహజం

- మళ్లీ గెలుస్తాం...కెసిఆర్‌ను సిఎంను చేస్తాం
- అసలు యుద్ధం 2028లో ఉంటుంది
- తెలంగాణ భవన్‌లో వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్,నవంబర్ 27:** రాజకీయాల్లో గెలుపోటములు సహజమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ గెలుస్తాం..అధికారంలోకి వస్తామని కెటిఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి ఎపిలో కల్వకుర్తిలో ఎన్టీఆర్ కూడా ఓడిపోయారని ఆయన గుర్తుచేశారు. అసలు యుద్ధం 2028లో ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజల సమక్షంలో బయట పెడుదామని పిలుపు నిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు జరిగాయి. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ మిగతా2లో...



## ఎస్సీ,ఎస్టీలకు మాదిరి

# దివ్యాంగులకు రక్షణ

- కఠిన చట్టాలు అవసరమన్న సుప్రీం ధర్మాసనం

**న్యూఢిల్లీ,27 :** దివ్యాంగులకు కూడా రక్షణ కవచం ఉండాలని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. వారినికించపరిచే వారిపై చర్యలు తీసుకునేందుకు వీలుగా ఎస్సీ/ఎస్టీ చట్టం లాంటి కఠినమైన చట్టాలు అవసరమని సుప్రీం కోర్టుపేర్కొంది. ఈ దిశగా ఆలోచన చేయాలని కేంద్రా నికి సూచించింది. యూట్యూబర్ రణ్‌వీర్ మిగతా2లో...

# సిగాచీ ఫార్మా పేలుడు ఘటన చిన్నదా?



2లో

- 54 మంది చనిపోయిన ఘటన చిన్నదేమీ కాదు - పోలీసులపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం
- నిందితులను గుర్తించకపోవడంపై తీవ్ర అసంతృప్తి - డిసెంబర్ 9కి వాయిదా వేసిన ధర్మాసనం

## ప్రశాంతంగా పంచాయితీ

# ఎన్నికల నిర్వహణ

- పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం
- పోలీస్ అధికారులతో డిజిపి వీడియో కాన్ఫరెన్స్




2లో

## పార్లమెంట్ సమావేశాలపై

# టిడిపి వ్యూహం

పార్టీ ముఖ్యులతో సిఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, నవంబర్ 27 :** పార్లమెంట్ శీతా కాల సమావేశాలు మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు అధ్యక్షతన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావే శమైంది. గురువారం రాజధాని అమరావతిలోని ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో పార్టీ ఎంపీలు, ముఖ్యనేతలతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం, కేంద్రం నుంచి మిగతా2లో...




## మొదలైన పంచాయతీ

# ఎన్నికల సందడి..

నోటిఫికేషన్ విడుదల.. నామినేషన్లు షురూ!

మూడు విడతల్లో జరగనున్న ఎన్నికలు

**హైదరాబాద్, నవంబర్ 27:** తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. గురువారం నుంచి ఈ నెల 29 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామపత్రాలను దాఖలు మిగతా2లో...

## కుంభకోణానికి

# ఆస్కారమే లేదు

- ఇండస్ట్రీయల్ పాలసీపై దుష్ప్రచారం
- పొల్యూషన్ ఫ్రీగా చేయడమే లక్ష్యం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, 27 :** ఇండస్ట్రీయల్ పాలసీ పై కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భాగ్యనగరాన్ని పొల్యూషన్ ఫ్రీగా చేయడమే తమ ప్రభుత్వ పాలసీ లక్ష్యమని వ్యాఖ్యానించారు. మిగతా2లో...

# బతుకమ్మకుంట వ్యవహారం

హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం

డిసెంబర్ 5లోపు కోర్టు ఎదుట హాజరుకు ఆదేశం




**హైదరాబాద్, 27 :** హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంట వివాదంలో డిసెంబర్ 5వ తేదీ లోపు కోర్టు ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావాలని ఏవీ రంగ నాథ్‌ను ఆదేశించింది. లేకుంటే నాన్ బెయిల్‌బుల్ వారెంట్ జారీ మిగతా2లో...

## రాజకీయాల్లో గెలుపోటములు సహజం

(మొదటి పేజీ తరువాయి)

సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బానిసత్వం లేని ఒకే ఒక్క పార్టీ గులాబీ పార్టీ అని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 8 లక్షల ఎకరాలకు కేసీఆర్ సాగునీరు ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. లక్ష్మీదేవిపల్లి 660 మీటర్ల ఎత్తు ఉంటుందని పేర్కొన్నారు. కాళేశ్వరం, పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులను కేసీఆర్ చేపట్టారని అన్నారు. గొలుసుకట్టు రిజర్వాయర్లను 90 శాతం పనులు పూర్తి చేశారని తెలిపారు. ఒక పంపును కూడా కేసీఆర్ ప్రారంభించారని చెప్పారు. పాలమూరు ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం తప్ప రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు. కరెంట్ కష్టాలతో ఎంతమంది చనిపోయారో మీకంతా తెలుసని కేటీఆర్ గుర్తుచేశారు. వైఎస్ హయాంలో ఉచిత కరెంట్ ఇచ్చినా.. ఆరు గంటలే ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో దొంగలు కొట్టే సమయంలో కరెంటు ఇచ్చేవారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు రాలేదని రేవంత్ రెడ్డే చెప్పాడని అన్నారు. కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ, సాగునీరు తెచ్చుకున్నామని తెలిపారు. రైతుకు పెట్టుబడి రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. మన పార్టీ నాయకుల అనైక్యతతోనే ఓడిపోయామని కేటీఆర్ అన్నారు. మనం చేసిన పనులు సరిగ్గా చెప్పుకోలేదని తెలిపారు. సోషల్‌మీడియాలో చెప్పిన అబద్దాలను ప్రజలు నమ్మారని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93వేల కోట్ల ఖర్చు అయ్యిందని.. కానీ రాహుల్ గాంధీ వచ్చి రూ.లక్ష కోట్ల కుంభకోణం అంటే ప్రజలు నమ్మారని అన్నారు. ప్రజలు ఆరు గ్యారంటీల గారడిలో పడి మోసపోయారని తెలిపారు. కల్వకుర్తిలో ఆస్పత్రి లేదని ఎమ్మెల్యే నారాయణ రెడ్డి మాట్లాడుతున్నాడని.. 60 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించారు. పదేండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ బాధ్యుడా అని నిలదీశారు. 420 హామీలను కాంగ్రెస్ నాయకులు తుంగలో తొక్కారని కేటీఆర్ విమర్శించారు. ఇప్పుడు ఏం చేశావని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీస్తే ఫ్రీ బస్సు అంటున్నాడని తెలిపారు. మహిళలకు ఫ్రీ అంటూ పురుషులకు డబుల్ రేట్లు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి రైతుబంధు ఎగ్గొట్టేసరికి కేసీఆర్ గుర్తుకొచ్చిండు అని కేటీఆర్ అన్నారు. ఏ ఊళ్లో అయినా పది మంది గుమిగూడితే.. తొందరగా కేసీఆర్‌ను తెచ్చుకోవాలని అనుకుంటున్నారని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని వ్యాఖ్యానించారు.

## 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు ఊరట

**హైదరాబాద్, నవంబర్ 27 :** 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు హైకోర్టులో ఊరట లభించింది. గ్రూప్-2పై సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు సీజే ధర్మాసనం జారీ చేసింది. 2015 గ్రూప్-2 నియామకాలు రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పును ఇచ్చింది. సింగిల్ బెంచ్ తీర్పును పిటిషనర్ డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు. సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది.గ్రూప్ 2 నియామకాలను రద్దు చేస్తూ సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన సీజే ధర్మాసనం తదుపరి విచారణను 6 వారాలకు వాయిదా వేసింది. 2019 అక్టోబర్ 24న చేపట్టిన గ్రూప్ 2 నియామకాలను రద్దు చేస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక ఈ నెల 17వ తేదీన ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రూప్ 2 జవాబు పత్రాల్లో వైట్ నర్ వినియోగం, డబుల్ బబ్లింగ్ చేసిన పార్ట్ బీ పత్రాలను మూల్యాంకనం చేయడం చెల్లదని సింగిల్ బెంచ్ ఉత్తర్వుల్లో పేర్కొంది. ట్యాంపరింగ్ జరిగినట్లు స్పష్టంగా కనిపించినప్పటికీ వాటిని పక్కన పెట్టకుండా మూల్యాంకనం చేయడం చెల్లదని స్పష్టం చేసింది. సాంకేతిక కమిటీ సిఫార్సులకు విరుద్ధంగా చేసిన మూల్యాంకనం ఆధారంగా చేపట్టిన నియామకాలు చెల్లవని రద్దు చేస్తూ మరోసారి మూల్యాంకనం చేసి అర్హుల జాబితాను విడుదల చేయాలని జస్టిస్ నగేశ్ భీమపాక ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఈ ప్రక్రియ అంతా 8 వారాల్లో ముగియాలని టీజీపీఎస్సీని ఆదేశించారు. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ డిప్యూటీ తహసీల్దార్ కిరణ్ కుమార్ అప్పీలు దాఖలు చేశారు.కాగా ఈ అప్పీలు సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. సింగిల్ బెంచ్ ఉత్తర్వులు సరిగ్గా లేవని దీనివల్ల ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు నష్టపోవాల్సి వస్తుందని వాదించారు. డబుల్ బబ్లింగ్, వైట్‌నర్ వినియోగం అని ఉత్తర్వుల్లో పేర్కొన్నారని అన్నీ పరిగణలోకి తీసుకొని టీజీపీఎస్‌సీ నియామక ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. 2019లో ఎంపికైన అభ్యర్థులు ఇప్పుడు వివిధ హోదాల్లో ఆరేళ్లుగా విధులు నిర్వహిస్తున్నారని సింగిల్ బెంచ్ ఉత్తర్వుల వల్ల వాళ్లందరికీ నష్టం జరుగుతుందన్నారు. అప్పీలుపై వాదనలు విన్న సీజే ధర్మాసనం సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. 2015లో గ్రూప్ 2 నోటిఫికేషన్ జారీ చేశారు. 2016లో మరికొన్ని పోస్టులు కలిపి అనుబంధ నోటిఫికేషన్ ఇచ్చారు. వివిధ కేటగిరీల కింద మొత్తం 1,032 పోస్టులకు 2016 నవంబరులో పరీక్షలు నిర్వహించారు. కొంత మంది అభ్యర్థులు వైట్‌నర్ ఉపయోగించారని మరికొంత డబుల్ బబ్లింగ్ చేశారని 2017లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటీషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు సాంకేతిక కమిటీ ఏర్పాటు చేసింది. సాంకేతిక కమిటీ హైకోర్టుకు కొన్ని సూచనలు సమర్పించింది. దాని ప్రకారం ఓఎంఆర్ షీట్ లోని పార్ట్ ఏ లో వ్యక్తిగత వివరాలు, బుక్ లెట్ నెంబరుకు సంబంధించి చెరిపివేతలున్నా సమస్య కాదని తెలిపింది.పార్ట్ బీలో 150 ప్రశ్నల విషయంలో వైట్‌నర్ వాడినట్లు గుర్తిస్తే ఆ జవాబులను పరిగణలోకి తీసుకోవద్దని సాంకేతిక కమిటీ సూచించింది. దీని ఆధారంగా మూల్యాంకనం చేసి 2019 అక్టోబరులో అర్హుల జాబితా ప్రకటించి నియామక పత్రాలిచ్చారు. ట్యాంపరింగ్ జరిగినా మూల్యాంకనం చేసి అర్హులను ఎంపిక చేశారంటూ మళ్లీ 6 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటీషన్లపై సుదీర్ఘ విచారణ చేపట్టిన జస్టిస్ నగేశ్ భీమపాక నియామకాలు రద్దు చేస్తూ ఈనెల 17వ తేదీన తీర్పు వెలువరించారు.

## సిగాచీ ఫార్మా పేలుడు ఘటన చిన్నదా?

**హైదరాబాద్,నవంబర్ 27**

సిగాచీ ఫార్మా పరిశ్రమలో 54 మంది కార్మికుల ప్రాణాలను బలిగొన్న పేలుడు ఘటనలో పోలీసు దర్యాప్తు తీరును తెలంగాణ హైకోర్టు తీవ్రంగా తప్పు పట్టింది. ఇంత పెద్ద దుర్ఘటన జరిగి నెలలు గడుస్తున్నా దర్యాప్తు పూర్తి కాకపోవడంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇది సాధారణ ప్రమాదం కాదని, ఇంతటి ఘోరంపై దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని చెప్పడం దారుణమని వ్యాఖ్యానించింది. ఈ ఘటనపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పోలీసుల వైఖరిపై ధర్మాసనం ప్రశ్నల వర్షం కురిపించింది. "ఇప్పటికే 237 మంది సాక్షులను విచారించినా పురోగతి ఏది? పేలుడుకు బాధ్యులైన వారిని ఇప్పటివరకు ఎందుకు గుర్తించలేదు?" అని నిలదీసింది. ఇంతటి తీవ్రమైన ఘటనకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయకపోగా, కేవలం డీఎస్పీ స్థాయి అధికారితో దర్యాప్తు చేయించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు దర్యాప్తు పురోగతిపై పూర్తిస్థాయి నివేదికను వెంటనే సమర్పించాలని అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణకు దర్యాప్తు అధికారి తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేసింది. దర్యాప్తులో పారదర్శకత లోపించరాదని, వేగంగా పూర్తి చేసి బాధితుల కుటుంబాలకు న్యాయం చేయాలని సూచించింది. అనంతరం, తదుపరి విచారణను డిసెంబర్ 9కి వాయిదా వేసింది.

## ప్రశాంతంగా పంచాయితీ ఎన్నికల నిర్వహణ




**హైదరాబాద్, నవంబర్ 27** రాష్ట్రంలో జరగబోయే పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని స్థాయిల పోలీస్ అధికారులు కృషి చేయాలని రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి ఆదేశించారు. ఎన్నికల నిర్వహణపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ కమిషనరేట్ మినహా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలు మొదలుకొని స్టేషన్ హౌస్ ఆఫీసర్ల స్థాయి వరకు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలు గ్రామీణ ప్రాంతాల్లో జరిగే పంచాయతీ ఎన్నికలు సజావుగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికలను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని,ఆరోపణలకు ఆస్కారం ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో శాంతి భద్రతల అదనపు

## కుంభకోణానికి ఆస్కారమే లేదు

(మొదటి పేజీ తరువాయి)

లేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం తెచ్చింది పారదర్శకమైన పాలసీ అని చెప్పుకొచ్చారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు . బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు తాము తెచ్చిన ఇండస్ట్రీయల్ పాలసీ అర్థం కాలేదని తెలిపారు. ప్రతిపక్షాల నేతలు కావాలనే తమ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని ధ్వజమెత్తారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చేందుకు ఇండస్ట్రీలను ఓఆర్ఆర్ బయటకు పంపాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. ఈ పాలసీ తమ ప్రభుత్వం కొత్తగా తెచ్చినది కాదని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వంలో కూడా ఈ పాలసీపై చర్చ జరిగిందని గుర్తుచేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేది లేదని... పాలసీ మార్చేది లేదని చెప్పుకొచ్చారు. ఇండస్ట్రీయల్ పాలసీ రూపకల్పనలో తాను భాగమై ఉన్నానని వివరించారు. కొత్త ఇండస్ట్రీయల్ పాలసీతో తెలంగాణ రాష్ట్రానికి అదనపు ఆదాయం వస్తుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా ప్రతిపక్షాల నేతలకు వ్యతిరేకించాలనే ఉద్దేశ్యం తప్పా ఏం లేదని విమర్శించారు. అయితే, నల్గొండ డీసీసీ నియామకంపై స్పందించడానికి నిరాకరించారు. పార్టీ ఇంటర్నల్ విషయాలను బయట మాట్లాడనని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. తమ ప్రభుత్వంలో విద్యుత్ శాఖలో ఎలాంటి కుంభకోణం జరగలేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో భద్రాద్రి కొత్తగూడెం పవర్ ప్రాజెక్టు పెద్ద కుంభకోణం జరిగిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఇండియా బుల్ అనే కంపెనీ దగ్గర ఉపయోగంలో లేని ఎక్విప్‌మెంట్ ఎందుకు కొన్నదని ప్రశ్నించారు. భద్రాద్రి ప్రాజెక్టులో అవుట్ డేటెడ్ టెక్నాలజీ వాడాల్సిన అవసరం ఏముంది..? అని నిలదీశారు. భద్రాద్రి ప్రాజెక్టు అనవసరంగా తెలంగాణ ప్రజలపై రుద్దిన ప్రాజెక్టు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శలు చేశారు.

## మావి పండగ చీరలు...రేవంత్ వన్నీ ఓట్ల చీరలు: మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శలు

**సిద్దిపేట, నవంబర్ 27** స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల పేరుతో బీసీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మోసం చేశారని మాజీమంత్రి హరీశ్‌రావు మరోమారు విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి.. కేవలం 17 శాతమే ఇచ్చారన్నారు. కేసీఆర్.. పండుగ కోసం చీరలిస్తే రేవంత్‌రెడ్డి మాత్రం ఓట్ల కోసమే చీరలు పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రికి ఎంతసేపూ ఓట్ల రాజకీయమే తప్ప.. రాష్ట్ర ప్రయోజనాల మీద శ్రద్ధ లేదన్నారు. సిద్దిపేటలోని భారత రాష్ట్ర సమితి జిల్లా కార్యాలయంలో గురువారం దీక్షా దివస్ సన్నాహక సమావేశం నిర్వహించారు.

## యువత వల్లే స్టార్టప్ విప్లవం

(మొదటి పేజీ తరువాయి)

మోదీ మాట్లాడుతూ... "మన యువత, మన జెన్-జెడ్ ప్రతి రంగంలోని సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు. వారి ఆత్మవిశ్వాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలకు స్ఫూర్తిని స్తుంది" అని తెలిపారు. భారత ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని ప్రైవేటుకు తెరిచినప్పుడు, మన యువ త ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుందని ఆయన గుర్తుచేశారు. దేశంలో ప్రైవేట్ అంతరిక్ష విప్లవానికి యువత ఉత్సాహమే కారణమని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం 300కు పైగా స్పేస్ స్టార్టప్‌లు భారత అంతరిక్ష భవిష్యత్తుకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ స్టార్టప్‌ల లో చాలా వరకు పరిమిత వనరులతో చిన్న బృందాలుగా ప్రారంభమైనప్పటికీ, ఉన్నత శిఖరాలకు చేరాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాయని కొనియాడారు. గత దశాబ్ద కాలంలో దేశంలో స్టార్టప్ విప్లవం వచ్చిందని, భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని మోదీ నొక్కిచెప్పారు. దేశంలో 1.5 లక్షలకు పైగా రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నాయని, ఇవి కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి కూడా పుట్టు కొస్తున్నాయని వివరించారు. ఫిన్‌టెక్, అగ్రిటెక్, హెల్త్‌టెక్ వంటి రంగాలతో పాటు ఇప్పుడు డీప్-టెక్, హార్డ్‌వేర్ ఆవిష్కరణల వైపు కూడా యువత అడుగులు వేస్తోందని మోదీ హర్షం వ్యక్తం చేశారు.

## ఎస్సీ,ఎస్టీలకు మాదిరి దివ్యాంగులకు రక్షణ

(మొదటి పేజీ తరువాయి)

అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించి పిటిషన్ల విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. కండరాల క్షీణత సమస్యపై అవగాహన కల్పిస్తూ బాధితులతో కలిసి ఓ ప్రదర్శన నిర్వహించాలని సమయ్ రైనాకు సుప్రీం కోర్టు సూచించింది. ఓ ఆన్‌లైన్ షోలో వెన్నెముక కండరాల క్షీణతతో బాధపడుతున్న ఓ చిన్నారికి అవసరమైన ఔషధాల గురించి ప్రస్తావిస్తూ వారిని కించపరిచే విధంగా సమయ్ రైనా మాట్లాడాడు. ఈ షోలో పాల్గొన్న వారిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ అరుదైన వ్యాధిపై పోరాడుతున్న స్వచ్ఛంద సంస్థ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం.. ఆ షోలో పాల్గొన్న వారు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆదేశించింది. ఈ మేరకు సమయ్ రైనా క్షమాపణలు చెప్పాడు.రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించిన పిటిషన్లను సుప్రీం కోర్టు నేడు విచారించింది. బాధితుల తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అపరాజితా సింగ్.. కమెడియన్ వ్యాఖ్యలు చిన్నారులను కించపరిచేలా ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వారు ఎంతో ప్రతిభావంతులని, ఇలాంటి వ్యాఖ్యలు క్రౌడ్ ఫండింగ్‌కు ఇబ్బందిగా మారుతాయన్నారు. వీటితో సీజేఐ జస్టిస్ సుర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఏకీభవించింది. దివ్యాంగులపై ఎవరైనా కించ పరిచే వ్యాఖ్యలు చేస్తే.. ఎస్సీ/ఎస్టీ చట్టం మాదిరిగా కఠిన చట్టాన్ని తీసుకువచ్చే విషయంపై ఎందుకు ఆలోచించరని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను సుప్రీం ధర్మాసనం అడిగింది. దివ్యాంగులకు రక్షణ కల్పించేందుకు కఠిన చట్టాలు తీసుకువచ్చే విషయంపై ఆలోచించాలని సూచించింది. వారికి కావాల్సింది గౌరవ, మర్యాదలని.. వారి విజయాలను చాటిచెప్పేందుకు మీ వేదికను (ఆన్‌లైన్ షో) ఉపయోగించాలని యూట్యూబర్‌లకు సూచించింది.

## పార్లమెంట్ సమావేశాలపై టిడిపి వ్యూహం

(మొదటి పేజీ తరువాయి)

రావాల్సిన ప్రయోజనాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సందర్భంగా చర్చించారు. మరోవైపు ఏపీలో కూటమి ప్రభుత్వ పాలన సాగుతోంది. దీంతో ఏపీలో అభివృద్ధికి కేంద్రం తన వంతు సహాయ సహకారాలు అందిస్తుంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభమవుతాయి. ఇవి డిసెంబర్ 19వ తేదీతో ముగుస్తాయి. 2014లో ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ తొలిసారి బాధ్యతలు చేపట్టారు. ఆయన అధికారం చేపట్టిన తర్వాత జరుగుతున్న శీతాకాల సమావేశాల్లో ఇది అత్యంత తక్కువ కాలం. అంటే కేవలం 19 రోజులు మాత్రమే ఈ సమావేశాలు జరగనున్నాయి.

## రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా డాక్యుమెంట్

(మొదటి పేజీ తరువాయి)

తీర్చిదిద్దేలా స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీలో ఉండాలని స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ పాలసీ, భవిష్యత్ ప్రణాళికలు వివరించేలా పాలసీ డాక్యుమెంట్ ఉండాలని అధికారులకు సూచించారు.కాగా డిసెంబర్ 8,9 తేదీల్లో ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానించనున్నట్లు సీఎం రేవంత్ ఇప్పటికే వెల్లడించారు. కేంద్ర మంత్రులతో పాటు సమ్మిట్‌కు ఆహ్వానించాల్సిన దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖుల జాబితా ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. పెట్టుబడు లకు సంబంధించిన ఒప్పందాలు చేసుకునే సమయంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమ్మిట్‌లో సంక్షేమం, వైద్యం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు తదితర విభాగాల స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్లీనరీలో విభాగాల వారీగా వివిధ అంశాలపై మాట్లాడేందుకు వక్తలకు సంబంధించిన పక్కా ప్రణాళికను సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి ఈవెంట్ బాధ్యతను ఒక్కో సీనియర్ ఐఏఎస్ అధికారికి అప్పగించాలని ముఖ్యమంత్రి సూచించారు.

## బతుకమ్మకుంట వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

బతుకమ్మకుంట వ్యవహారంలో హైకోర్టుకు ఏవీ రంగనాథ్ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో ఆయనపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంటలోని ప్రైవేట్ స్థలంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ ప్రైవేట్ స్థలంలో ఎటువంటి మార్పులు చేర్పులు చేయవద్దంటూ ఈ ఏడాది జూన్12వ తేదీన కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ ఉత్తర్వులను హైడ్రా కమిషనర్ రంగ నాథ్ ఉల్లంఘిం చారంటూ ఎడ్ల సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు విచారణ చేపట్టింది.

## మొదలైన పంచాయతీ ఎన్నికల సందడి..

(మొదటి పేజీ తరువాయి)

చేసేందుకు అవకాశం ఉంటుంది. ఈ నెల 30న నామినేషన్లను పరిశీలిస్తారు. అదే రోజు సాయంత్రం బరిలో నిలిచిన అభ్యర్థు లతో కూడిన తుది జాబితాను ప్రకటిస్తారు. డిసెంబర్ 3 వరకు ఉపసంహరణకు అవకాశం ఉంటుంది.తొలిదశలో 4,236 గ్రామాలకు ఎన్నికలు జరుగనుండగా.. 37,450 వార్డుల్లో పోలింగ్ డిసెంబర్ 3న పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను ప్రకటించనున్నారు. డిసెంబర్ 11న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగుతుంది. అదేరోజు మధ్యాహ్నం ఓట్లు లెక్కించి వార్డు సభ్యులు, సర్పంచ్ ఫలితాలను వెల్లడించనున్నారు. అదే సమయంలో తొలి విడతలో ఎన్నికలు జరిగే 189 మండలాల్లోని 4,236 గ్రామాల్లో ఫొటోతో కూడిన ఓటర్ల జాబితాలను ప్రదర్శించనున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించడంతో గ్రామాల్లో సందడి నెలకొన్నది.

చర్చ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం, నవంబర్ 28, 2025



# నవభారత్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని బొమ్మసాని సుగంధినికి అంతర్జాతీయ గుర్తింపు

చర్చ : కొత్తగూడెం :ఉత్తర అమెరికా తెలుగు సంఘం నిర్వహిస్తున్న అంతర్జాతీయ బాల రచయితల సమ్మేళనంలో పాల్గొనటానికి ఆహ్వానంఉత్తర అమెరికా తెలుగు సంఘంప్రపంచ సాహిత్య వేదిక ప్రతిష్టాత్మకంగా నవంబర్ 30, 2025 ఆదివారం అంతర్జాలంలో ప్రతిష్టాత్మకంగా 13 గంటల పాటు బాలసాహిత్య భేరి పేరుతో "అంతర్జాతీయ బాల రచయితల సమ్మేళనం" నిర్వహిస్తుంది. ఈ విశేషమైన కార్యక్రమంలో పాల్గొనటానికి తెలంగాణ రాష్ట్రం,భద్రాద్రి కొత్తగూడెంజిల్లా, పాల్వంచ లో ఉన్న నవభారత్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని బి.సుగంధిని బి.విజయ ప్రకాష్ ఎంపికయింది. కథ, వచన కవిత్వం, గేయం, పద్యం విభాగాల్లో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు విద్యార్థిని విద్యార్థులు 101 మంది కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ




చిన్నారి కథ విభాగంలో ఎంపికైందని మూడు నిమిషాల పాటు కథ వినిపిస్తుందని పాఠశాల కరస్పాండెంట్ సంతోష్ గారు,ప్రిన్సిపల్ ఎన్.వి.కె ప్రసాద్ గారు హర్షాన్ని వ్యక్తంజేశారు.విశ్వవిద్యాలయాల వైస్ చాన్స్ లర్లు, కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు, ప్రఖ్యాత బాల సాహితీవేత్తలు, జాతీయ అంతర్జాతీయ ప్రముఖులు పాల్గొంటున్న ఈ అంతర్జాతీయ కార్యక్రమంలో
తమ పాఠశాల విద్యార్థినికి అరుదైన అవకాశం కల్పించిన తానా అధ్యక్షులు డాక్టర్ నరేన్ కొడాలి గారికి, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ తోటకూర ప్రసాద్ గారికి, సమన్వయకర్త శ్రీ చిగురుమళ్ళ శ్రీనివాస్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# పంచాయతీ ఎన్నికల తొలి విడత నోటిఫికేషన్లు జారీ, నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

- నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

చర్చ :- కరీంనగర్ : గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ కరీంనగర్ జిల్లాలో తొలి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్లు జారీ చేశారు.తొలి విడతలో కరీంనగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని గంగాధర, రామడుగు, చొప్పదండి, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల్లోని 92 సర్పంచ్, 866 వార్డు మెంబర్ల స్థానాలకు గురువారం నోటిఫికేషన్ విడుదల చేసి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో రామడుగు మండలం వెదిర గ్రామ పంచాయతీ కార్యాలయంలో వెదిర, వెలిచాల గ్రామాల పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రంలో సదుపాయాలు పరిశీలించారు. నామినేషన్ పత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని




ఆరా తీశారు. నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు



అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట రామడుగు తహసిల్దార్ రాజేశ్వరి, ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్, స్థానిక అధికారులు ఉన్నారు.

# జాగృతిలో మహిళల చేరికలు

- సైదాపూర్ మండలంలో జాగృతిలోకి భారీగా చేరికలు
- కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతమే మా లక్ష్యం.
- ప్రజా సమస్యల పరిష్కారం కోసం జాగృతి పోరడుతుంది.
- రాష్ట్రంలో జాగృతి కార్యలయాలు జనతా గ్యారేజ్ లా పనిచేస్తున్నాయి

చర్చ :- బ్యూరో కరీంనగర్ :ఈరోజు కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఘనపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల మహిళ నాయకులు సుద్దాల రజిని గారి ఆధ్వర్యంలో పలువురు మహిళలు జాగృతిలో చేరినారు. చేరిన వారికి జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ కండువాలు జాగృతిలో చేరిన గడప స్వరూప, పిట్టల సంగీత, కాసర్ల పద్మ, తాళ్ళపల్లి విజయ, కుట్ల రామ్య, బాసరాజు లావణ్య, శాంతావ్వ, అందె లక్ష్మీ, కుమారస్వామి, తిరుపతి, లత, సుద్దాల మంజుల జాగృతి కండువాలు కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం, అదేవిధంగా తెలంగాణ సంస్కృతి




సంప్రదాయాల పరిరక్షణ కోసం జాగృతి అధ్యక్షురాలు కవితక్క నిరంతరం కృషి చేస్తుందని మహిళల సమస్యల పరిష్కారానికి ముఖ్యంగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ సాధన కోసం ఢిల్లీ పార్లమెంట్ ముందు ధర్నా చేసి మహిళా రిజర్వేషన్ బిల్లును సాధించిందని వారు అన్నారు. రాష్ట్రంలో ఉన్న గ్రూప్ విద్యార్థుల కోసం, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం యువకుల మరియు సింగరేణి ఉద్యోగులు ఇలా అనేక సమస్యల పైన కవితక్క నాయకత్వంలో జాగృతి పోరాటం చేస్తుందని వారన్నారు. రాష్ట్రంలో జాగృతి కార్యలయం ఒక జనతా గ్యారేజ్ లాగా పనిచేస్తుందని. ప్రజలు కవితక్కకు



చెప్పుకుంటేనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందనే అభిప్రాయం ఉందని వారు అన్నారు రానున్న రోజులలో తెలంగాణ రాష్ట్రానికి కవితక్క నాయకత్వం వహించాలని ప్రజలు కోరుకుంటున్నారని జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో సైదాపూర్ మండల జాగృతి ఇంచార్జ్ హాస్నాబాద్ రాజ్ కుమార్, మహిళా విభాగం నాయకురాలు జంగా అపర్ణ, ఆదివాసి జాగృతి జిల్లా అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, జాగృతి సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా దివ్యాంగుల ఆటల పోటీలు పోటీలను ప్రారంభించిన కలెక్టర్



చర్చ :- ప్రతినిధి కరీంనగర్ : మహిళలు, పిల్లలు, వికలాంగులు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగుల జిల్లా స్థాయి ఆటల పోటీలు కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా జరిగాయి.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ



కార్యక్రమానికి హాజరై పలు ఆటల పోటీలను ప్రారంభించారు. గెలుపొందిన వారికి మెడల్స్ అందజేశారు.చెస్, క్యారం, రన్నింగ్, షార్ట్ పుట్, జావలిన్ త్రో వంటి పోటీల్లో విభాగాల వారీగా అంధులు, బధిరులు, శారీరక, మానసిక దివ్యాంగులు

తమ ప్రతిభను చాటారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల మానసిక వికాసానికి ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి ఎం సరస్వతి మాట్లాడుతూ వచ్చేనెల మూడవ తేదీన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ఈ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలను త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా తరపున పంపించడం జరుగుతుందని తెలిపారు. బాల్య వివాహ్ ముక్త్ భారత్ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడ శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, లయన్స్ క్లబ్ ప్రతినిధి శివ కాంత్, రెడ్ క్రాస్ సోసైటీ అధ్యక్షులు పెండ్యాల కేశవరెడ్డి, వివిధ సంఘాల ప్రతినిధులు వెన్నం శ్రీనివాస్, మొగిలి లక్ష్మణ్, కె. నర్సయ్య, వై. సురేష్, రాజశేఖర్ రెడ్డి, ప్రభుత్వ అంధుల, బధిరుల, మానసిక పాఠశాలల చిన్నారులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఇన్‌చార్జిగా మురళి

చర్చ, సత్తుపల్లి:సింగరేణి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం సత్తుపల్లి ఏరియా ఇన్‌చార్జిగా గాదె మురళీ కృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ నియామకపత్రాన్ని అందించారు. గురువారం సత్తుపల్లిలో సింగరేణి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ సంస్థలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ యూనియన్ కృషి చేస్తుందని, ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సహాయ



సహకారాలతో కాంట్రాక్ట్ ఉద్యోగులకు సింగరేణి సంస్థ లాభాలలో మొదటి సంవత్సరం రూ.5 వేలు, 2వ సంవత్సరం రూ.5,500 ఇప్పించిన ఘనత ఐఎన్టీయూసీకే దక్కుతుందన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులందరూ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు క్రాంతి కుమార్, రామారావు, బాలాజీ, పోచం శ్రీనివాస్, మల్లారపు కొమరయ్య, కొలుగూరి వెంకటస్వామి, బాజీ, రవిశంకర్, ఖాజా, చాంద్, ఐవి రెడ్డి, శ్రీధర్, సురేష్, శ్రీని వాస్, సందీప్, దావూద్, రాము, రాంబాబు, శ్రీధర్, అఫ్రోజ్, పా షా, రాజశేఖర్, కిరణ్, గోపి, విజయ్, సుభానీ, వీరబాబు, రా జేష్, ప్రసాద్, సత్యం, శ్రీను లోకేష్, పవన్, వెంకటేశ్వర్రావు, రమేష్, ఇతర ముఖ్య నాయకులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలో ఎంపికైన రవళి



చర్చ:- హుస్నాబాద్:హుస్నాబాద్ పట్టణానికి చెందిన పచ్చిమట్ల శ్రీనివాస్ కూతురు పచ్చిమట్ల రవళి రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలో మూడవ స్థానంలో నిలిచి, జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు రవళిని అభినందించారు. వచ్చే నెలలో జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలు ఒడిసా రాష్ట్రంలో జరుగుతున్న సందర్భంగా అక్కడికి వెళ్లాడానికి రవాణా ఖర్చులకు డబ్బులు అవసరమౌతాయని బీజేపీ నాయకులకు తెలుపుగా, రవాణా ఖర్చులకు, 5000 రూపాయలను సహాయం చేయడం జరిగింది. రవళిని అభినందించి, శాలువాతో సత్కారించి, జాతీయ స్థాయిలో గెలుపొంది, హుస్నాబాద్ ప్రాంతానికి గోప్ప పేరు, కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు బోడిగే వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజేందర్ చారీ, బీజేపీ సీనియర్ నాయకులు వేముల దేవేందర్ రెడ్డి, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్ ,ఆశాడపు శ్రీనివాస్, వార్డు ప్రజలు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.ద

# పిఆర్సి వెంటనే ప్రకటించాలి: టిఎస్ యూటీఎఫ్







చర్చ, కొత్తగూడెం:పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలు, పిఆర్సిని వెంటనే ప్రకటించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఎస్. వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. లక్ష్మీదేవి పల్లి మండల టిఎస్ యూటీఎఫ్ మహాసభల సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెట్ నుండి 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని అన్నారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్ లక్ష్మీదేవిపల్లి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా లక్ష్మ, ప్రధాన కార్యదర్శిగా జి.నాగేశ్వరావు, ఉపాధ్యక్షులుగా అనసూయ, సురేష్, కార్యదర్శులుగా కృష్ణ, పూర్ణచందర్ రావు, మాధవి, లక్ష్మి, ఆడిటర్‌గా బాలుని నియమితులయ్యారు. ఎన్నికల అధికారిగా హాతీరాం వ్యవహరించారు. ఈ మహాసభలకు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్. కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ ఎం.రాజయ్య, జిల్లా కార్యదర్శులు పద్మారాణి, తావూరియా, జిల్లా ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ దాసు, సుజాతనగర్ మండల కమిటీ సభ్యులు రామదాసు, రాజారావు, శంకర్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా రెండు కోట్లకు పైగా ఆధార్ కార్డుల రద్దు

చర్చ:- హుస్నాబాద్:మరణించిన వారి ఆధార్ నంబర్లను రద్దు చేస్తున్నట్లు తెలిపిన యూఐడీఏఐఆధార్ వివరాల దుర్విని యోగాన్ని అరికట్టేం దుకే ఈ చర్యలుమరణ ధ్రువీకరణపత్రంతో ఆధార్ రద్దుకు కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చన్న యూఐడీఏఐదేశవ్యాప్తంగా మరణించిన వ్యక్తులకు సంబంధించిన 2 కోట్లకు పైగా ఆధార్ నంబర్లను రద్దు (డీయాక్టివేట్) చేసినట్లు భారతీయ విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూ ఐడీఏఐ) బుధవారం వెల్లడించింది. ఆధార్ డేటాను ప్రక్షాళన చేయడంతో పాటు, వివరాల దుర్వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో ఈ చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేసింది.అంతేకాకుండా, మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులు కూడా వారి ఆధార్ నంబర్‌ను రద్దు చేయడానికి అవకాశం కల్పించినట్లు యూఐడీఏఐ సూచించింది. చనిపోయిన వ్యక్తి మరణ ధ్రువీకరణ పత్రాన్ని 'మై ఆధార్' వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసి, ఆధార్ రద్దు కోసం సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది.




# ది స్కై సోలార్ సొల్యూషన్స్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన కోనేరు చిన్ని





చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:కొత్తగూడెం నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లి మండలం డాక్టర్ విజయలక్ష్మి హాస్పటల్ పక్కన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని) ముఖ్యఅతిథిగా హాజరై ది స్కై ఎంటర్ ప్రైజెస్ రూఫ్ టాప్ సోలార్ సొల్యూషన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం కోనేరు చిన్ని స్కై సోలార్ యాజమాన్యాన్ని అభినంధించి శాలువాతో సత్కరించారు. నియోజకవర్గంలోని యువతి, యువకులు నైపుణ్యత ఉన్న రంగాన్ని ఎంచుకొని భవిష్యత్తులో ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, మాజీ మున్సిపల్ రవి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుగులోత్ కృష్ణ, రవి గౌడ్, పొన్నెకంటి రాజు, హరిహరన్ యాదవ్, దినేష్ గౌడ్, అల్లి వినయ్, ఎండి అజీమ్, ఎస్ జస్వంత్, స్కై సోలార్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చల్లగుల్ల నారాయణరావు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల



చర్చ, సత్తుపల్లి:పట్టణ పరిధిలోని కాకర్లపల్లి రోడ్డులో గత రెండు రోజులు క్రితం మరణించిన చల్లగుళ్ళ నారాయణ రావు కుటుంబ సభ్యులను రాష్ట్ర వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం పరామర్శించారు. ముందుగా చల్లగుళ్ళ నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల వెంట సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, పువ్వాళ్ళ ఉమా, చీకటి రంగారావు, టోపీ శ్రీను, చల్లగుల్ల పుల్లయ్య, వినుకొండ కృష్ణ, నరేందర్ రెడ్డితో పాటు పట్టణ మరియు మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు ఉన్నారు.

# నామినేషన్ సెంటర్లను పరిశీలించిన సీఐ నాగరాజు




చర్చ, దమ్మపేట:స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో దమ్మపేట మండల పరిధిలోని నామినేషన్ల సెంటర్లను అశ్వారావుపేట సీఐ నాగరాజు రెడ్డి పరిశీలించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కొరకు ఏర్పాటు చేయబడిన పది సర్పంచ్, వార్డు మెంబర్ల నామినేషన్ సెంటర్లను దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డితో కలిసి పరిశీలించి, బందోబస్తు ఏర్పాట్లు గురించి తగు సూచనలు చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున నాయకులు, ప్రజలు అందరూ కూడా ఎన్నికల నియమావళిని పాటించవలసిందిగా కోరారు.

## సమన్వయంతో కలిసి పని చేస్తేనే అభ్యర్థుల విజయం తేలికవుతుంది ఎమ్మెల్యే జారే





చర్చ – అశ్వారావుపేట :గ్రామపంచాయతీ ఎన్నికలు డిసెంబర్ నెలలో 11, 14, 17 తేదీలలో జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయ లక్ష్యంతో చంద్రుగొండ మండల కేంద్రంలో మరియు అశ్వారావుపేట మండలం లోని వినాయకపురం గ్రామంలో విస్తృత స్థాయి సమీక్షా సమావేశాలు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారుఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల ప్రతినిధులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ప్రజల సంక్షేమం ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రజలకు అందేలా చేయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే అభివృద్ధి మరింత వేగవంతమవుతుందన్నారు నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును అభివృద్ధి పథకాల అమలును ప్రతి ఓటరుకు వివరించాలని సూచించారు. అభ్యర్థుల విజయమే గ్రామాల అభివృద్ధికి బలమైన పునాది అవుతుందన్నారు ప్రజల నమ్మకాన్ని గెలుచుకునేలా ప్రతి గ్రామంలో సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే జారే కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో సత్తా చాటిన సత్తుపల్లి విద్యార్థులు



చర్చ, సత్తుపల్లి:జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక పరీక్ష అయిన యూనిఫైడ్ సైబర్ ఒలింపియాడ్ (యూ.సి.ఓ)లో సత్తుపల్లికి చెందిన శ్రీ చైతన్య కరికులం విద్యార్థులు సత్తా చాటారు. గత నెల నిర్వహించిన యూనిఫైడ్ సైబర్ ఒలింపియాడ్ పరీక్షల్లో ఆల్ ఇండియా స్థాయిలో విశిష్ట ఫలితాలు సాధించారు. ఈ ప్రతిష్టాత్మక పరీక్షల్లో ఆల్ ఇండియా 7వ ర్యాంక్‌ను దాసరి ఖాస్వి, 10వ ర్యాంక్‌ను ఆర్. కెనీషా, 12వ ర్యాంక్‌ను మన్విత సాధించారు. ఈ ముగ్గురు విద్యార్థులు నగదు బహుమతి, గోల్డ్ మెడల్, అవార్డు, సర్టిఫికేట్ అందుకుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అదేవిధంగా బాలుర విభాగంలో తన్విక్ నాయుడు, సాయి చరణ్, సాత్విక్, హర్ష వర్ధన్ మంచి ప్రతిభ కనబరుచుతూ గోల్డ్ మెడల్, సర్టిఫికెట్లను గెలుచుకున్నారు. విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్స్ శ్రీధర్, శ్రీ విద్య, ఖమ్మం జోన్ కోఆర్డినేటర్ కృష్ణారావులు అభినందిస్తూ ఇలాంటి జాతీయ స్థాయి పోటీల్లో చురుగ్గా పాల్గొని, విద్యార్థులు తమ ప్రతిభను దేశవ్యాప్తంగా ప్రదర్శించాలని సూచించారు. మరిన్ని అవార్డులు సాధించే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ అజిత, డీన్ ఎన్.వి.ఆర్, ఇన్‌ఛార్జ్ నాగార్జున, ఐఎన్‌టీఎస్‌ఓ ఇన్‌ఛార్జ్ సుభాకర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

## సరైన పోషకాలు అందించి అధిక దిగుబడి సాధించాలి



చర్చ, పాల్వంచ:పామాయిల్ మొక్కలకు సరైన మోతాదులో పోషకాలు అందించి అధిక దిగుబడి పొందాలని ఏరీస్ గ్రో లిమిటెడ్ సంస్థ సీఈవో నల్లపునేని బాబూ రావు కోరారు. ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ సంస్థ 56వ వార్షికోత్సవం సందర్భంగా పాండురంగాపురంలో పాల్వంచ పరిసర ప్రాంతాల్లోని పామాయిల్ రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మొక్కలకి ఏయే పోషకాలు అవసరం, పోషకాల ఆవశ్యకతను తెలియజేయడంతోపాటు పామాయిల్ పంటలో రకాలు, అంతర పంటల గురించి వివరించారు. సదస్సులో పాల్గొన్న రైతులకు చిరు సత్కారంతోపాటు బహుమతులు కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు కృష్ణమూర్తి, నవీన్ రెడ్డి, నరసింహారావు, వెంకట్, వెంకన్న, అభిలాస్, జయకర్, రంగయ్య, పాల్వంచ ఫెర్టిలైజర్ వ్యాపారి ప్రసాద రావు, రైతులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలోని గ్రంథాలయ శాఖను పరిశీలించిన చైర్మన్



చర్చ :- కోహెడ: మండల కేంద్రంలోని గురువారం రోజున గ్రంథాలయ శాఖను పరిశీలించిన సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి సందర్శించారు వీరితో పాటు కోహెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ధర్మన్న మరియు బండెల బాలకిషన్ హుస్నాబాద్ నుండి గంపల శ్రీనివాస్ గ్రంథాలయ సిబ్బంది మరియు కోహెడ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం మాట్లాడుతూ గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలి పోటీ పరీక్షలకు మరియు జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి చదువుకోవాలి అని వారు సూచించారు.

## నామినేషన్ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

- సహాయ ఎన్నికల అధికారి రవీంద్ర రెడ్డి



చర్చ, దమ్మపేట:స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఈనెల 30వ తేదీ నుండి నామినేషన్ ప్రక్రియ మొదలు కానున్న నేపథ్యంలో దమ్మపేట మండలంలో సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు నామినేషన్లు సమర్పించడానికి మండలంలో ఎన్నికల కార్యాలయాలను ఏర్పాటు చేసినట్లు సహాయ ఎన్నికల అధికారి, ఎంపీడీవో రవీంద్రరెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులకు వివరాలను వెల్లడించారు. అంకంపాలెం, అర్లపెంట, జగ్గారం, పూసుకుంట గ్రామాలకుగాను అంకంపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో, పట్వారిగూడెం, పార్కలగండి, బాలరాజుగూడెం, గండుగులపల్లి గ్రామ పంచాయతీలకుగాను పట్వారిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. నాగుపల్లి, మొండివర్రె, శ్రీరాంపురం, తొట్టే పంపు గ్రామ పంచాయతీలకుగాను నాగుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం, గణేష్ పాడు, గున్నేపల్లి, నాచారం, సీతారాంపురం గ్రామ పంచాయతీలకుగాను గణేష్ పాడు గ్రామ పంచాయతీ కార్యాలయం, ఆకినేపల్లి, అల్లిపల్లి, మారప్పగూడెం గ్రామ పంచాయతీలకుగాను ఆకినేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. ముష్టిబండ, మొద్దులగూడెం, తాటి సుబ్బన్న గూడెం, వడ్లగూడెం గ్రామ పంచాయతీలకుగాను ముష్టిబండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో, మల్కారం, రాచూరుపల్లి, లచ్చాపురం, పెద్ద గొల్లగూడెం గ్రామ పంచాయతీలకుగాను మల్కారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో, మందలపల్లి గ్రామ పంచాయతికిగాను అదే పంచాయతీ కార్యాలయంలో, దమ్మపేట గ్రామ పంచాయతీకిగాను అదే పంచాయతీ కార్యాలయంలో, జమేదార్ బంజర్, లింగాలపల్లి, కొమ్ముగూడెం గ్రామ పంచాయతీలకుగాను జమేదార్ బంజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు.

## తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘంలి తెలంగాణ రాష్ట్ర కమిటీ

- మత్స్య పరిశ్రమ అభివృద్ధి మత్స్యకారుల సంక్షేమానికి వచ్చే బడ్జెట్లో 5000 కోట్ల రూ-/ కేటాయించాలి...
- ప్రతి మత్స్య సొసైటీకి రూ/-10 లక్షల ఆర్థిక సాయం చేయాలి
- 22 తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించిన రాష్ట్ర 4వ మహాసభలు





చర్చ :- కరీంనగర్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే 2025 - 26సం. బడ్జెట్లో మత్స్య పరిశ్రమ అభివృద్ధి మత్స్యకారుల సంక్షేమానికి 5000 కోట్లు ప్రణాళిక బడ్జెట్లో కేటాయించి, ఖర్చు చేయాలని, ప్రతి మత్స్య సొసైటీ కి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని %వీఖవీఖూ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు... ఈరోజు కరీంనగర్ పట్టణంలోని కోతి రాంపూర్ లోని ముకుంద లాల్ మిశ్రా భవన్ లో సంఘం నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కమిటీ సభ్యులతో రాష్ట్ర గోరెంకల నరసింహ అధ్యక్షతన సమావేశం జరిగింది... ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి కరీంనగర్ పట్టణంలో విజయవంతంగా మత్స్య కార్మిక సంఘం నాలుగో మహాసభలు జరిగాయని 22 తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నదని 19 మంది ఆఫీస్ బారర్,స్ 51 మంది రాష్ట్ర కమిటీ సభ్యులతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలియజేశారు...

తెలంగాణ రాష్ట్రంలో నేటికీ మత్స్య వృత్తిపై ఆధారపడి సుమారు పది లక్షల మత్స్యకార కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి, రాష్ట్రంలో సుమారు 5500 ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల్లో 5లక్షల 60 వేల మంది మత్స్య సహకార సంఘాల సభ్యులుగా ఉన్నారు. తెలంగాణలో భూముల రేట్లు విపరీతంగా పెరిగిపోవడం వలన రాష్ట్రవ్యాప్తంగా భూ దందాలు రియల్ ఎస్టేట్ మాఫియా పెద్ద ఎత్తున చెరువులు కుంటలు జల వనరులు నదీ పరివాహక ప్రాంతాల భూములను కబ్జాలు చేస్తున్నారు, మరోవైపు పారిశ్రామిక అభివృద్ధి పేరుతో పట్టణాల నుండి వస్తున్న రసాయనిక డ్రైనేజీ నీరు మొత్తం చెరువులు కుంటల్లో కలువడం వల్ల మత్స్య సంపద మొత్తం అంతరిoచిపోతుంది, తద్వారా అనేక రకాల జలచరాలు మత్స్య సంపద అంతరించిపోతుంది,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జలవనరులు చెరువులు కుంటలు నదీ పరివాహక ప్రాంతాల భూములను సాటిలైట్ ద్వారా సర్వే చేయించి పూడికలు తీయించి ఫెన్సింగ్ వేయాలి, జలవనరులను కబ్జాలు కాలుష్యం నుండి కాపాడి మత్స్య వృత్తిని కాపాడాలని రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందని మాట్లాడారు.గత ప్రభుత్వంలో చేప / రొయ్య పిల్లల పంపిణీలో భారీ అవినీతి జరిగింది, మత్స్యకార సొసైటీ అకౌంట్లో నగదు జమ చేయాలని మత్స్య కార సంఘాలు ఎన్ని వినతిపత్రాలు ఎన్ని ఆందోళన చేసినా కమిషన్లకు లంచాలకు అలవాటు పడ్డ, ఆశపడ్డ పాలకులు టెండర్ల ద్వారా దళారీల ద్వారా చేప పిల్లల పంపిణీ చేశారు, గత పది సంవత్సరాలుగా ఉచిత చేప పిల్లల పంపిణీ పై న్యాయ విచారణ జరిపించి బాధితులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతుంది,అదే విదంగా ఈ సంవత్సరం ఇచ్చే ఉచిత చేప రొయ్య పిల్లలు మత్స్యకారులకు నాణ్యమైన సైజులో క్వాంటిటీ ఉండే విదంగా పారధర్శికంగా పంపిన చేయాలని కోరుతున్నాము.గత టిఆర్ఎస్ ప్రభుత్వం 2018 సం. ఎన్నికలకు ముందు నుండి తెచ్చిన 1000 కోట్ల రూపాయల రుణాలను ఈ ఐదు సంవత్సరాలు కాలం గడిపి భారీ ఎత్తున అవినీతితో సంక్షేమ పథకాలు అమలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎన్సీడీసీ రుణాలు నిలిపివేసింది రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ద్వారా ఎన్ సి డి సి రుణాలు మత్స్య సహకార సంఘాలకు నేరుగా ఆర్థిక సాయం అందించాలి, సంక్షేమ పథకాలను పారదర్శకత్వంతో అవినీతి లేకుండా అమలు చేయాలి,నేటికీ వందలాది మంది వృత్తి ప్రమాదంలో చనిపోయి రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానం ఎక్స్రేషియో ఇన్సూరెన్స్ అందక దిక్కుతోచని పరిస్థితుల్లో ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నాయి. పెండింగ్ లో ఉన్న ఇన్సూరెన్స్ / ఎక్స్ గ్రేషియో బాధితులకు ప్రత్యేక ప్యాకేజీ ద్వార వెంటనే ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలి.33 జిల్లాలకు జిల్లా మత్స్య సహకార సంఘాల సమాఖ్య ఎన్నికలు జరపాలి, రాష్ట్ర, జిల్లా ఫెడరేషన్ల కు నామినేటెడ్ పోస్ట్ ద్వారా చైర్మన్ లను ఎన్నిక చేసి తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్యలను నిర్వీర్యం చేస్తున్నారు. వెంటనే అన్ని జిల్లాలకు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఎన్నికలు జరిపి. తెలంగాణ రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరపాలని, తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ కోరుతుంది.ఈ క్రింది సమస్యలు పరిష్కరించి తెలంగాణలో మత్స్యకారుల న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరింకల నరసింహ ఉపాధ్యక్షులు పగడాల నాగేశ్వరరావు దీటి శ్రీనివాసరావు గాండ్ల అమరావతి రాష్ట్ర సహాయ కార్యదర్శి గొడుగు వెంకట్ భక్కి బాలమణి చంద్రి పుష్ప సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిట్టల వెంకటేష్ జునగరి గణేష్ కోశాధికారి పప్పు సదానంద నగర అధ్యక్ష కార్యదర్శులు మశ్రి శశికళ నాగుల అరుణ తదితరులు పాల్గొన్నారు...

## కరీంనగర్ గ్రామ పంచాయతీ ఎన్నికలు: తొలి విడత నామినేషన్ ప్రక్రియ ప్రారంభం


– సీపీ గౌష్ ఆలం పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు





చర్చ :- కరీంనగర్ కరీంనగర్, నవంబర్ 27 (గురువారం): కరీంనగర్ జిల్లాలో మూడు దశల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా, మొదటి విడత ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు.నామినేషన్ కేంద్రాల వద్ద బందోబస్తుమొదటి విడతలో చొప్పదండి, రామడుగు, గంగాధర, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ (05) మండలాల్లో నామినేషన్ల స్వీకరణ జరుగుతోంది. దీనికోసం జిల్లావ్యాప్తంగా 33 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, వాటి వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ పేర్కొన్నారు. సీపీ గౌష్ ఆలం ఈ కేంద్రాల్లో పలు చోట్ల భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల సందర్శన అంతేకాకుండా, పలు గ్రామాల్లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను స్థానిక పోలీసు అధికారులతో కలిసి సీపీ గురువారంనాడు సందర్శించారు. ఎన్నికలు సజావుగా సాగేలా ఈ కేంద్రాల వద్ద పోలింగ్ రోజు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఎన్నికల నియమావళి అమలు, బైండోవర్ చర్యలుఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినందున శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు చేపడుతున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో భాగంగా, గతంలో నేర చరిత్ర ఉన్న ఎన్నికల నేరస్థులను బైండోవర్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా ఎన్నికలు సజావుగా సాగేందుకు అవసరమైన అన్నీ చర్యలు చేపడతామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం విజ్ఞప్తి చేసారు ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, ఎస్సైలు రామడుగు (రాజు ), గంగాధర (వంశీకృష్ణ), చొప్పదండి (నరేష్ రెడ్డి ) తో ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళ వైద్య శిబిర ఏర్పాటుకు సహకరించిన గౌరవ జిల్లా కలెక్టర్ గారికి టీఎన్జీవోల సంఘం పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి





చర్చ :- కరీంనగర్ :కరీంనగర్ టీఎన్జీవోల సంఘ భవనంలో, తెలంగాణ ఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక ఆరోగ్య మహిళా కార్యక్రమం ఈరోజు నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లా గౌరవ కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి గారు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో అపోలో రీచ్ ఆసుపత్రి, డిస్టిక్ మెడికల్ %ం% హెల్త్ డిపార్ట్మెంట్, వాసన్ ఐ కేర్ వారి సౌజన్యంతో, తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి గారి సారధ్యంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా గౌరవ జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు మరియు ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఎన్జీవోల సంఘం చేపట్టిన ఈ సామాజిక కార్యక్రమానికి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాప్రయోజన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.ఈ ఆరోగ్య శిబిరంలో 300 మంది అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు మరియు ఇతర ఉద్యోగులు పాల్గొని రక్తపోటు, షుగర్, కంటి పరీక్షలు తదితర వైద్య సేవలు పొందారు.తెలంగాణ ఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ"మహిళ ఆరోగ్యమే మహాభాగ్యం. మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, కుటుంబం ఆరోగ్యంగా ఉంటే సమాజం అభివృద్ధి చెందుతుందిఅని ముఖ్యంగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ గారికి చిరు ఉద్యోగులైనటువంటి అంగన్వాడీ హెల్పర్లకు మరియు టీచర్లకు సంబంధించి ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని నిర్వహించ ందుకుగాను మీ సహాయ సహకారమందించినందుకు గాను జిల్లా కలెక్టర్ గారికి తెలంగాణ ఎన్జీవోల సంఘం సదా కృతజ్ఞతగా ఉంటుందని అదేవిధంగా సహకార అందించినటువంటి డిఎంహెచ్వో గారికి వారి సిబ్బందికి మరియు అపోలో రీచ్ ఆసుపత్రి సిబ్బందికి వాసన్ ఐ కేర్ ఆస్పత్రి సిబ్బందికి .కార్యక్రమానికి విచ్చేసిన ఉద్యోగులందరికీ మరియు సహకరించిన వైద్య సంస్థలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగెం లక్షణ్ రావు గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి జిల్లా సహాధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి డిఎంహెచ్వో వెంకటరమణప్రోగ్రాం ఆఫీసర్ ఉమాశ్రీ, సనా నజవేరియా పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ గారు మహిళా జేఏసీ నాయకులు ఇరుమల్ల శారద, సునీత, సరిత, విజయలక్ష్మి, లలితమేరీ, రమణ స్వరూపా లక్ష్మీ బాగ్యలక్ష్మి ఉర్మీళ అస్గర్ అలీ వాస్తవి గౌడ్ కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## సమాచార హక్కు చట్టంతో పారదర్శక పాలన

- ఆర్టీఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:సమాచార హక్కు చట్టంతో పారదర్శక పాలన సాధ్యమవుతుందని సమాచార హక్కు కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ఆర్టీఐ సమీక్షా సమావేశంలో సమాచార హక్కు చట్టం అమలు, పెండింగ్ కేసుల పరిశీలన, పౌర సమాచార అధికారుల పనితీరుపై ఆర్టీఐ కమిషనర్ విస్తృతంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ అయోధ్య రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్యానికి శక్తినిచ్చే కీలక సాధనం అని, ఈ చట్టం ద్వారా మాత్రమే ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన సాధ్యమవుతాయి అన్నారు. అవినీతిని నిర్మూలించడమే ఈ చట్టం ప్రధాన లక్ష్యం. అందువల్ల ప్రతి అధికారి చట్టంలోని నిబంధనలపై సంపూర్ణ అవగాహనతో పని చేయాలి అని స్పష్టం చేశారు. అధికారులు ప్రజలకు సకాలంలో, సరైన, పూర్తి సమాచారాన్ని అందించడం అత్యవసరమని తెలిపారు. ఆర్టీఐ ద్వారా సమాచారం అందించినప్పుడే ప్రజలకు నమ్మకం పెరుగుతుందని ఆయన చెప్పారు. గత రెండేళ్లుగా ఆర్టీఐ కమిషన్ నియామకం లేకపోవడం వల్ల అనేక దరఖాస్తులు, అప్పీలు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. పెండింగ్ కేసులన్నింటిని వేగంగా పరిష్కరించేందుకు జిల్లాల వారీగా పర్యటన చేపడుతున్నామని అన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసులపై పూర్తి వివరాలు సేకరించి, త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ శాఖలో రికార్డుల నిర్వహణ పద్ధతిని మరింత మెరుగుపరచడం, దరఖాస్తులకు నిర్ణీత గడువులోగా సమాధానం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ఆర్టీఐ చట్టం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో అధికారులు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పౌర సమాచార అధికారులు తమ శాఖల పరిధిలో ఉన్న కేసుల స్థితిపై వివరాలు కమిషనర్ కు వివరించారు. భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి శాఖ తమకు వచ్చిన సమాచార హక్కు చట్టం దరఖాస్తులను సకాలంలో సమాచారం అందించాలని అన్నారు. ప్రతి శాఖ అధికారులు తమ శాఖ పరిధిలో సమాచార హక్కు చట్టం దరఖాస్తులు వివరాలతో కూడిన రిజిస్టర్ లో పొందుపరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, వివిధ శాఖల పౌర సమాచార అధికారులు పాల్గొన్నారు.

# సికిల్‌సెల్, తలసేమియా రోగులకై ప్రత్యేక వైద్య శిబిరాలు: కలెక్టర్ జితేష్ వి. పాటిల్




చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:జిల్లాలో సికిల్‌సెల్, తలసేమియా దీర్ఘకాలిక రక్తవ్యాధులతో బాధపడుతున్న రోగుల కోసం శుక్ర, శనివారాల్లో రెండు రోజులపాటు ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించాలన్న లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని నిర్ధారించడం, అవసరమైతే నిరంతర చికిత్సకు అనుసంధానం చేయడం, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం ఈ శిబిరాల ప్రధాన ఉద్దేశం అని కలెక్టర్ వెల్లడించారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుండి 12:30 వరకు దుమ్ముగూడెం మండలం నర్సాపురం రైతు వేదిక, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటలవరకు భద్రాచలం రైతు వేదిక, శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు అశ్వారావుపేట రైతు వేదిక, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు చుంచుపల్లి మండలం రామవరం రైతు వేదిక వద్ద శిబిరాలు కొనసాగుతాయన్నారు. హైదరాబాద్ నుండి ప్రత్యేకంగా నిపుణులైన వైద్యుల బృందం హాజరై ఈ శిబిరాల్లో రోగుల నిర్ధారణ, వైద్య సలహాలు, అవసరమైన చికిత్స పద్ధతులు వివరించనున్నారని చెప్పారు. సికిల్‌సెల్, తలసేమియా రోగులకు మెడికల్ కార్డుల జారీ, ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు నమోదు, కౌన్సిలింగ్ సేవలు పూర్తిగా ఉచితంగా అందించబడతాయని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే ఈ వ్యాధులు గుర్తించిన పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలను సమీప శిబిరానికి తీసుకురావాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్యుల సూచనలు పొందాలని కోరుతూ, రోగుల ఆరోగ్య రక్షణలో ప్రతి కుటుంబం చురుకైన పాత్ర వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కోరారు.

# అమరవరం లో హాస్టల్ ను త్వరలోనే పునః ప్రారంభిస్తాం

- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



చర్చ,కుక్కునూరు :ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం అమరవరం లో సాంఘీక సంక్షేమ వసతి గృహాన్ని పునః ప్రారంభిస్తాం అని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హామీ ఇచ్చారు.అమరవరం హాస్టల్ పునరుద్దరణ కోసం దృష్టి సారించిన పలువురు పూర్వ విద్యార్థులు జన సేన నాయకులు మేక ఈశ్వరయ్య నేతృత్వంలో గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి అమరవరం పరిసర గ్రామాల్లోని దళిత,గిరిజన పిల్లల విద్యావశ్యకత, వసతి గృహం ప్రాధాన్యతను వివరించారు.సావధానంగా విన్న ఆయన వసతి గృహం ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం అయిందని,ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ డైరెక్టర్ పేషీ లో ఫైల్ ఉందని చెప్పారు.ఈ విషయం అయి మరో సారి అధికారులను అమరవరం పంపి వసతి గృహం ఏర్పాటుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఫోన్ లో ఆదేశాలు జారీ చేసారు.ఎమ్మెల్యే ని కలిసిన వారిలో అమరవరం సాంఘీక సంక్షేమ శాఖ వసతి గృహం పూర్వ వార్డెన్ తంబళ్ళ కన్నయ్య, వసతి గృహం పూర్వ విద్యార్థి,వసతి గృహం పునరుద్దరణ కమిటీ కన్వీనర్ ఆర్. వెంకటి,పూర్వ విద్యార్థులు శనగ వెంకటేశ్వర్లు,మడిపల్లి వెంకటేశ్వ రరావు, బుయ్యిన నాగేశ్వరరావు లు ఉన్నారు.

# ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

- ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల సాధన ,విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు ఎస్ టి యు నిరంతర పోరాటం
- జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల టవివీరభద్రం



చర్చ ములుగు జిల్లా బ్యూరో నవంబర్ 27: (వెంకటాపురం) : వెంకటాపురం మండల కేంద్రం లో "స్టేట్ టీచర్స్ యూనియన్" (ఎస్ టి యు) మండల అధ్యక్షులు పుణె రమణయ్య, ప్రధాన కార్యదర్శి పాండా రామారావు ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశం లో జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల టవివీరభద్రం మాట్లాడుతూ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష అనేది తీవ్ర మానసిక సంకటంగా మారిందని అన్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, బావిభారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు సమర్థవంతులని వారు ఎన్ని పరీక్షలైనా ఎదుర్కొని నిలుస్తారని అన్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయులు టెట్ పరీక్ష క్వాలిఫై కావాలి అనే తీవ్ర మానసిక ఒత్తిడిలో ఉన్నారని, ఉపాధ్యాయులను ఇలా ఒత్తిడికి గురి చేయడం వలన తరగతిగది బోధన నాణ్యత దెబ్బతింటుందని, తరగతిగది బోధన అభ్యసన ప్రక్రియకు ఇది ఆటంకంగా మారిందని అన్నారు.సమర్థవంతమైన ఉపాధ్యాయులకు మళ్లీ మళ్లీ పరీక్షలు ఎందుకని ప్రశ్నించారు. కావునా ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని అన్నారు.ప్రస్తుతం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న టెట్ సమస్యపై, ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కలిగించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర సంఘం సుప్రీంకోర్టు లో న్యాయపోరాటం చేస్తున్నదనీ అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై స్టేట్ టీచర్స్ యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు.మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో బలమైన కార్యకర్తల బృందం సంఘం ఎస్టీయూ సంఘం సొంతం అని,రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, పరిష్కరించడంలో స్టేట్ టీచర్స్ యూనియన్ ముందుంటుందని అన్నారు.రాష్ట్రంలో ,జిల్లాలలో మండల స్థాయిలో అత్యంత చురుకైన నాయకత్వం కలిగి, బలమైన ఉపాధ్యాయ సంఖ్య సభ్యత్వం కలిగిన సంఘం స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్ టి యు) అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం మండల అధ్యక్షులు అడప రాజేందర్, ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ రాంబాబు జిల్లా అడిషనల్ జనరల్ సెక్రెటరీ ఎస్ బి నాయుడు అసోసియేట్ అధ్యక్షులు పోతు రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి రాంబాబు, ఉపాధ్యాయులు .శిరీషా, ఉషారాణి, సమ్మక్క ,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే మట్ట రాఘమయి







చర్చ, సత్తుపల్లి : పెనుబల్లి మండలం రామచంద్రపురం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎన్నికలకు ప్రచారానికి ఎమ్మెల్యే మట్ట రాగమయి శ్రీకారం చుట్టారు. రామచంద్రపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు కరిముల్లా సతీమణి షేక్ రిజ్వానా ను గ్రామ ప్రజల అందరి ఆమోదంతో సర్పంచ్ అభ్యర్థిగా ఎమ్మెల్యే మట్ట రాగమయి ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన, చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని రామచంద్రపురం గ్రామస్తులను కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇతర మంత్రులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఎమ్మెల్యే మట్ట రాగమయి ఆధ్వర్యంలో భారీ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు, బడుగు బలహీన వర్గాలకు భరోసాగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీని ఈ ప్రాంత ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ వైపు నడుస్తున్నారని రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీ ఈ నియోజకవర్గంలో అన్ని సర్పంచుల అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీకటి రామారావు, చిన్న స్వామి, షేక్ కరీముల్లా, రామచంద్రపురం, ఏరుగట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మనందరికీ మంచి సందేశాన్నిచ్చిన నైనిక

- పర్యావరణ పరిరక్షణకు నైనిక కృషిని అభినందించిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్







చర్చ, కొత్తగూడెం:పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంత ఉందనే విషయాన్ని తెలియజేస్తూ జిల్లాస్థాయి సైన్స్‌ఫేర్‌లో ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజువా ఇచ్చిన ప్రదర్శనకుగాను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సైన్స్ ఫేర్ ముగింపు సందర్భంగా జరిగిన సభలో కలెక్టర్ తన ప్రసంగంలో నైనిక రజువా గురించి ప్రస్తావించారు. పర్యావరణంపై గొప్పగా మాట్లాడుతారు కాని మన జిల్లాలో ఎంతో అటవీ సంపద ఉన్నప్పటికీ ఏ ఒక్కరికి కూడా అటవీ ప్రాంతంలో పెరిగే పది ఔషధ మొక్కల పేర్లు కూడా తెలియవని అన్నారు. మనకు ఏదైనా అనారోగ్యం చేస్తే మందులు తెచ్చి వేసుకుంటామని, దానికి సైడ్ ఎఫెక్ట్‌కి మరో మెడిసిన్ వేసుకుని మొబైల్ చూస్తూ పర్యావరణం బాగోలేదని అనుకుంటాం తప్ప ఆయా చెట్ల గింజలను ఎలా సేకరించాలి, వాటిని మొక్కలుగా ఎలా తయారు చేయాలి, మొక్కలను నాటి పర్యావరణాన్ని ఎలా కాపాడాలి అనే అంశాలను ఎవరూ పట్టించుకోవడంలేదన్నారు. మనకు సాధ్యమైనంత వరకు ఔషధ మొక్కలతోపాటు అన్ని రకాల మొక్కల గింజలను సేకరించి, మొక్కలను నాటి పెంచడం ద్వారా ఇలాంటి బాధలు పడాల్సిన అవసరం ఉండదని అన్నారు. మొక్కల పెంపకం వల్ల మనలో ఉన్న పని ఒత్తిడి తగ్గుతుందని, ఆరోపణలు, ఆవేశాలు అన్నీ తగ్గుతాయన్నారు. ఇతర దేశాల్లో ఔషధ మొక్కల పెంపకం ద్వారా డబ్బులు సంపాదిస్తున్నారని, మనకు ఎన్నో వనరులు అందుబాటులో ఉన్నందున ఆ దిశగా ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని సూచించారు. అనంతరం నైనిక రాజువా... జిల్లా కలెక్టర్ కు మొక్కను అంధించారు.

## అయ్యప్ప దేవస్థానంలో మండల పూజా మహోత్సవాలు



చర్చ, పాల్వంచ:స్థానిక అయ్యప్పనగర్ కాలనీలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో రెండు రోజులపాటు మండల పూజ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం వారు విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ మహోత్సవాల్లో భాగంగా కేరళ తంతులచే గణపతి పూజ మొదలుకొని స్వామివారికి జరిపించవలసిన విశేషమైన పూజలు, బొల్లోరుగూడెం రామాలయం నుండి సాయంత్రం స్వామివారికి నగర సంకీర్తన, కన్య జ్యోతులతో దీప సేవ, కేరళ వాయిద్యాలతో కోలాటాల నడుమ పాల్వంచ పురవీధుల్లో వేలాదిమంది స్వాముల నృత్యాలతో స్వామివారి ఊరేగింపు ఉంటుందని తెలిపారు. అనంతరం దీక్ష పొందిన స్వాములచే హోమగుండం నిప్పులలో నడక, భజన కార్యక్రమాలు నిర్వహించబడతాయి అని వివరించారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు బి శ్రీను గురు స్వామి, మిరియాల కమలాకర్ స్వామి, కనగాల రాంబాబు స్వామి,
బేతంచెట్టి విజయ్, శీ ను, మహేంద్ర చౌదరి, మణికంఠ, ముదిగొండ వెంకన్న, నాగేందర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక పోరులో సిపిఐ, సిపిఎం, ప్రజాపంథ, న్యూ డెమోక్రసీ పొత్తు



చర్చ, ములకలపల్లి:రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ములకలపల్లి మండలంలో సిపిఐ, సిపిఎం, ప్రజాపంథ, న్యూడెమోక్రసీ పార్టీలు కలిసి పనిచేయాలని నిర్ణయించాయి. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన వామపక్ష పార్టీల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్, సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, ప్రజా పంథా మండల కార్యదర్శి కొరసా రామకృష్ణ తెలియజేశారు. గ్రామపంచాయతీలో సుపరిపాలన అందించే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలియజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 20 గ్రామపంచాయతీలలో వామపక్ష పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నరాటి రమేష్, సిపిఎం మండల నాయకులు పోడియం వెంకటేశ్వర్లు, రవికుమార్, మాలోతు రావుజ్య, ప్రజా పంథా నాయకులు కల్లూరు కిషోర్, పోతుగంటి లక్ష్మణ్, నిమ్మల, మధు, పాయం అమల, న్యూడెమోక్రసీ నాయకులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల భవనం త్వరితగతిన నిర్మించాలి



చర్చ, దమ్మపేట:నాలుగు సంవత్సరాల క్రితం కొత్తగూడెం జిల్లాకి మంజూరైన మెడికల్ కళాశాల భవన నిర్మాణం నేటికీ పూర్తి కాకపోవడంతో మెడికల్ విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు, ప్రొఫెసర్లు తెలిపారు. ఈ మేరకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గురువారం గండుగులపల్లిలోని ఆయన నివాసంలో కలిసి కళాశాల భవన నిర్మాణం త్వరిత గతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. భవన నిర్మాణం పూర్తి కాకపోవడంతో చదివే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్యలను తెలుసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావుమెడికల్ కళాశాల సమస్యను వెంటనే ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సీఎం పర్యటన సందర్భంగా మెడికల్ కళాశాల సమస్యను కూడా తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా ప్రయత్నం చేస్తానని, ఈ విషయంలో విద్యార్థులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తుమ్మల వారికి భరోసా ఇచ్చారు.

## అసంపూర్తిగా అభివృద్ధి పనులు: తంగెళ్ల లక్ష్మణ్



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:కొత్తగూడెం నగరపాలక సంస్థలో అభివృద్ధి పనుల్లో గందరగోళం నెలకొందని, అనేక పనులు అసంపూర్తిగా మిగిలి ఉన్నాయని 29వ వార్డు మాజీ కౌన్సిలర్ తంగెళ్ల లక్ష్మణ్ ఆరోపించారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీ... కార్పొరేషన్‌గా మారినప్పటి నుండి గత మున్సిపల్ పాలకవర్గం సమయంలో డీఎంఎఫ్ నిధుల నుండి మంజూరైన కమ్యూనిటీ హాల్, డ్రైనేజ్ పనులను పూర్తిగా కాకుండా పలువురు అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు. కొందరు అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ఉద్దేశపూర్వకంగా పనులు నిలిపివేసి రానున్న కార్పొరేషన్ ఎన్నికలలో తమను గెలవకుండా చేయాలని చూస్తున్నారని విమర్శించారు. దీని వెనుక మున్సిపల్ అధికారులతోపాటు కాంట్రాక్టర్లు, కొందరు రాజకీయ నాయకుల కుట్ర ఉందని వాపోయారు. తాను దళిత వర్గానికి చెందిన మాజీ కౌన్సిలర్ అయినందునే తనపై కుల వివక్షతో ఇలాంటి విధానాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై రానున్న రోజుల్లో మాజీ కౌన్సిలర్లతో చర్చించి కార్పొరేషన్ ఆఫీస్ ముందు నిరవధిక సమ్మెకు దిగుతామని లక్ష్మణ్ హెచ్చరించారు. ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు రాతపూర్వకంగా ఈ విషయాన్ని తెలియజేస్తానని లక్ష్మణ్ చెప్పారు.

## పొగ మంచు కాదు ఆర్అండ్‌బి అధికారుల నిర్లక్ష్యం

- ఇళ్లు ఖాళీ చేస్తామంటున్న బైపాస్ గ్రామాల ప్రజలు



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:కమ్మేసిన పొగమంచును చీల్చుకుంటూ టిప్పర్ వాహనం వస్తుందని అనుకుంటున్నారా... కానే కాదు... అది పొగమంచు కాదు... అధికారుల నిర్లక్ష్యం వల్ల వాహనాలు వెళ్లే సందర్భంలో లేస్తున్న దుమ్ము, ధూళి. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో పోస్టాఫీస్ సెంటర్ నుంచి కారుకొండ వెళ్లే రహదారి దుస్థితి ఇది. ఈ దారివెంట నిత్యం వందలాది భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో చిన్నచిన్న వాహనాల రాకపోకల కోసం నిర్మించిన రహదారి పూర్తిగా అధ్వాన్నంగా తయారైంది. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి అసలు ద్విచక్రవాహనాలు, కార్లు, ఆటోలు వెళ్లే వీలు లేకుండా పోయింది. సెంట్రల్ వర్క్‌షాప్ నుంచి రైల్వే గేట్ వరకు పరిస్థితి మరీ ఘోరంగా ఉంది. దుమ్ము వల్ల రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇళ్లలోని ప్రజలు నివసించలేని పరిస్థితి ఉంది. తాము ఇళ్లు ఖాళీ చేసి వెళ్లిపోవడమే తమ సమస్యకు పరిష్కారమని అంటున్నారు. దుమ్ము వల్ల కనీసం ఊపిరి కూడా పీల్చుకోలేకపోతున్నామని అంటున్నారు. రోడ్డుకు మరమ్మతులు చేస్తామని అధికారులు అక్కడక్కడ గుంతలు తవ్వి వదిలేశారు మినహా, కనీసం వాటర్ క్యూరింగ్ కూడా చేయడం లేదు. ఫలితంగా భారీ వాహనాలు గుంతల నుండి వెళ్లే సందర్భంలో పక్కకు ఒరిగిపోయి ఎక్కడ మీద పడతాయోనని ఆ వాహనాల వెంబడి వెళ్లేవారు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఈ రహదారికి శాశ్వత మరమ్మతులు చేయించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఐక్య క్రిస్మస్ సంబరాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం కల్లూరు మండలం ఏఐసీసీ కమిటి



చర్చ, సత్తుపల్లి:కల్లూరులో డిసెంబర్ 9న జరిగే ఐక్య క్రిస్మస్ సంబరాలకు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమై దయానంద్, రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ కు ఏఐసిసి మండల కమిటీ అధ్యక్షులు రెవరెండ్ తేళ్ల ఎబినేజర్ ఆహ్వానాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్య క్రిస్మస్ సంబరాలకు అంతర్జాతీయ సువార్తికులు యంగ్ హోలీ టీం వ్యవస్థాపకులు డాక్టర్ జాన్ వెస్లీ రానున్నారనీ అన్నారు.ఈ సభలకు సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఏఐసీసీ మండల కమిటీ ప్రేమ పూర్వక ఆహ్వానాన్ని అందించడం జరిగింది.వారు సానుకూలంగా స్పందించి క్రిస్మస్ సంబరాలకు వస్తానని వారు అన్నారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు ,మండల అధ్యక్షులు రెవ తేళ్ల ఎబినేజర్ ,ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ దయాకర్, ప్రధాన కార్యదర్శి మోదుగు జాన్ పరంజ్యోతి,ఐక్య క్రిస్మస్ సంబరాల కోశాధికారి ఆదూరి రాజశేఖర్ పలువురు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి తుమ్మల లేఖ

- ఖమ్మంఅశ్వారావుపేట రోడ్డును వన్ టైం ఇంప్రూవ్మెంట్ (రెన్యువల్) చేయండి
- కొణిజర్ల, కల్లూరు, పెనుబల్లి, దమ్మపేట జంక్షన్ లను మరియు గ్రామాల పరిధులను ఆధునికరించండి
- 4 లైన్లు రహదారి, డివైడర్, సెంట్రల్ లైటింగ్ మరియు డ్రైన్లు మెరుగుపరచాలి.
- రిజనల్ ఆఫీసర్ మూర్తి కృష్ణ ప్రసాద్ కు సైతం లేఖ రాసిన మంత్రి
- సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి గడ్కరీ మరియు రిజనల్ ఆఫీసర్...



చర్చ, సత్తుపల్లి:కేంద్ర రహదారి రవాణా %డ% హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. అనంతరం కేంద్రమంత్రి తో ఫోన్లో మాట్లాడిన ఆయన ఖమ్మంఅశ్వారావుపేట జాతీయ రహదారిపై అత్యవసరంగా వన్ టైం ఇంప్రూవ్మెంట్ (రెన్యువల్) పనులు తక్షణమే చేపట్టాలని కేంద్ర మంత్రిని కోరారు. ఇప్పటికే ఈ రహదారి నాలుగు లైన్లుగా విస్తరించేందుకు డిపిఆర్ సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ పనులు ప్రారంభం కావాలంటే సంవత్సరం సమయం పడుతుందని లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ రోడ్డు వర్షాల కారణంగా గుంతలు ఏర్పడి అధ్వానంగా ఉందని ప్రయాణికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి లేఖలో ప్రస్తావించారు.

## పార్టీ కొత్తగూడెం నియోజకవర్గం

- సర్పంచ్ అభ్యర్థులపై కీలక సమావేశ ఆహ్వానంలి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా..



చర్చ పాల్వంచ :మాజీ మంత్రి, ,కొత్తగూడెం బి ఆర్ ఎస్ నాయకులు వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంగ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన నేపథ్యంలో,కొత్తగూడెం నియోజకవర్గ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల వ్యూహాలు, గ్రామ స్థాయి సమన్వయం పై అత్యంత ముఖ్య సమావేశం నిర్వహిం చబడుతోంది.ఈ సమావేశం కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జి, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు స్వగృహంలో జరుగనుంది.ఈ సమావేశానికి అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్ వార్డ్ సభ్యుల అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలు హాజరు కావలసిందిగా ఆహ్వానిస్తున్నాం.తేదీ సమయం:శుక్రవారం ఉదయం 11:00 గంటలకు స్థలం:మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు గారి స్వగృహం, కొత్తగూడెం నియోజకవర్గం సమావేశ ముఖ్యాంశాలు:గ్రామ పంచాయతీ ఎన్నికల వ్యూహ వ్యవస్థ సర్పంచ్ అభ్యర్థుల ఎంపిక కోసం చర్చ మండలాలవారీగా పార్టీ బలోపేతం పోలింగ్ సమన్వయం బాధ్యతల కేటాయింపు కార్యకర్తల పాత్రపై సూచనలు గ్రామ స్థాయి నుంచి బలం ఎన్నికల్లో గెలుపు మా ఏకైక లక్ష్యం.

## ఘనంగా పోటు ప్రసాద్ ప్రధమ వర్ధంతి



చర్చ, బ్యూరో భద్రాద్రి కొత్తగూడెం : సిపిఐ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు, ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రధమ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో పోటు ప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థి, యువజన, కార్మిక రంగాల్లో సుదీర్ఘకాలం పనిచేసిన పోటు ప్రసాద్ అనేక పోరాటాలను నిర్మించారని, సమస్యల పరిస్కారంకోసం నిరంతరం శ్రమించారని తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, ఖమ్మం జిల్లా కార్యదర్శిగా సేవలందించి పార్టీ విస్తరణకు కృషిచేశారని, తన తుదిశ్వాస విడిచేవరకు కష్టజీవుల విముక్తికోసం పనిచేశారని కొనియాడారు. కమ్యూనిస్టు నేతగా నిబద్ధతతో పనిచేసి ఆదర్శనంగా నిలిచారని, అయన ఆశయాలకు పార్టీ శ్రేణులు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, జిల్లా సమితి సభ్యులు కె రత్నకుమారి, గుత్తుల సత్యనారాయణ, దార శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, మంద నిర్మల, నూనావత్ గోవిందు, సపావట్ రవి, బానోత్ నెహ్రు, జర్పుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పేరువంచ బరిలో కొండపల్లి వాసు



చర్చ, సత్తుపల్లి: రానున్న జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్లూరు మండలం, పేరువంచ గ్రామ పంచాయతీలో రాజకీయం రసవత్తరంగా మారింది.సర్పంచ్ అభ్యర్థిగా మాజీ ఖమ్మం జిల్లా ఎంపీటీసీల ఫోరం కన్వీనర్ కొండపల్లి వాసు బరిలో దిగనున్నారు. ఇప్పటికే ఆయన అనుచరులు కార్యాచరణ ప్రారంభించారు. మొదటి నుండి రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం కావడంతో పార్టీలకు అతీతంగా గ్రామస్థులు కొండపల్లి వాసు కు మద్దతుగా నిలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయంటూ గ్రామస్థులు చర్చించుకుంటున్నారు.
సర్దార్ జలగం వెంగళ రావు తో రాజకీయ ప్రస్థానందివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత సర్దార్ జలగం వెంగళ రావు తో కొండపల్లి జోగారావు రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. చివరి వరకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ జలగం కుటుంబానికి వీర విధేయు లుగా రాజకీయాల్లో కొనసాగుతూ వచ్చారు. పేరువంచ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కొండపల్లి జోగారావు రెండు దశబ్దాల కాలంగా పని చేశారు. అనంతరం ఆయన కుమారులు కొండపల్లి రాధ కృష్ణ, కొండపల్లి వాసు లు జలగం వెంగళ రావు తరువాత ఆయన కుమారులు జలగం ప్రసాద రావు, జలగం వెంకటరావు వెంట నడిచారు. అనంతరం జలగం వెంకటరావు తో పాటు నాటి టి ఆర్ ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.2013 సం.లో తన అనుచరుడు మట్టెల రమేష్, తరువాత వాసు గారి తల్లి 2014 సం లో కొండపల్లి ఇందిరమ్మ ను స్వతంత్ర అభ్యర్థిగాని లబెట్టి కాంగ్రెస్, తెరాస అభ్యర్థులపై గెలుపొందారు.2019 సం లో కొండపల్లి వాసు కూడా ఆనాటి తెరాస, కాంగ్రెస్ అభ్యర్థుల పై స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు.2023 లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా రాఘమయి గెలుపుకు కృషి చేశారు.

# బాల్య వివాహాలు లేని భద్రాద్రి జిల్లాగా తీర్చిదిద్దుకుందాం

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్

చర్చ:- అశ్వారావుపేట :జిల్లాలో అన్ని ప్రభుత్వ యంత్రాంగాలు మరియు స్వచ్ఛంద సేవా సంస్థలు కలిసి బాల్యవివాహాలు జరగకుండా చూడాలని న్యాయ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్ పిలుపునిచ్చారు. వివరాల్లోకి వెళితే నవంబర్ 27 న జాతీయ బాల్య వివాహ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్ )సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల పాల్వంచ నందు ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన అనేది ప్రజల భాగస్వామ్యంతో కూడుకున్న అంశమని కావున ప్రజలు యువత కౌమార బాలబాలికలు అధికారులు ఇలా అందరి సమన్వయంతోటి సమిష్టి కృషితోటి ప్రయత్నం చేస్తే 2030 లోపే బాల్యవివాహాలను మనం భద్రాద్రి జిల్లాలో సమూలంగా నిర్మూలించవచ్చని పునరుద్ఘాటించారు. బాల్య వివాహ నిరోధక చట్టం 2006 గురించి, దాంట్లో ఉన్న కఠినధరమైన సెక్షన్ ల గురించి వివరించడం జరిగింది. ఎవరైనా ఈ చట్టాన్ని అధిగమించి బాల్యవివాహాలు చేసినట్లయితే జైలు శిక్ష మరియు జరిమానా విధించబడుతుందని తెలిపారు.జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని భేటీ పడావో బేటి బచావో కార్యక్రమం ద్వారా ఆడపిల్లల యొక్క విద్య ఆరోగ్యం ఉపాధి అవకాశాల పట్ల నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బాల్య వివాహాలు ఎవరైనా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు బాలల సమస్యల పరిష్కారానికి చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాలన్నారు.
చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు అంబేద్కర్, సాదిక్ పాషా మాట్లాడుతూ బాల్య వివాహాలు అనేవి ఒక సామాజిక దురాచారం అని అనాదిగా కొనసాగుతున్నటువంటి ఈ సాంఘిక దురాచారాన్ని అందరం కలిసి సమూలంగా నిర్మూలించాలని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అనునిత్యం గ్రామస్థాయిలో



అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని బాలల పరిరక్షణ విభాగం ద్వారా బాలలకు సేవలను అందిస్తున్నట్లు తెలిపారు .డిస్టిక్ హెల్త్ ఆఫీసర్ తుకారం రాథోడ్ చిన్న వయసులోనే వివాహం చేయడం వల్ల బాలికలకు శారీరక మానసిక ఆరోగ్య రుగ్మతలు వస్తాయని సరైన పరిపక్వత లేక పుట్టే పిల్లలు కూడా అనేక రకాల లోపాలతో పుట్టడం వల్ల జీవితాంతం ఆ మనోవేదన అనుభవించాల్సి వస్తుందని కొన్ని సందర్భాలలో మాత శిశు మరణాలు కూడా జరుగుతాయని ఈ నష్టాల వలన స్త్రీ పురుష నిష్పత్తి కూడా గణనీయంగా పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆడపిల్లలు కౌమార దశలో వచ్చి మార్పుల పట్ల ఆందోళన పడకుండా అంగన్వాడి ఆశా కార్యకర్తలు మరియు అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రాలలో నివృత్తి చేసుకోవాలని రక్తహీనత రాకుండా పౌష్టికాహారం తీసుకుంటూ చక్కని ఆరోగ్యంతో చదివి తల్లిదండ్రులకు జిల్లాకు మంచి పేరు తేవాలని తెలిపారు షీ టీం ఎస్సై రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివే బాల బాలికలకు మత్తు పదార్థాలు సామాజిక మాధ్యమాలు చరవాణి వినియోగం పట్ల ప్రతి వారాంతంలో విషయాన్ని నిపుణులచే కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారిని సరైన మార్గంలో ఉండేలా చూస్తున్నామని తెలిపారు పిల్లలు ఎక్కువగా లవ్ అండ్ అట్రాక్షన్ కి గురవుతున్నారని చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. యువత భవిష్యత్తు పట్ల సరైన అవగాహనతోటి చదువుకోవాలని చెడు వ్యసనాలకు బానిసైతే జీవితం దుర్భరం అవుతుందని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజ్ పాల్వంచ ప్రిన్సిపల్ శంకర్ మాట్లాడుతూ చిన్న వయసులో బాల్యవివాహాలను చేయడం వలన బాలికలకు వచ్చే అనారోగ్య సమస్యలు మానసిక శారీరక ఇబ్బందులు మాతా శిశు మరణాలు రక్తహీనత సుఖ వ్యాధులు సంక్రమణం తదితర అంశాలపై వివరిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి బాలికలు తీసుకోవలసినటువంటి తగు జాగ్రత్తలపై సూచనలు చేశారు
ఎయిడ్ సంస్థ డైరెక్టర్ హరి ప్రసాద్ రావు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా జిల్లాలో గత మూడేళ్లుగా బాల్యవివాహాల నిర్మూలన బాలలపై లైంగిక దాడి బాల కార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణాల, బాల్యవివాహాలు పై నిరంతరం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ ప్రజలకు పిల్లలకు అందరికీ అవగాహన కల్పిస్తూ 2030 లోపే బాల్యవివాహ రహిత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాగా ప్రకటించడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు అందుకు సహకరిస్తున్న జిల్లా స్థాయి అధికారులందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో విజేతలైన వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు బహుమతుల ప్రధానం మెమొంటోలు అతిథులు అందరి చేతులమీదుగా అందించడం జరిగింది .అనంతరం బాల్యవివాహాలకు వ్యతిరేకంగా అందరూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది .ఈ కార్యక్రమం నందు ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్, డైరెక్టర్ పోపూరి హరి ప్రసాద్ రావు, సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న , పంచాయతీ సెక్రటరీ వంశీకృష్ణ ,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఎస్సై లక్ష్మణ్, ఏఎస్ఐ నాగయ్య, 1098 కోఆర్డినేటర్ సందీప్ మరియు యూనిట్, ఉమెన్ హబ్ బాధ్యులు రూ ప , డీసీపీయూ యూనిట్, ఎయిడ్ సంస్థ సోషల్ మొబలైజర్స్ మోహన్, మాన్సింగ్, జ్యోతి, మౌనిక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## అత్యవసరపరిస్థితుల్లో నిరుపేద రోగుల రవాణా కోసం అంబులెన్స్ వితరణ

- తండ్రి ప్రధమ వర్ధంతి సందర్భంగా లయన్స్ క్లబ్ వారికి తల్లి గాదె కమల ద్వారా అందజేసిన కుమారులు

చర్చ, సత్తుపల్లి:అత్యవసర చికిత్స కోసం పేషెంట్ లను ఆసుపత్రి కి తరలించడానికి నిరుపేదలు వేలాది రూపాయలు పెట్టి అద్దెకు అంబులెన్స్ వాహనాలు తీసుకోవడం చాలా కష్టమైన పని ఇది గమనించిన సత్తుపల్లి పట్టణానికి చెందిన ఒక మానవతా వాది ఆపదలో ఉన్న నిరుపేద పేషెంట్ లను ఆసుపత్రి కి అతి తక్కువ ఖర్చుతో తరలించి ఆదుకోవడం కోసం ఏం చేస్తే బాగుంటుంది అని ఆలోచించి తన తండ్రి వర్ధంతి సందర్భంగా ఒక వినూత్నమైన అత్యవసర పరిస్థితుల్లో పేద పేషెంట్ లకు ఉపయోగకరమైన కార్యక్రమం చేయాలని అనుకున్నారు.మానవ సేవే మాధవసేవ అనే సూక్తిని ఆచరణలో నిజం చేస్తూ కన్నతండ్రి రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు స్వర్గీయ గాదె ఉమామహేశ్వరరావు ఏ విధంగానైతే స్వయంగా పాటించి జీవితాంతం కట్టుబడి ఉన్నారో అదే బాటలో నడుస్తూ ఆయన పెద్ద కుమారుడు కోడలు గాదె భారవి సుజాత దంపతులు తమ ఆలివ్ ఫౌండేషన్ సౌజన్యంతో అత్యవసర పరిస్థితుల్లో (ఎమర్జెన్సీ)నిరుపేద రోగులను మెరుగైన వైద్యం నిమిత్తం పెద్ద పట్టణాల్లో ఉన్న ఆసుపత్రులకు ఉచితంగా (డీసెల్, డ్రైవర్ జీతం ఇచ్చుకుంటే సరిపోతుంది) రోడ్డు మార్గంలో తరలించడానికి అంబులెన్స్ ను తమ సొంత నిధులతో కొనుగోలు చేసి స్వర్గీయ గాదె ఉమామహేశ్వరరావు ప్రధమ వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి గాదె కమల చేతుల మీదుగా, చిన్న కుమారుడు కోడలు గాదె గౌతమ్ సుప్రియ అల్లుడు కూతురు మాధవరం శ్రీనివాసరావు కృష్ణవేణి మనవళ్ళు మనవరాళ్లు ఆర్యన్,చైతన్య స్రవంత్,అదిత్రి, చైతన్య ల సమక్షంలో నిర్వహణ కోసం లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పిఎంజిఎఫ్ లయన్ మదన్ మోహన్



రేపాల,పిఎంజిఎఫ్ లయన్ దారా కృష్ణారావు, ప్రెసిడెంట్ గోగడ రమేష్, సెక్రటరీ లయన్ ఎంఎస్ఎస్.వి.రమణ ట్రెజరర్ చల్లగుండ్ల అప్పారావు, రమేష్,యం.ప్రభాకర్ రెడ్డి,జి.సోమిరెడ్డి,జంగా సత్యనారాయణ,గోగడ రవి లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తుపల్లి సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు స్వర్గీయ గాదె ఉమామహేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులే మిన్న అని పెద్దలు చెప్పిన మాటలను తన నిజ జీవితంలో రిటైర్డ్ టీచర్ గాదె ఉమామహేశ్వరరావు ఆచరణలో చేసి చూపించారు అని అదే బాటలో ఆయన కుమారులు కూడా పేదలకు సహాయం చేయడమే మానవత్వం అని అందులో ఉన్న సంతృప్తి మరెక్కడా లేదు అని ఇలాంటి గొప్ప కార్యక్రమం ఎందరికో స్ఫూర్తి దాయకం అని కొనియాడారు.

### టీచర్ గా రిటైరైన పాఠశాల కోసం

గాదె ఉమామహేశ్వరరావు తాను వ్యాయామ ఉపాధ్యాయుడుగా విద్యార్థులకు చివరి రోజుల్లో సేవలు అందించి రిటైరైన నాగుపల్లి గ్రామం దమ్మపేట మండల ప్రభుత్వ ఉన్నత



పాఠశాలలో ఆయన జ్ఞాపకార్థం ఆలివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన కుమారుడు కోడలు గాదె భారవి సుజాత దంపతులు పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం మెమోరియల్ హాల్ ను నిర్మించి గాదె ఉమామహేశ్వరరావు ప్రధమ వర్ధంతి సందర్భంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సరళ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### బుగ్గపాడు గ్రామానికి మహా ప్రస్థానం వాహనం వితరణ

రిటైర్డ్ టీచర్ స్వర్గీయ గాదె ఉమామహేశ్వరరావు ప్రధమ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం ఆలివ్ ఫౌండేషన్ సౌజన్యంతో ఆయన కుమారులు కోడలు గాదె భారవి గాదె గౌతమ్ లు సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామానికి మహా ప్రస్థానం (వైకుంఠ రథం) వాహనాన్ని వితరణ గా గ్రామంలో పెద్దలకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తోడ్పాటు అందించిన ఆలివ్ ఫౌండేషన్ మరియు లయన్స్ క్లబ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తుమ్మూరు ప్రసాద్,బొడ్డు శివ, బోయినపల్లి మల్లేశ్వరరావు,గ్రామ పెద్దలు సత్తుపల్లి దమ్మపేట మండలాలకు చెందిన పలువురు ప్రముఖులు, బంధువులు స్నేహితులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి తుమ్మల లేఖ

- ఖమ్మం టూ అశ్వారావుపేట రోడ్డును వన్ టైం ఇంప్రూవ్మెంట్ (రెన్యువల్) చేయండి.
- కొణిజర్ల, కల్లూరు, పెనుబల్లి, దమ్మపేట జంక్షన్ లను మరియు గ్రామాల పరిధులను ఆధునికరించండి.
- 4 లైన్లు రహదారి, డివైడర్, సెంట్రల్ లైటింగ్ మరియు డ్రైన్లు మెరుగుపరచాలి.
- రిజనల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్ కు సైతం లేఖ రాసిన మంత్రి.
- సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి గడ్కరీ మరియు రిజనల్ ఆఫీసర్.



చర్చ :- అశ్వారావుపేట :కేంద్ర రహదారి రవాణా మరియు హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. అనంతరం కేంద్రమంత్రితో ఫోన్లో మాట్లాడిన తుమ్మల ఖమ్మం టూ అశ్వారావుపేట జాతీయ రహదారిపై అత్యవసరంగా వన్ టైం ఇంప్రూవ్మెంట్ (రెన్యువల్) పనులు తక్షణమే చేపట్టాలని కేంద్ర మంత్రిని కోరారు. ఇప్పటికే ఈ రహదారి నాలుగు లైన్లుగా విస్తరించేందుకు డిపిఆర్ సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ పనులు ప్రారంభం కావాలంటే సంవత్సరం సమయం పడుతుందని లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ రోడ్డు వర్షాల కారణంగా గుంతలు ఏర్పడి అధ్వానంగా ఉందని ప్రయాణికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఖమ్మం నుండి అశ్వారావుపేట వరకు నాలుగు లైన్ల రహదారి విస్తరణ చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చెయ్యాలని మంత్రి లేఖలో ప్రస్తావించారు త్వరలోనే జాతీయ రహదారి విస్తరణ పనులను మజూరు చేసి ఖమ్మం నుండి అశ్వారావుపేట వరకు వాహనదారులు పడుతున్న ఇబ్బందులు తొలగించడానికి శాయశక్తులా కృషి చేస్తానని తుమ్మల అన్నారు.

# శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధికి సైన్స్ ఫైర్‌లే తొలిమెట్టు

సైన్స్‌ఫేర్ ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్







చర్చ, కొత్తగూడెం:శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధికి బాల విద్యా విజ్ఞానిక ప్రదర్శనలే (సైన్స్‌ఫేర్) తొలిమెట్టు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి నాగలక్ష్మి, జిల్లా సైన్స్ అధికారి సంపత్ కుమార్‌ల ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా కొత్తగూడెం పట్టణంలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో జరిగిన 53వ జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనల ముగింపు సందర్భంగా జరిగిన సభకు కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి, అవగాహన పెంపొందించడానికి సైన్స్ ఫెయిర్స్ దోహదం చేస్తాయని అన్నారు. ఈ సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థులకు లభించిన వివిధ అంశాలపై అవగాహనను భవిషత్ లో ఉపయోగించుకోవాలని సూచించారు. గెలుపు ఓటములను సమానంగా చూడాలని, తాను స్కూల్‌లో సైన్స్ ఫెయిర్‌లో పాల్గొని ప్రయోగ ప్రదర్శనలు చేసినప్పటికీ తనకు ప్రైజ్ రాలేదని, అయినా బాధ పడలేదని గుర్తుచేసుకున్నారు. ఆటలాడుతూనే తాను చదివానని, తన చిన్ననాటి జ్ఞాపకాలను మననం చేసుకున్నారు. శాస్త్రవేత్తల కృషి , పట్టుదల వలన ఎన్నో విధాలుగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధిలోకి వచ్చిందని, వాటి ఫలితాలు ఈ రోజు మనం అనుభవిస్తున్నామన్నారు. ప్రతీ విద్యార్థి ఎన్నిసార్లు తన జీవితంలో ఓడిపోయినా, గెలిచేదాకా ప్రయత్నించాలని, విమర్శించడం మానేసి ఉద్యమించాలని, వాటి ఫలితాలు భావితరానికి అందచేయాలని విద్యార్థులకు సూచించారు. మాజీ రాష్ట్రపతి శాస్త్రవేత్త అబ్దుల్ కలాం జీవితాన్ని చదువుకోవాలని చెప్పారు. జిల్లా విద్యాశాఖాధికారి నాగలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు, విజ్ఞానాభివృద్ధి కోసం ఉపాధ్యాయులు చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ ప్రయోగాలన్నీ పాఠశాలస్థాయిలో అందుబాటులోకి వచ్చేవిధంగా కృషి చేయాలని కోరారు. విద్యార్థుల అభివృద్ధి దేశాభివృద్ధి దిశగా అందరూ కృషి చేయాలని సూచించారు. జిల్లా సైన్స్ అధికారి సంపత్ కుమార్ మాట్లాడుతూ మొత్తం 8 విభాగాలలో 733 ప్రయోగాలు ప్రదర్శించటం జరిగిందని వివరించారు. ఈ సైన్స్ ఫెయిర్ నిర్విఘ్నంగా జరగడానికి జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ముందుకు నడిపించారని అన్నారు. వివిధ మండల విద్యా శాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, సంఘాల నాయకులు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రయోగాల తోపాటు వివిధ అంశాలలో కూడా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని చెప్పారు. సైన్స్ ఫెయిర్‌లో మొదటి, రెండవ, మూడవ స్థానం పొందిన విద్యార్థులకు మెమెంటోతోపాటు మెరిట్ సర్టిఫికెట్, పాల్గొన్న ప్రతి విద్యార్థికి, గైడ్ టీచర్‌కు మెరిట్ సర్టిఫికెట్ ఇచ్చారు. సైన్స్ ఫెయిర్ కమిటీల బాధ్యులకు కలెక్టర్ చేతుల మీదుగా సర్టిపికెట్లు అందచేశారు. సైన్స్ ఫెయిర్ నిర్వహణకు సహకరించిన సెయింట్ మేరీస్ పాఠశాల హెచ్ఎం సిస్టర్ రూబీ, యాజమాన్యంకు కలెక్టర్, అధికారులు కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నీరజ, సెయింట్ మేరీస్ హెచ్ఎం సిస్టర్ రూబీ, జిల్లా మానిటరింగ్ అధికారులు నాగ రాజశేఖర్, సైదులు, సతీష్, మండలం విద్యాశాఖాధికారులు మధురవాణి, బాలాజీ, జూంకిలాల్, సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు సంజీవరావు, రాములు, ద్రౌపతి, సత్యనారాయణ రెడ్డి, మాధవరావు, మీడియా ఇంచార్జెస్ షేక్ దస్తగిరి, జహంగీర్ షరీఫ్, రాజయ్య, కళ్యాణి, కమిటీల బాధ్యులు, జడ్జీలుగా ఉన్న లెక్చరర్‌లు, ఉపాధ్యాయులు పాలొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా విధులు నిర్వర్తించాలి : ఎస్పీ రోహిత్ రాజు



చర్చ, కొత్తగూడెం:జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ తరపున కట్టుదిట్టమైన చర్యలను చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ 22 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 6 స్టాటిక్ సర్వేలెన్స్ బృందాలు, 6 అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను, 4 అంతర్ జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎఫ్ఎస్‌టి (ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్), ఎస్ఎస్‌టి (స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్), చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బందికి కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. డ్యూటీ పాస్‌పోర్ట్ అందుకున్న వెంటనే ఎఫ్ఎస్‌టి, ఎస్-ఎస్‌టి సిబ్బంది సంబంధిత ఇన్‌చార్జ్ అధికారిని సంప్రదించి, వారి మొబైల్ నంబర్‌ను తీసుకొని వారితో సమన్వయం పాటించాలని సూచించారు. తప్పనిసరిగా మండల ప్రధాన కార్యాలయంలోనే ఉండాలని, రిలీవర్ వచ్చే వరకు డ్యూటీ స్థలాన్ని విడిచి వెళ్లకూడదని తెలిపారు. తనిఖీ సమయంలో ఆపబడిన ప్రతి వాహనాన్ని సమయం, వాహనం నంబర్, ప్రయాణ ఉద్దేశం, తీసుకున్న చర్యతో సహా రిజిస్టర్‌లో సరిగ్గా నమోదు చేయాలని అన్నారు. ఏదైనా నగదు, మద్యం, బహుమతులు, బంగారం లేదా అనుమానాస్పద వస్తువులు దొరికితే వాటికి కాపలాగా ఉండి ఇన్‌చార్జ్ బృందానికి సహాయం చేస్తూ వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్‌కు ఎస్కార్ట్ చేసి, ఎటువంటి ఆలస్యం లేకుండా ఎస్‌హెచ్ఓ/సిఐ/డిఎస్‌పికి తెలియజేయాలని తెలిపారు. తనిఖీ, స్వాధీనం చేసే సమయంలో మొబైల్ వీడియో రికార్డింగ్ ఉండేలా చూసుకోవాలన్నారు. తద్వారా పారదర్శకతను నిర్ధారించి, ఆరోపణలను నివారించవచ్చని తెలియజేశారు. ఎలాంటి రాజకీయ పార్టీ కార్యకర్తలు ఓటర్లను ప్రభావితం చేయకుండా చూసుకోవాలన్నారు. అలా కనిపిస్తే ఇన్‌చార్జ్ సూచనల మేరకు ఎన్నికల నిబంధనల ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల తనిఖీ సమయంలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులతో సమన్వయం పాటిస్తూ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ అధికారులు, సిబ్బంది భాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ రోహిత్ రాజు కోరారు.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన వ్యయ పరిశీలకురాలు లావణ్య







చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలు పాటిస్తూ కొనసాగుతున్నాయో లేదో తెలుసుకునేందుకు గురువారం ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య అశ్వాపురం మండలంలోని నామినేషన్ కేంద్రాలను పరిశీలి ంచారు. రాంచంద్రపురం, మొండికుంట, నెల్లిపాక, మల్లిమడుగు, అశ్వాపురం, తురవారిగూడెం గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించి అక్కడి ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు వ్యయం వివరాలు సమర్పించినట్లు అయితే గెలుపు రద్దు అవుతుందనే విషయాన్ని కూడా అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని చెప్పారు. పోటీ చేసే అభ్యర్థలకు వ్యయాలకు సంబంధించి ప్రత్యేక బ్యాంకు ఖాతా ఉండాలని సూచించారు. సర్పంచ్, వార్డు మెంబర్లు నిబంధనలకు అనుగుణంగానే ఖర్చు పెట్టాలనే విషయం అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రెస్క్యూ చేసిన పాములను అడవిలో విడుదల







చర్చ, కొత్తగూడెం:స్థానిక ప్రాణధార ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు సంతోష్, రెస్క్యూ సభ్యుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని పలు ప్రాంతాల్లోగల ఇళ్లలోకి వచ్చిన సర్పాలన చాకచక్యంగా పట్టుకుని వాటిని గురువారం అడవిలో విడిచిపెట్టారు. వీటిలో మూడు నాగుపాములు, ఒక జెర్రిపోతు ఉన్నటుల సంతోష్ తెలిపారు. దట్టమైన అటవీ ప్రాంతంలో పాములను విడిచిపెట్టామని, మనుషులకు, సర్పాలకు మేలు చేయడమే తమ ఉద్దేశమని తెలిపారు. ఎలుకలు, పందికొక్కులు, పందులు, కుక్కలు వలె పాములు ఎలాంటి వ్యాధికారకాలు కావని ఇళ్ల లోపలకి చేరకుండా తలుపులు కిటికీలకు జాలి అమర్చుకుంటే సమస్య ఉండదని అన్నారు. సర్పాలు ప్రకృతిలో భాగమేనని, వాతావరణంలో మార్పులు, ఆహారం కోసమే సర్పాలు బయటకు వస్తాయని సంతోష్ వివరించారు.

# స్థానిక పోరులో సత్తాచాటుదాం

- సిపిఐ మద్దతుదారుల ఘనవిజయానికి పార్టీ శ్రేణులు కృషిచేయాలి
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస రావు





చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :త్వరలో జరగనున్న సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటేందుకు సిద్ధం కావాలని, సిపిఐ మద్దతుదారులకు ఘనవిజయాన్ని అందించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల బాధ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో గురువారం జరిగిన లక్ష్మీదేవిపల్లి మండల గ్రామపంచాయతి బాధ్యుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. మండల పరిధిలోని గ్రామాలకు కావా ల్సిన మౌలిక వసతులు, అభివృద్ధిపై ప్రత్యేక ద్రుష్టి సారించి ఇప్పటికే 80శాతం మేర పనులు పూర్తి చేశారని, మరికొన్ని పనులు నిర్మాణదశలో ఉన్నాయని, ఈ అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లడంద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధిపొందాలని సూచించారు. ప్రజలకు సేవలందించే అభ్యర్థులను ఎంపిక చేసి మద్దతు తెలపాలని, ప్రచార కార్యక్రమాలను ముమ్మ రంగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, జిల్లా సమితి సభ్యులు కె రత్నకుమారి, గుత్తుల సత్యనారాయణ, దార శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, మంద నిర్మల, నూనావత్ గోవిందు, సపావట్ రవి, బానోత్ నెహ్రు, జర్పుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా సాగాలి

- ఎన్నికల సాధారణ పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి







చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు, గిరిజన సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి గురువారం బూర్గం పహాడ్, భద్రాచలం మండలాల పరిధిలోని నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. మొరంపల్లి బంజర్, లక్ష్మీపురం, పినపాక పట్టి నగర్, బూర్గంపాడు, భద్రాచలం గ్రామపంచాయతీల నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సదుపాయాలు, హెల్ప్‌డెస్క్‌ల పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలు, భద్రతా ఏర్పాట్లను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా సాగాలని అధికారులను, సిబ్బందిని సూచించారు. అభ్యర్థులకు అవసరమైన సమాచారం సకాలంలో అందేలా హెల్ప్‌డెస్క్‌లను సమర్థవంతంగా నిర్వహించాలని, అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అభ్యర్థులకు సహాయం అందించాలన్నారు. అలాగే, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగాలని కట్టుదిట్టమైన సూచనలు చేశారు.నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాట్ల పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు, భద్రాచలం ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రేపు జిల్లాస్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు



చర్చ, కొత్తగూడెం:అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో దివ్యాంగుల ఆటల పోటీలు శనివారం కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనినా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్ కేటగిరిలో 18 సంవత్సరాల లోపు, సీనియర్ కేటగిరి 18 నుంచి 54 సంవత్సరాలలోపు వారు అర్హులు అని పేర్కొన్నారు. కేటగిరిలలో బాలలు, బాలికలు, పురుషులు, మహిళలు వారిగా పోటీలు నిర్వహిస్తామన్నారు. అంధులకు షార్ట్ పుట్, రన్నింగ్, చెస్, బధిరులకు, షాట్ పుట్, జావేలిన్ త్రో, రన్నింగ్, శారీరక దివ్యాంగులకు, షాట్ పుట్, జావెలిన్ త్రో, క్యారమ్స్, ఇంటలెక్చువల్ డిసేబులిటీ పర్సన్స్‌కు షార్ట్ పుట్, రన్నింగ్ క్రీడలు నిర్వహిస్తామని వివరించారు. ఈ క్రీడలలో మొదటి స్థానంలో నిలిచిన వారికి దివ్యాంగుల సంక్షేమ శాఖ వారు ప్రత్యేకంగా స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణనిచ్చి, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తారని తెలిపారు. జిల్లాలో ఆసక్తి కలిగిన దివ్యాంగ క్రీడా కారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు 6301981960, 8331006010 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

శుక్రవారం,
నవంబర్ 28, 2025

నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక



# అధికారంలోకి వచ్చాక దొంగలెవర్నీ వదిలిపెట్టం




హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు చిత్ర, విచిత్రాలు చూడాల్సిన పరిస్థితి వస్తుందని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. పాలసీల పేరు మీద స్కాములు చేస్తున్నారని మండిపడ్డారు. భారతదేశ చరిత్రలోనే కాదు ప్రపంచంలోనే అతి పెద్ద స్కామ్ తెలంగాణలో జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వ భూములను ఇష్టం వచ్చినట్లు తమకు నచ్చినవారికి కట్టబెడుతున్నారని విమర్శించారు. 10 వేల ఎకరాల విలువైన భూములను కారు చౌకగా, రేవంత్ రెడ్డి ఆతీయులకు అప్పగించేందుకు సిద్ధమయ్యారని అన్నారు. ఇందులో రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు 40 మంది ఉన్నారని.. త్వరలోనే వారి వివరాలు బయట పెడతామని తెలిపారు.హైదరాబాద్ ప్రజలనే కాదు, తెలంగాణ ప్రజలను మోసం చేయడానికే ఈ హిల్ట్ పి పాలసీ అని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పెరిగిందని చెప్పుకుంటూ, %బా==% దగ్గర ఎకరం రూ.137 కోట్లు పలికిందని చెబుతున్న ప్రభుత్వం హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న భూములను కారు చౌకగా కట్టబెడుతున్నారని అన్నారు. పారిశ్రామిక భూములను ఒక పథకం ప్రకారం తక్కువ ధరకు కట్టబెట్టే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నాడని అన్నారు. ల్యాండ్ మార్క్ ఇన్సెటివ్ కాదు.. ల్యాండ్ స్కామ్ ఇన్సెటివ్ ఇది అని విమర్శించారు. దొంగలు, దొంగలు భూములు పంచుకోవడమే ఈ ల్యాండ్ స్కామ్ ఇన్సెటివ్ అని చెప్పారు.నాచారం బాలానగర్‌లో గజం 1.5లక్షలు ఉంటే.. ఇవాళ రూ.10 వేలకే కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. దీనివల్ల ప్రభుత్వానికి ఎకరాకు 3 కోట్ల ఆదాయం వస్తే, రేవంత్ రెడ్డి బంధువులకు 30 కోట్ల లాభం చేకూరుతుందని అన్నారు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం ఎకరానికి రూ.50 నుంచి 70 కోట్లు రావాల్సి ఉంది.. కానీ అది రావడం లేదని తెలిపారు. ఇలా దాదాపు 20 వేల ఎకరాల భూమిని తమ బంధువులకు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ప్రభుత్వ భూములు ప్రజల అవసరాలకు ఉపయోగపడాలని ఆనాడు కేసీఆర్ చెప్పారని జగదీశ్ రెడ్డి గుర్తుచేశారు. పార్కులు, ఆస్పత్రులు కట్టేందుకు ప్రభుత్వ భూములు ఉపయోగపడాలని చెప్పేవారని అన్నారు. లంగ్ స్పేస్‌లా ప్రభుత్వ భూములను ఉపయోగించుకోవాలన్నారు. ఢిల్లీ వంటి పరిస్థితి హైదరాబాద్‌లో రాకూడదని అన్నారు. డబ్బు దాహంతో భారీ కుంభకోణానికి రేవంత్ రెడ్డి తెరలేపారని ఆరోపించారు. ఆనాడు కేటీఆర్, హరీశ్‌రావుతో కూర్చొని పారిశ్రామిక భూములను కాపాడుకోవాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కానీ సోయి లేని కాంగ్రెస్ ప్రభుత్వం, కేవలం రియల్ ఎస్టేట్ దందా మాత్రమే తెలిసిన రేవంత్ రెడ్డి హిల్ట్ పాలసీకి తెరలేపారని అన్నారు. మంత్రులకు వాటాలు ఏర్పాటు చేసి నోర్లు మూయించారని అన్నారు. పారిశ్రామిక వాడలోని భూములను ఎవరికి కేటాయించారో వారి పేర్లు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.కేవలం 40 మంది ముఖ్యమంత్రి బంధువులకే నాలుగు కోట్ల ప్రజల ఆస్తిని కట్టబెట్టినట్లు తెలుస్తోందని జగదీశ్ రెడ్డి అన్నారు. ఆ భూములను ఎవరికి కేటాయించారో, వారి పేర్లను బయటపెట్టాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారి ఇండ్లను కూలగొట్టిన మీరు.. ప్రజల భూములను ఇష్టమొచ్చినట్లు రేవంత్ రెడ్డి బంధువులకు ఎలా కట్టబెడతారని ప్రశ్నించారు. హిల్ట్ పాలసీ పేరుతో జరుగుతున్న దోపిడీని తిప్పికొడతామని తెలిపారు. తాము ప్రజల పక్షాన ఉంటామని.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత దొంగలు ఎవరున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. దోచుకున్న ఆస్తులను కాపాడి తిరిగి ప్రజలకు కట్టబెడతామని స్పష్టం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు బీజేపీ హై కమాండ్‌కు రాజాసింగ్ కీలక అభ్యర్థన



హైదరాబాద్, నవంబరు27 : స్థానిక సంస్థల ఎన్నికలపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ కోసం కష్టపడి పనిచేసిన నేతలకు ఈ ఎన్నికల్లో టికెట్లు ఇవ్వాలని సూచించారు. ఈ మేరకు బీజేపీ హై కమాండ్‌ను అభ్యర్థించారు. (గురువారం) ఓ ప్రకటన విడుదల చేశారు రాజాసింగ్. ఈరోజు భారతీయ జనతా పార్టీలోని కొంతమంది ప్రముఖ నాయకులు తనకు సంబంధించిన వారికి టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని గుర్తుచేశారుఇలాంటి వారికి టికెట్ ఎందుకు ఇస్తున్నారు..? అని ప్రశ్నించారు. బీజేపీలో ఇలాంటి వాతావరణం పెరుగుతోందని... ఇది పార్టీకి హాని కలిగిస్తోందని హెచ్చరించారు. కమలం పార్టీలో పాత కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పించాలని సూచించారు. ఆర్థికంగా బలంగా లేని కార్యకర్తలను ఎన్నికల్లో నిలబెట్టి వారి విజయం కోసం పార్టీ పెట్టుబడి పెట్టాలని ఆకాంక్షించారు. బీజేపీలో సీనియర్ నాయకులు ఇతర పార్టీలతో రాజీపడే విధానాన్ని వదిలివేసి, పార్టీని బలోపేతం చేయడంలో ముందుకు సాగాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఎన్ని ఎక్కువ సీట్లు గెలిస్తే, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అంత మంచి ఫలితాలు వస్తాయని రాజాసింగ్ పేర్కొన్నారు.

# పంచాయతీ పోరు తొలివిడత నామినేషన్ల పర్వం షురూ



హైదరాబాద్, నవంబరు27 : తొలి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల పర్వం గురువారం నుంచి ప్రారంభమైంది. ఈరోజు తొలి దశ నామినేషన్లు వేస్తున్నారు అభ్యర్థులు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం ఉదయం 10:30 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయడానికి అవకాశం కల్పించారు. నేటి నుంచి ఈనెల 29 వరకు నామినేషన్లు స్వీకరిస్తునట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తెలిపారు. ఈనెల 30న నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణకు డిసెంబర్ 3వ తేదీ వరకు గడువు ఉంటుందని స్పష్టం చేశారు. డిసెంబర్ 11వ తేదీన తొలి విడతలో 189 మండలాలు, 37440 వార్డులు, 4,236 గ్రామాల్లో ఎన్నికలు జరుగుతాయని ప్రకటించారు.ఆర్వో , ఏఆర్వోలుగా గెజిట్ ఆఫీసర్లకు బాధ్యతలు అప్పగించారు ఎన్నికల అధికారులు. మూడు నాలుగు గ్రామాలను కలిపి క్లస్టర్ కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. పోటీ చేసే అభ్యర్థులు ఆయా కేంద్రాల్లో నామినేషన్లు వేసేందుకు ఛాన్స్ కల్పించారు. నామినేషన్ వేసే అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారులుగా ఆర్వోలు, ఏఆర్వోలు వ్యవహరిస్తున్నారు. అభ్యర్థుల నగదు డిపాజిట్ కూడా వారికే అప్పగించారు.నామినేషన్‌తో పాటు ఫొటో, క్యాస్ట్ సర్టిఫికెట్ నో డ్యూస్ , బర్త్ సర్టిఫికెట్, బ్యాంకు అకౌంట్ నంబర్ జత చేయా లని ఎన్నికల అధికారులు సూచించారు. అభ్యర్థి అఫిడవిట్‌తో పాటు ఇద్దరు వ్యక్తులు సాక్షి సంతకం పెట్టాలని కోరారు. ఎస్సీ , ఎస్టీ, బీసీ అభ్యర్థులకు రూ.1000లు... ఇతరులు రూ. 2000 డిపాజిట్ చేయాలని సూచించారు. వార్డు మెంబర్లకు పోటీ చేసే అభ్యర్థుల్లో ఎస్సీ, ఎస్టీలకు రూ. 250... ఇతరులు రూ. 500 చెల్లించాలని ఆదేశించా రు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో.ఉమ్మడి వరంగల్ జిల్లాలో 555 పంచాయతీలు, 4952 వార్డు స్థానాలకు మొదటి విడత ఎన్నికలు జరుగుతున్నాయి. నేటి నుంచి ఈ నెల 29వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతోంది. వరంగల్ 91 పంచాయతీలు, 800ల వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. హనుమకొండ జిల్లా 69 పంచాయతీలు , 658 వార్డు స్థానాలు, మహబూబాబాద్ జిల్లా 155 పంచాయతీలు, 1338 వార్డు స్థానాలు, జనగామ జిల్లా 110 పంచాయతీలు,1024 వార్డు స్థానాలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా 82 పంచాయతీలు, 712 వార్డు స్థానాలు, ములుగు జిల్లా 48 పంచాయతీలు, 420 వార్డు స్థానాలకు గానూ ఎన్నికలు జరగుతున్నాయి.ఉమ్మడి నల్గొండ జిల్లాలో.ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లు ప్రారంభమయ్యాయి. మొదటి విడతలో 630 గ్రామ పంచాయతీలు, 5,598 వార్డులకు నామినేషన్స్ స్వీకరిస్తున్నారు. నల్గొండ జిల్లాలో నల్గొండ, చండూరు రెవెన్యూ డివిజన్లలోని 318 గ్రామ పంచాయతీలు, 2,870 వార్డులకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, తుంగతుర్తి రెవెన్యూ డివిజన్లలోని 159 గ్రామ పంచాయతీలు, 1,442 వార్డులకు నామినేషన్లు జరుగుతోంది. యాదాద్రి – భువనగిరి జిల్లాలో భువనగిరి రెవెన్యూ డివిజన్‌లోని 153 గ్రామ పంచాయతీలు, 1,286 వార్డులకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఈరోజు ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్స్ స్వీకరిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో.నుంచి తొలి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల పర్వం మొదలైంది. ఆదిలాబాద్ జిల్లాలో 166, మంచిర్యాల జిల్లాలో 90, నిర్మల్ జిల్లాలో 136, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 114 సర్పంచ్, వార్డు స్థానాలకు తొలివిడత ఎన్నికలు జరుగుతోంది.

# బీసీ రిజర్వేషన్లు ఒక పొలిటికల్ డ్రామా



నిజామాబాద్, నవంబరు27 : బీసీ రిజర్వేషన్లపై బీజేపీ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లు ఒక పొలిటికల్ డ్రామా అని షాకింగ్ కామెంట్స్ చేశారు. (గురువారం) నిజామాబాద్‌లో ఎంపీ అరవింద్ పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొన్నారు. అనంతరం మీడియాతో ఎంపీ అరవింద్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీలని పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి హామీలు అమలు చేయలేకపోతున్నారని ఎద్దేవా చేశారు.కేంద్ర ప్రభుత్వ నిధుల కోసమే తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తోందని విమర్శించారు. పావలా వడ్డీకే కేంద్రం నిధులు ఇస్తోందని చెప్పుకొచ్చారు. కేంద్ర నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు ఎందుకు చేయడం లేదని నిలదీశారు. కేంద్ర నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతున్నాయని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని విమర్శలు చేశారు. రైల్వే పనులకు నిధులు విడుదల చేసిన తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి ధన్యవాదాలు తెలిపారు. రైల్వే పనులకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిధులు ఇవ్వకుంటే నిరాహార దీక్ష చేస్తానని తాను ప్రకటించానని గుర్తుచేశారు. నిజామాబాద్ జిల్లాలో 10 ఆర్వోబీలు పూర్తి చేయాలనేది తన టార్గెట్ అని ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు.

# మరోసారి కస్టడీకి ఐబొమ్మ రవి




హైదరాబాద్, నవంబర్ 27: ఐబొమ్మ రవిని మరోసారి పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. రవిని మూడు రోజుల పాటు కస్టడీకి ఇస్తూ (బుధవారం) నాంపల్లి కోర్టు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. (గురువారం) ఉదయం చంచల్‌గూడ జైలులో రవిని కస్టడీలోకి తీసుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు.. అక్కడి నుంచి బషీర్ బాగ్ సీసీఎస్‌కు తరలించారు. రెండోసారి రవిని సీసీఎస్ పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. మూడు రోజుల పాటు విచారించనున్నారు. ఇప్పటికే ఐదు రోజుల పాటు రవిని పోలీసులు కస్టడీకి తీసుకుని విచారించిన విషయం తెలిసిందే.గత విచారణలో రవి సహకరించకపోవడంతో మరో 3 రోజులు కస్టడీకి తీసుకుని విచారించనున్నారు. ఎన్జెలా సర్వర్‌లో మాస్క్ ఐపీలపై , బెట్టింగ్ యాప్స్ నుంచి జరిగిన లావాదేవీలపై పోలీసులు విచారించనున్నారు. బెట్టింగ్ యాప్ లావాదేవీలు, డొమైన్స్ ఇన్వాయిస్‌ల ఆధారంగా రవిని విచారించనున్నారు. ఐబొమ్మకు సంబంధించిన ఆధారాలను ముందు ఉంచి రవి నుంచి సమాచారం సేకరించాలని సైబర్ క్రైమ్ పోలీసులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# 50 ఏళ్లుగా కబ్జాకోరల్లో 800 ఎకరాల భూమి మంత్రి చొరవతో ఎట్టకేలకు విముక్తి




ఖమ్మం : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నగరం లోనే కాక.. జిల్లాల్లో కూడా కబ్జా కోరల్లో చిక్కుకున్న భూములకు విముక్తి లభిస్తుంది. హైదరాబాద్ నగరంలో హైడ్రా భూ కబ్జాలకు చెక్ పెడుతోన్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే జిల్లాల్లో కూడా భారీ ఎత్తున భూకబ్జాలు జరిగినట్లు తెలుస్తోంది. వీటి గురించి ఫిర్యాదులు వెల్లువెత్తుతుండటంతో సర్కార్ రంగంలోకి దిగి చర్యలు తీసుకుంటుంది. తాజాగా ఓ జిల్లాలో 800 ఎకరాల భూమి.. 50 ఏళ్లుగా కబ్జా కోరల్లో చిక్కుకుని ఉంది. మంత్రి చొరవతో ప్రభుత్వం ఈ భూమికి విముక్తి కల్పించింది.ఖమ్మం జిల్లాలో గత ఐదు దశాబ్దాల నుంచి సుమారు 800 ఎకరాల భూమి కబ్జా కోరల్లో చిక్కుకుని ఉంది. వాస్తవానికి నాగార్జున సాగర్ ప్రాజెక్టు కాల్వల కోసం అప్పట్లో ఈ భూములను సేకరిం చారు. అయితే రాజకీయ నాయకుల అండతో ఈ భూములను కబ్జా చేసి.. ఏళ్ల తరబడి కబ్జాదారులు అక్రమంగా ఫలసాయం, ఇతర సదుపాయాలు పొందుతున్నారు. ఈ భూకబ్జా గురించి తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దృష్టికి వచ్చింది. ఆయన చొరవతో రంగంలోకి దిగిన అధికారులు.. ఈ భూమికి సంబంధించిన దస్త్రాలను వెలికి తీసే పనిలో బిజీగా ఉన్నారు.ఈక్రమంలో విస్తుపోయే అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఖమ్మంలోని ఒక్క పాలేరు నియోజకవర్గంలోనే భారీ ఎత్తున భూమి కబ్జాకు గురైందని.. ఇక్కడ సుమారు 800 ఎకరాలను కబ్జా చేసినట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే ప్రభుత్వం రూ.378 కోట్ల విలువైన 420.08 ఎకరాలను స్వాధీనం చేసుకుంది.ప్రభుత్వం 1968లో ఖమ్మం జిల్లా రైతుల వద్ద నుంచి ఈ భూములు సేకరించింది. జిల్లాలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాల్వలు తవ్వి.. వాటికి మట్టి కట్టలు నిర్మించేందుకు గాను అప్పటి ప్రభుత్వం ఈ భూములను సేకరించింది. అయితే కాల్వ నిర్మాణం పూర్తి అయ్యాక.. కొందరు మట్టి తవ్విన ప్రాంతాల్లోని గుంతలను పూడ్చి వేసి.. చదును చేసి సేద్యపు భూమిగా మార్చుకున్నారు. దీనికి పట్టా పాస్ బుక్కులు కూడా పొందారు. ప్రస్తుతం ఖమ్మ జిల్లాలో రియల్ వ్యాపారం ఊపందుకోవడంతో.. ఈ భూములను ఇళ్ల స్థలాలుగా విక్రయించడానికి రెడీ అవుతున్నారు. దీంతో ఈ విషయం కాస్త మంత్రి పొంగులేటి దృష్టికి చేరడంతో.. ఆయన ఎన్ఎస్‌పీ స్థలాల ఆక్రమణపై విచారణకు ఆదేశాలు జారీ చేశారు.మంత్రి ఆదేశాల మేరకు.. అధికారులు.. అప్పట్లో భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన దస్త్రాలను పరిశీలిస్తున్నారు. వాటి ఆధారంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి కబ్జాకు గురైన ఎన్ఎస్‌పీ, ప్రభుత్వ భూములను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. అలానే పాలేరు నియోజవర్గంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న 420.08 ఎకరాల ఎన్ఎస్‌పీ భూముల చుట్టూ రూ.25 లక్షలతో హద్దు రాళ్లను ఏర్పాటు చేశారు.

# రాష్ట్రప్రభుత్వం ఇల్లీగల్‌గా కేబినెట్‌ను నడిపిస్తోంది



రాష్ట్ర ప్రభుత్వం ఇల్లీగల్‌గా కేబినెట్ నడుపుతోందని బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని హైకోర్టులో పిల్ దాఖలు చేశామని తెలిపారు. ఇష్టమొచ్చినట్లుగా 16 మందిని ప్రభుత్వ సలహాదారులుగా పెట్టుకున్నారని.. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. ఢిల్లీకి మూటలు మోసే వారికి కూలోళ్లను పెట్టుకుంటే సరిపోతుంది కదా.. 16 మంది సలహాదారులు ఎందుకు అని ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఎర్రోళ్ల శ్రీనివాస్ మండిపడ్డారు. అప్పులు పుట్టడం లేదని మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి.. ఇలా ప్రజాధనాన్ని ఎందుకు దుర్వినియోగం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే.. రాజ్యాంగ హక్కులను కాపాడతానని సార్వత్రిక ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి పెద్ద పెద్ద మాటలు చెప్పాడని గుర్తుచేశారు. ప్రశ్నించారు. 16 మంది ప్రభుత్వ సలహాదారులతో రహస్య కేబినెట్‌ను రేవంత్ రెడ్డి నడిపిస్తున్నాడని అన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా నియమించిన 16 మంది అడ్వైజర్లను తొలగించాలని కోర్టులో పిల్ దాఖలు చేశామని తెలిపారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ సస్యశ్యా మలంగా ఉండేందుకు ఐఏఎస్ అధికారులను కేసీఆర్ సలహాదారులుగా పెట్టుకున్నారని జగదీశ్ రెడ్డి తెలిపారు. కానీ దాన్ని రేవంత్ రెడ్డి తప్పుబట్టాడని.. అధికార దుర్వినియోగం అవుతుందని మాట్లాడాడని అన్నారు. కానీ ఇప్పుడు ఆయనకు నచ్చినట్లుగా 16 మందిని ప్రభుత్వ సలహాదా రులుగా పెట్టుకున్నారని అన్నారు.ఓటుకు నోటు దొంగ వేం నరేందర్ రెడ్డిని సైతం ప్రభుత్వ సలహా దారుగా పెట్టుకున్నారని అన్నారు. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వంపై నిందలు వేసి , కోర్టుకు వెళ్లారని గుర్తుఏసిన ఆయన. మిమ్మల్ని కూడా కోర్టుకు ఈడుస్తామని హెచ్చరించారు. దోపిడి దొంగలను ప్రభుత్వ సలహాదారుగా పెట్టుకున్నారని.. దీని మీద కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.

# సిగాచీ పేలుళ్ల ఘటనపై హైకోర్టు సీజే కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్, నవంబర్ 27: సిగాచీ పేలుళ్ల ఘటనలో పోలీసుల దర్యాప్తు తీరుపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సిగాచీ పేలుళ్లపై దాఖలైన పిల్‌పై (గురువారం) హైకోర్టులో విచారణ జరుగగా.. సీజే కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది సాధారణ ఘటన కాదని, 54 మంది కార్మికులు చనిపోయారన్నారు. ఇంకా దర్యాప్తు కొనసా గుతోందని చెప్పడమేంటని ఏఏజీ తేరా రజినీకాంత్ రెడ్డిని సీజే ప్రశ్నించారు. 237 మంది సాక్షులను విచారించినా ఇప్పటి వరకు దర్యాప్తులో ఎలాంటి పురోగతి లేదన్నారు. ఇప్పటి వరకు ఘటనకు బాధ్యులెవరని తేల్చలేదా అని ప్రశ్నించారు.ఇంత పెద్ద ఘటన జరిగితే డీఎస్పీని ఎందుకు దర్యాప్తు అధికారిగా నియమించారని ఏఏజీని సీజే నిలదీశారు. దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసి ఉండొచ్చు కదా అని ప్రశ్నించారు. కాగా.. సిగాచీ పేలుళ్లపై బాబు రావు అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. పేలుడు సంభవించి 5 నెలలు దాటినా ఇప్పటి వరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదని న్యాయవాది వసుధా వాదనలు వినిపించారు. నిపుణల కమిటీ కూడా పరిశ్రమల నిర్వహణలో లోపాలున్నాయని తేల్చిందన్నారు.నిబంధనలకు విరుద్ధంగా 17 టన్నుల సోడియం క్లోరైడ్ నిల్వ చేశారని కమిటీ గుర్తించిందని లాయర్ వెల్లడించారు. పేలుడు తీవ్రతకు 8 మంది శరీరాలు ఆనవాళ్లు లేకుండా కాలిపోయాయని న్యాయవాది వసుధా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఏఏజీ తేరా రజినీకాంత్ కోర్టుకు తెలిపారు. దీంతో పోలీసు దర్యాప్తు నివేదిక సమర్పించాలని ఏఏజీని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణకు దర్యాప్తు అధికారి డీఎస్పీ కోర్టు ఎదుట హాజరు కావాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణ వచ్చే నెల 9వ హైకోర్టు వాయిదా వేసింది.

# రంగనాథ్‌పై హైకోర్టు ఆగ్రహం



హైదరాబాద్, నవంబర్ 27: హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంట వివాదంలో డిసెంబర్ 5వ తేదీ లోపు కోర్టు ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావాలని ఏవీ రంగనాథ్‌ను ఆదేశించింది. లేకుంటే నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తామని ఆయన్ని హైకోర్టు హెచ్చరించింది. బతుకమ్మకుంట వ్యవహారంలో హైకోర్టుకు ఏవీ రంగనాథ్ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో ఆయనపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంటలోని ప్రైవేట్ స్థలంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ ప్రైవేట్ స్థలంలో ఎటువంటి మార్పులు చేర్పులు చేయవద్దంటూ ఈ ఏడాది జూన్12వ తేదీన కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.అయితే ఈ ఉత్తర్వులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఉల్లంఘించారంటూ ఎడ్ల సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ ప్రైవేట్ స్థలంలో ఎటువంటి చర్యలు తీసుకోవద్దంటూ ఆయనకు సూచించింది. అంతేకాకుండా వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలంటూ రంగనాథ్‌ను ఆదేశించింది. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది. కానీ కోర్టుకు హైడ్రా కమిషనర్ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో హైకోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది.

# సైబర్ ముఠా గుట్టు రట్టు చేసిన భీమవరం పోలీసులు




**పశ్చిమ గోదావరి జిల్లా, నవంబర్ 27:** అంతర్జాతీయ డిజిటల్ సైబర్ ముఠా గుట్టును భీమవరం పోలీసులు రట్టు చేశారు. రిటైర్డ్ ప్రొఫెసర్ శర్మకు సిమ్ కార్డు వచ్చిందని, సీబీఐ అధికారులమని సైబర్ కేటుగాళ్లు ఫోన్ చేశారు. సిమ్ కార్డు తేడా ఉందని తాము సరి చేస్తామంటూ ఆయనకు తెలిపారు. అనంతరం డిజిటల్ అరెస్ట్ చేస్తున్నామని కూడా శర్మను బెదిరించారు. భయపడి ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాలను సైబర్ మోసగాళ్లకు శర్మ తెలిపాడు. దీంతో13 రోజుల వ్యవధిలో శర్మ ఖాతాలో ఉన్న రూ.78 లక్షలు సైబర్ ముఠాను కాజేసింది. దీంతో బాధితుడు క్రైమ్ బ్రాంచ్ పోలీసు లను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసిన భీమవరం రెండో పట్టణ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఏడు బృందాలుగా ఏర్పడిన పోలీసులు సైబర్ నేరగాళ్ల కోసం గాలిస్తున్నారు. ఈ క్రమంలో మొత్తం 14 మంది నిందితులుగా పోలీసులుగుర్తించారు. 13 మందిని అరెస్టు చేయగా.. ప్రధాన సూత్రధారి రహతే జె నయన్ పరారీలో ఉన్నాడు. నిందితులు కార్డ్ డీల్ పద్ధతి ద్వారా భారతీయుల బ్యాంకు ఖాతాలను పంపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. అక్కడి నుంచే బాధితులకు డిజిటల్ అరెస్టుల పేరుతో ఫోన్లు చేసి బెదిరిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. నిందితుల నుంచి రూ. 42 లక్షల నగదు రికవరీ చేసిన పోలీసులు.. వివిధ బ్యాంకు ఖాతాల్లో రూ.19 లక్షల నగదు ఫ్రీజ్ చేశారు. అంతర్జాతీయ సిమ్ కార్డులతో కూడిన 15 సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# రైతుల సమస్యల పరిష్కారం పై త్రిసభ్య కమిటీ ఫోకస్



**అమరావతి, నవంబర్ 27:** రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై త్రిసభ్య కమిటీ మరోసారి సమావేశమైంది. జరీబు - మెట్ట భూముల అంశం, గ్రామ కంఠాలు, అసైన్డ్, లంక భూముల రైతుల సమస్యల పరిష్కారంపై చర్చించారు. వీలైనంత వరకు త్వరితగతిన సమస్యలు పరిష్కారంపై కమిటీ దృష్టి పెట్టింది. రైతుల ప్లాట్లకు హద్దు రాళ్లు వేసి వెంటనే అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కమిటీ నిర్ణయించింది. గుంటూరు, మంగళగిరి నుంచి అమరావతికి వచ్చే రోడ్ల అభివృద్ధిపైనా కమిటీలో చర్చ జరిగింది.(ఈనెల 29) ఉదయం మరోసారి సమావేశం కావాలని కమిటీ నిర్ణయించింది. ఈ సమావేశానికి కేంద్ర, రాష్ట్ర మంత్రులు పెమ్మసాని, నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, అధికారులు హాజరయ్యారు. కాగా.. ఈనెల 22న తొలి సమావేశం జరుగగా.. ఆరునెలల్లో రైతుల సమస్యలు పరిష్కరిస్తామని కమిటీ సభ్యులు హామీ ఇచ్చారు. కేంద్రమంత్రి పెమ్మసాని అధ్యక్షతన సమావేశం జరిగింది. సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలన్న దానిపై సమావేశంలో చర్చించిన విషయం తెలిసిందే. రైతులు ఎవరూ కూడా అపోహలు నమ్మొద్దని అన్నారు. ఆరు నెలల్లో సమస్యలను పరిష్కరిస్తామని కేంద్రమంత్రి పెమ్మసాని స్పష్టం చేశారు.

# అల్పపీడనం ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు




**అమరావతి, నవంబరు27:** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు ప్రకటించారు. ఈ మేరకు అధికారులు (గురువారం) ఓ ప్రకటన విడుదల చేశారు. నైరుతి బంగాళా ఖాతం, శ్రీలంక, హిందూ మహాస ముద్రం పరిసర ప్రాంతాల్లో వాయుగు ండం గడిచిన మూడు గంటల్లో అదే ప్రాంతంలో స్థిరంగా ఉందని తెలిపారు. (గురువారం) తీవ్రవాయు గుండంగా మారే అవకాశం ఉందని వివరించారు. ఆ తదుపరి 48 గంటల్లో ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరం వైపు కదులుతూ మరింత బలపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శని, ఆదివారాల్లో దక్షిణకోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని, ఇప్పటికే వేటకు వెళ్లిన మత్స్యకారులు తిరిగి రావాలని సూచించారు. రైతులు వ్యవసాయ పనుల దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. వర్షాలతో చెట్ల వద్ద ఉండరాదని, కరెంట్ స్తంభాలను పట్టుకోరాదని.. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు సూచించారు.

# మద్యం కుంభకోణంలో మరో కీలక పరిణామం



**అమరావతి, నవంబర్ 27:** ఏపీ మద్యం కుంభకోణంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నర్రెడ్డి సునీల్ రెడ్డిని సిట్ అధికారులు విచారిస్తున్నారు. గురువారం ఉదయం విజయ వాడలోని సిట్ కార్యాలయానికి వచ్చిన సునీల్ రెడ్డికి మద్యం కుంభకోణంలోని పలు అంశాలపై సిట్ అధికారులు ప్రశ్నలు సంధించారు. మద్యం వ్యవహారంలో సునీల్ రెడ్డి నివాసంతోపాటు అతడి కంపెనీలపై సిట్ అధికారులు దాడులు చేసి.. కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. నవంబర్ 27వ తేదీన అంటే.. ఈ రోజు విచారణకు హాజరు కావాలంటూ సునీల్ రెడ్డికి నోటీసులు జారీ చేశారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు నర్రెడ్డి సునీల్ రెడ్డి సన్నిహితుడు.

# శ్రీవారి విషయంలో ఏ తప్పు చేయలేదు వైవీ సుబ్బారెడ్డి కీలక వ్యాఖ్యలు



**ఢిల్లీ, నవంబరు27 :** టీటీడీ ఆస్తులపై తాము శ్వేతపత్రం విడుదల చేశామని టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు. శ్రీవారి లడ్డూ విషయంలో తనను సిట్ విచారణ చేస్తే కూడా ఇవే అంశాలు చెప్పానని గుర్తుచేశారు. తిరుపతి వేంకటేశ్వరస్వామి లడ్డూపై పాలీగ్రాఫ్ పరీక్షకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. (గురువారం) ఢిల్లీ వేదికగా మీడియాతో మాట్లాడారు వైవీ సుబ్బారెడ్డి. 2014 నుంచి 2019 వరకు మాత్రమే నెయ్యిపై ఎందుకు విచారణ చేస్తున్నారని... అంతకుముందు కూడా విచారణ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. రాజకీయాలకు ఆలయాలను వాడుకుంటున్నారని ఆరోపణలు చేశారు వైవీ సుబ్బారెడ్డి ఏ తప్పు చేయలేదు.స్వామి వారి లడ్డూ ప్రసాద విషయంలో తనపై విష ప్రచారం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. శ్రీవారి ఆలయ ప్రతిష్ఠ పెంచేలా పనిచేశాను తప్ప.. జంతువుల కొవ్వా.. లేదా వెజిటెబుల్ ఆయిలా అనేది ఇప్పటివరకు స్పష్టత రాలేదు. నెయ్యి ట్యాంకర్లు పరిశీలించిన తర్వాతే లడ్డూ తయారీకి నెయ్యిని వినియోగించాం. ల్యాబ్ టెస్టులు జరిగినప్పుడు లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి ఎలా కలిసింది. 2019 నుంచి 2024 మధ్య కల్తీ నెయ్యితో లడ్డూల తయారీ జరిగిందని తప్పుడు ప్రచారం జరుగుతుంది. సిట్ దర్యాప్తు జరుగుతుంటే ..కల్తీ నెయ్యితో లడ్డూల తయారీ జరిగిందని మీడియాలో కథనాలు దురదృష్టకరం. మీడియా సంయమనం పాటించాలి' అని వైవీ సుబ్బారెడ్డి సూచించారు.సిట్ దర్యాప్తు సమగ్రంగా జరగాలి.'కిలో నెయ్యి రూ.326లకు కొనుగో లు చేశాం. తక్కువ ధరకు కొనుగోలు చేయడంతో కల్తీ నెయ్యి వినియోగం జరిగిందన్న ప్రచారం జరుగుతుంది. గత ప్రభుత్వ హయాంలో నెయ్యి కొనుగోళ్లు, కల్తీ వ్యవహారంపై సిట్ దర్యాప్తు సమగ్రంగా జరగాలి. టీటీడీ ద్వారా లాభ పడాలని నాకు, నా కుటుంబానికి లేదు. శ్రీనివాస సేతు నిర్మాణంలో రూ.50 నుంచి 70 కోట్ల వరకు నిర్మాణ వ్యయం తగ్గించాం. శ్రీవారి ఆదాయాన్ని కాపాడినా మా పై నిందలు వేస్తున్నారు. %ూ1, ూ%2 దర్శనాలు రద్దు చేశాం. పారదర్శకంగా ఉండేందుకు శ్రీవాణి దర్శనం తెచ్చాం. తిరుమలలో ప్లాస్టిక్ సంపూర్ణం గా నిషేధించాం. 516 గోశాలలకు ఆర్థిక సహాయం చేశాం. పద్మావతి హృదయాలయం ఆస్పత్రి స్థాపించాం' అని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.సీఐడీ విచారణకు హాజరవుతా.' పరకామణి విషయంలో ఏం జరిగిందో నాకు తెలియదు. పరకామణిలో దొంగతనం జరిగిందని.. సీఐడీ విచారణకు రమ్మని చెప్పారు. పరకామణి అంశంలో (శుక్రవారం) విజయవాడలో సీఐడీ విచారణకు హాజరవుతాను. అప్పన్న గతంలో నా పీఏ మాత్రమే... ఆ తర్వాత ఆయన నాతో లేరు. టీటీడీ వ్యవహారంలో అప్పన్నకు సంబంధం లేదు. అదే అంశాన్ని సిట్‌కు చెప్పాను . తిరుమలలో అప్పన్న దర్శనానికి వస్తే నాకు తెలియదు' అని వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు.

# రాజధానిలో వెంకన్న ఆలయ విస్తరణకు సీఎం భూమి పూజ




**అమరావతి, నవంబర్ 27:** దేవతల రాజధాని అమరావతి అయితే. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాజధానిలో వేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణకు సీఎం భూమి పూజ చేశారు. అనంతరం ఓం నమో వేంకటేశాయ అంటూ సీఎం చంద్రబాబు ఉపన్యాసాన్ని ప్రారంభించారు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ఈ యుగంలో ఏపీలో అవతరించారన్నారు. 2019లో ఆలయాన్ని నిర్మించాలని సంకల్పం చేశామని గుర్తుచేశారు. ఈ ప్రాంతానికి పేరు పెట్టినప్పుడే వేంకటేశ్వర స్వామి తన ద్వారా సంకల్పించారని తెలిపారు.ఇక్కడి రైతాంగం 29 వేల మంది 33,000 ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇచ్చారని.. వారిని అభినందిస్తూ ధన్యవాదాలు తెలియజేశారు. వారికి ఆ సంకల్పాన్ని వేంకటేశ్వర స్వామి కల్పించారన్నారు. కృష్ణానది తీరాన పవిత్రమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్మితమైందని తెలిపారు. 1983లో తిరుమలలో అన్నదానాన్ని ఎన్టీఆర్ ప్రారంభిస్తే.. 2003లో ప్రాణ దానం కార్యక్రమాన్ని స్విమ్స్‌లో ప్రారంభించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. 'మా ఇంటి దైవం వేంకటేశ్వర స్వామి. మా ఇంటి నుంచి చూస్తే ఆయన నామాలు కనిపిస్తాయి' అని చెప్పుకొచ్చారు. ఎప్పుడూ కూడా వేంకటేశ్వర స్వామికి అప్రతిష్ట పాలు తెచ్చే పనిని చెయ్యనని. ఎవరినీ చేయనివ్వనని స్పష్టం చేశారు. వేంకటేశ్వర స్వామి వద్దకు ఎప్పుడు వెళ్ళినా క్యూ లైన్‌లోనే వెళతానని తెలిపారు. ముఖ్యమంత్రిగా కాదు... భక్తుడిగా వెళతానని సీఎం అన్నారు. కొందరు తప్పులు చేస్తారని. తప్పు చేసిన వారికి ఇంకో జన్మలో శిక్ష ఉంటుందనుకుంటారని.. అయితే తప్పు చేస్తే మాత్రం వేంకటేశ్వర స్వామి ఈ జన్మలోనే శిక్షిస్తారన్నారు.గడచిన ప్రభుత్వం విధ్వంసం తప్ప మంచి చేసిన పరిస్థితులు లేవని విమర్శించారు. ఐదేళ్లు ఇక్కడ రైతులకు నరకాన్ని చూపించా రన్నారు. వేంకటేశ్వర స్వామిని రైతులు నమ్ముకున్నారని.. ఓం నమో వేంకటేశాయ అంటూ సీఎం చంద్రబాబు ఉపన్యాసాన్ని ముగించారు.ఇక.. రాజధానిలో వేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా భూమిపూజ జరిగింది. రెండు దశల్లో రూ.260 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు జరుగను న్నాయి. ఆలయ ప్రాకారం, మహా రాజగోపురం, మండపాలు, ఆంజనేయస్వామి ఆలయాల నిర్మాణం జరుగనుంది. మాడ వీధులు, అన్నదాన కాంప్లెక్స్ తదితర నిర్మాణాలకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. మొదటి దశలో రూ.140 కోట్లు వ్యయంతో వివిధ పనులు నిర్వహించనున్నారు. రూ.92 కోట్లతో ఆలయం చుట్టూ మహాప్రాకారం నిర్మాణం జరుగనుంది. ఏడంతస్తుల మహా రాజగోపురం, ఆర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం, ఆంజనేయ స్వామి ఆలయం, పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్‌ల నిర్మించనుండగా.. వీటి నిర్మాణాలకు రూ.48 కోట్లు ఖర్చు చేయనున్నారు.ఇక రెండోదశ పనులను రూ.120 కోట్లతో టీటీడీ చేపట్టనుంది. శ్రీవారి ఆలయ మాడ వీధులు, అప్రోచ్ రోడ్లు, అన్నదాన కాంప్లెక్స్, యాత్రికులకు విశ్రాంతి భవనం, అర్చకులు -సిబ్బందికి క్వార్టర్స్, రెస్ట్ హౌస్, పరిపాలనా భవనం, ధ్యాన మందిరం, వాహనాల పార్కింగ్ వంటి పనులను కూడా చేపట్టాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆలయ నిర్మాణం మొదటి విడత పూర్తైన నేపథ్యంలో నేడు శంకుస్థాపన అనంతరం రెండు, మూడవ విడత పనులకు శ్రీకారం చుట్టారు. 4వ విడత కూడా త్వరలోనే చేపట్టి టెండర్లు

# ఏపీలో పీపీపీ విధానాన్ని రద్దు చేసేంతవరకు పోరాటాలు



**అమరావతి :** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైద్య రంగం పై అవలంభిస్తున్న విధానం వల్ల పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైసీపీ నాయకుడు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆరోపించారు. తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌పరం చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ప్రైవేట్‌పరం చేసి లబ్ధిపొందాలనే చంద్రబాబు దుర్బుద్ధి బయటపడుతుందని విమర్శించారు. ప్రజారోగ్యం ప్రభుత్వ చేతుల్లో ఉండాలే తప్ప ప్రైవేట్ చేతుల్లో పెట్టడం పేదలకు న్యాయం జరుగదని అన్నారు.పీపీపీ విధానంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి అభిప్రాయాలు సంతకాల రూపేణా సేకరించి వైఎస్ జగన్ నేతృత్వంలో రాష్ట్ర గవర్నర్‌కు అందజేయనున్నట్లు వెల్లడించారు. అందుకోసం గురువారం గవర్నర్‌ను కలిసి సమయం ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ఆరోగ్య శ్రీని అన్ని ప్రభుత్వాలు అమలు చేస్తుండగా చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.వైఎస్ జగన్ హయాంలో కేంద్రం తీసుకున్న పాలసీ ప్రకారం పేదవాళ్లు వైద్య విద్య చదువాలనే లక్ష్యంతో అన్ని జిల్లాలో మెడికల్ కళాశాలలను మంజూరు చేశారని గుర్తు చేశారు. వీటిలో 5 కళాశాలలు పూర్తికాగా మరో 12 కళాశాలలు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. సూపర్‌స్పె షాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలను ప్రారంభిం చారని తెలిపారు. జగన్ ఎక్కడ మంచి పేరు వస్తుందన్న దుర్బుద్ధితో మెడికల్ కళాశాలలను పీపీపీ మోడల్‌ను తీసుకొచ్చారని ఆరోపించారు.

# తాగునీరు సైన్‌బోర్డులు అందుబాటులో ఉంచాలి



తిరుపతి ప్రతినిధి : శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్‌లో రూ.50 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి గురువారం పరిశీలించారు. స్టేషన్‌లో మొదటి దశలో జరుగుతున్న పనుల పురోగతిని ఆయన తనిఖీ చేశారు. పాత ఎల్‌సీ గేట్ నెం. 28 వద్ద అండర్‌పాస్ మూసివేయడంతో అక్కడ అండర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా, వారి అభ్యర్థనను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. స్టేషన్‌లో తాగునీటి వసతి, సైన్‌బోర్డులు, ఇతర మౌలిక వసతులపై ఎంపీ ప్రత్యేకంగా ఆరా తీశారు. తాగునీరు సక్రమంగా అందుబాటులో ఉండేలా చూడాలని, స్టేషన్‌లో సైన్‌బోర్డులు సరిగా లేవని గమనించి వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీకాళహస్తి ఆలయ ఈఓతో మాట్లాడిన ఎంపీ, రైల్వే స్టేషన్‌లో ఉన్న సమాచార కేంద్రంలో భక్తులకు 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఆలయ సేవలకు సంబంధించిన వివరాలను రైల్వే స్టేషన్ ఆవరణలో ఒక డిజిటల్ బోర్డు ద్వారా ప్రదర్శించేలా వెంటనే ఏర్పాట్లు చేయాలని సూచించారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ ద్వారా గతంలో నడుస్తున్న గుంటూరు%-%తిరుపతి ప్యాసింజర్, గూడూరు%-%తిరుపతి ప్యాసింజర్, చెన్నైరేణిగుంట%-%నెల్లూరు మెమూ ప్యాసింజర్ వంటి రైళ్లు కోవిడ్ అనంతరం నిలిపివేశారని స్థానిక నాయకులు, ప్రయాణికులు ఎంపీకి విన్నవించారు. ప్రస్తుతం రేణిగుంట%-%గూడూరు, గూడూరురేణిగుంట ప్యాసింజర్ రైళ్లు మాత్రమే నడుస్తున్నందున నిలిపివేసిన ప్యాసింజర్ రైళ్ల పునరుద్ధరణ కోసం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ మొదటి దశ అభివృద్ధి పనులు మే 26 నాటికి పూర్తికానున్నాయని స్టేషన్ మాస్టర్ ఈ సందర్భంగా ఎంపీకి తెలిపారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తామని ఎంపీ గురుమూర్తి తెలిపారు. ఈ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మీరా రైతుల పక్షాన మాట్లాడేది వైసీపీపై నాదెండ్ల సీరియస్



విజయవాడ, నవంబర్ 27: రైతులకు రూపాయి నష్టం లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 24 గంటల్లో వారి ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని.. అయినా వైసీపీ నేతలు అన్యాయంగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రూ.1674 కోట్లు బకాయిలు పెట్టి పారిపోయిన వైసీపీ నేతలా రైతుల పక్షాన మాట్లాడేది అంటూ ఫైర్ అయ్యారు. ఇప్పటి వరకు 8 లక్షల 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని వెల్లడించారు. కృష్ణా జిల్లాలో లక్షా 7 వేల టన్నుల ధాన్యం సేకరించడం రికార్డ్ అని తెలిపారు. గోదావరి జిల్లాల నుంచి లక్ష టన్నుల పైనే ధాన్యం సేకరించామని చెప్పారు. అధికారులు రేయింబవళ్లు కష్టపడి పని చేస్తున్నారని.. వారి మనోధైర్యం దెబ్బ తీసేలా వైసీపీ నేతలు నోటికొచ్చినట్లు విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వైసీపీ ప్రభుత్వంలో కృష్ణా జిల్లాలో 2022-23 ఖరీఫ్‌లో కేవలం 13వేల 560 మెట్రిక్ టన్నులు ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని.. 2023-24లో 16 వేల 978 మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నారని తెలిపారు. తాము మాత్రం లక్షా 7 వేల 960 మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని చెప్పుకొచ్చారు. ఖరీఫ్, రబీలో కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు జిల్లాల్లో ట్రాన్స్ పోర్టు వాహనాల బకాయిలు నేడు రూ.9 కోట్లు చెల్లించామని మంత్రి చెప్పారు. 7 కోట్ల 53 లక్షల గోనె సంచులను ఏర్పాటు చేశామన్నారు. సీఎం సూచనలతో లక్ష సంచులు అదనంగా సిద్ధంగా ఉంచామని తెలిపారు.మూడు నెలల్లో జరగాల్సిన ప్రక్రియ.. వాతవరణంలో వచ్చిన మార్పులతో ముందే ధాన్యం సేకరించామని చెప్పుకొచ్చారు. రైతుల ఆందోళ నను గుర్తించి.. ప్రభుత్వం చాలా వేగంగా స్పందించిందన్నారు. రైతులు కూడా అర్థం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి ఇంత పెద్ద కార్యక్రమం చేస్తున్నామంటే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చే సూచనలు, ప్రోత్సాహం వల్లే అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కొంతమంది మాఫియాగా ఏర్పడి రైతులను ఇబ్బందులు పెట్టడానికి వారి స్వలాభం కోసం డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. తాము పూర్తి పారదర్శకత కోసం వాహనాలకు జీపీయస్ ఏర్పాటు చేస్తే.. దళారులు రైతులను మాయ మాటలతో మోసం చేస్తున్నారన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో ఎవరైనా ఒక్కటే

**కర్ణాటక :** ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇటీవల రెండున్నరేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేసుకోవడంతో సీఎం మార్పుపై ఊహాగానాలు ఊపందుకున్నాయి. నవంబర్‌లో ఆ మార్పు ఉండొచ్చన్న వార్తలు, ఈ నెల ముగింపునకు వచ్చినా ఇంకా ఆగడం లేదు. ఈ నేపథ్యంలో ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్? సంచలన పోస్ట్? చేశారు. పద శక్తి ప్రపంచ శక్తి అని, ఇచ్చిన వాగ్ధానాలను నిలబెట్టుకోవడమే ప్రపంచలోని అతిపెద్ద శక్తి అని అన్నారు. మాటను నిలబెట్టుకోవడంలో జడ్జి అయినా, రాష్ట్రపతి అయినా ఇచ్చిన మాట ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఈ మేరకు ఆయన ఎక్స్?లో రాసుకొచ్చారు.మరోవైపు, కర్ణాటక హోం మంత్రి జి. పరమేశ్వర సీఎం మార్పుపై కీలక వ్యాఖ్యలు చేశారు. డీకే శివకుమార్ సీఎం అయ్యేందుకు తాను పూర్తిగా మద్దతిస్తానని తెలిపారు. ఈ మేరకు మీడియాతో మాట్లాడారు. అధికార మార్పిడి జరిగి, శివకుమార్?కు సీఎం బాధ్యతలు అప్పగించినా తాను దానికి అంగీకరిస్తానన్నారు. తనకు ముఖ్యమంత్రి అవ్వాలనే కోరిక ఉందని పరమేశ్వర తెలిపారు. పార్టీ కోసం తాను చేసి కృషి గురించి హైకమాండ్?కు తెలుసునని, వారే తుది నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. మల్లిఖార్జున ఖర్గే కూడా కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి తగిన వ్యక్తి ఆయన అన్నారు.ఇది ఒకరిద్దరూ కలిసి తీసుకోవాల్సిన నిర్ణయం కాదు!ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి పదవి ఎవరికి కట్టబెట్టాలన్న విషయంపై



కాంగ్రెస్? జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే మీడియాతో మాట్లాడారు. ఇది ఒక్కరిద్దరు తీసుకోవాల్సిన నిర్ణయం కాదని, సమష్టిగా తీసుకోవాల్సిన నిర్ణయమని చెప్పారు. అందరినీ పిలిచి చర్చలు నిర్వహించాలని, ఈ చర్చలో కాంగ్రెస్? అగ్రనేత రాహుల్?గాంధీ, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్?లు ఉంటారని తెలిపారు. వీరితో పాటు ఇతర సభ్యులు కూడా చర్చల్లో పాల్గొంటారని అన్నారు. అయితే వీరందరితో కలిసి చర్చించిన తర్వాతే అసలు నిర్ణయం తీసుకుంటామని ఖర్గే మీడియాకి వెల్లడించారు.కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కెఎన్ రాజన్న కూడా సీఎం మార్పుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రిని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ (సీఎల్పీ) నిర్ణయించాలని, అందువల్ల అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు సన్నద్ధం కావాలని తెలిపారు. సిద్ధరామయ్యను ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నది సీఎల్పీ అని ఆయన గుర్తుచేశారు. అయితే రాజన్న సిద్ధరామయ్య వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. అదే విధంగా హోంమంత్రి జి పరమేశ్వర గురించి కూడా ఆయన ప్రస్తావించారు. ముఖ్యమంత్రి పదవికి ఆయన్ను రెండో ఎంపికగా అని సూచించారు. నాయకత్వం గురించి మాట్లాడవద్దని హైకమాండ్ చెప్పిందని, అందుకే తాను దాని గురించి మాట్లాడనని రాజన్న అన్నారు. సిద్ధరామయ్య ఐదేళ్లు సీఎంగా ఉండాలన్నది తన వ్యక్తిగత కోరిక అని చెప్పారు. రాబోయే రెండు రోజుల్లో ఏఐసీసీ దీనిపై స్పష్టత ఇస్తుందని పేర్కొన్నారు. కర్ణాటకలో నాయకత్వ మార్పుపై జరుగుతున్న ప్రచారానికి ఇంకా తెరపడలేదు. సీఎం సీటు కోసం సిద్ధరామయ్య, శివకుమార్?ల మధ్య కోల్డ్‌వార్ కొనసాగుతుంది. ఈ సమస్యను పరిష్కరించే ఒదుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రంగంలోకి దిగారు. త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి.

# ఉత్తరాది వారికి ఇక్కడ ఓటు హక్కేంటి

**చెన్నై:** ఉత్తరాది వాసులకు రాష్ట్రంలో ఓటు హక్కు కల్పించరాదని డీఎండీకే ప్రధాన కార్యదర్శి ప్రేమలత డిమాండ్ చేశారు. 'ఉల్లం తేడి ఇల్లం నోడి' అనే పేరుతో డీఎండీకే ప్రధాన కార్యదర్శి ప్రేమలత రాష్ట్రవ్యాప్త ప్రచారం చేపట్టా రు. ఆ ప్రకారం, మంగళవారం రాత్రి నీలగిరి జిల్లా కున్నూర్‌కు చేరుకున్న ఆమెకు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి పడుగర్ వర్గానికి చెందిన



వారి నివాస ప్రాంతాల్లో పర్యటించిన ప్రేమలత, పడుగర్ మహిళలతో కలసి సంప్రదాయ నృత్యం చేశారు.ఈ సందర్భంగా ప్రేమలత మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉత్తరాది వాసులకు ఓటు హక్కు కల్పిస్తే, రాష్ట్ర ప్రజలు తిరుగుబాటు చేస్తారన్నారు. ఉత్తరాది రాష్ట్రాల వారు ఉపాధి కోసం రాష్ట్రానికి వస్తేందుకు అభ్యంతరం లేదని, కానీ వారి ఓటు హక్కు వారి రాష్ట్రంలోనే ఉండాలన్నారు. కడలూరులో జనవరి 9న కనివినీ ఎరుగని రీతిలో డీఎండీకే రాష్ట్ర మహానాడు నిర్వహించనున్నామన్నారు.'ప్రజల హక్కులు కాపాడే మహానాడు 2.0' పేరుతో నిర్వహించనున్న ఈ మహానాడులో, రాబోయే శాసనసభ ఎన్నికల్లో కూటమి ఏర్పాటుపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకుం టామన్నారు. రాష్ట్రంలోని 234 నియోజకవర్గాల్లో డీఎండీకే బలంగా ఉందని ప్రేమలత తెలిపారు.

# కాంగ్రెస్ ఎక్స్ ఖాతాలకు విదేశీ లింకులు- భారతీయులను ప్రభావితం చేసేందుకు విదేశీ ఇన్‌ఫ్లూయెన్సర్లు : బీజేపీ

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలపై బీజేపీ ఎంపీ సంబిత్ పాత్ర సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్‌తో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నేతల ఎక్స్ ఖాతాలను విదేశాల నుంచి నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. విదేశీ ఇన్‌ఫ్లూయెన్సర్ల ద్వారా భారత ప్రజలను ప్రభావితం చేయడానికి కాంగ్రెస్ యత్నిస్తోందని విమర్శించారు. గురువారం ఢిల్లీలో విలేకరుల సమావేశంలో సంబిత్ పాత్ర ఈ ఆరోపణలు చేశారు.రాహుల్ గాంధీ మనుషులకు భారత గడ్డతో ఎలాంటి కనెక్షన్ లేదని, వాళ్లంతా బంగ్లాదేశ్, పాకిస్తాన్, ఆగ్నేయ ఆసియా, పశ్చిమ ఆసియా, ఐరోపా, అమెరికాలో కూర్చొని ఎక్స్ పోస్ట్‌ల ద్వారా భారత ప్రజలను ప్రభావితం చేసేందుకు యత్నిస్తున్నారని మండి పడ్డారు. ప్రత్యేకించి ఓట్ల చోరీ, ఆపరేషన్ సిందూర్ వంటి కీలక అంశాలపై ఆయా దేశాల నుంచి ట్వీట్‌లు చేస్తున్నారని ఆయన చెప్పారు. ఇటువంటి సున్నిత అంశాలపై భారత ప్రజల ఖాతాలో చనా చైభరిని మార్చాలని పన్నాగం దీని వెనుక దాగి ఉంద



న్నారు. 2014లో నరేంద్రమోదీ ప్రధానమంత్రి అయిన నాటి నుంచి కాంగ్రెస్ పార్టీ ఇదే విధంగా తతంగాన్ని నడిపిస్తో ందన్నారు. చివరకు రాహుల్ గాంధీ సైతం విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడల్లా భారత్ వ్యతిరేక విమర్శలు చేస్తున్నారని సంబిత్ పాత్ర పేర్కొన్నారు.ఒక పక్కా ప్రణాళిక ప్రకారమే విదేశాల నుంచి రాహుల్ గాంధీకి ఈ పని దొరుకుతోంద న్నారు. బీజేపీ అధికారిక ఎక్స్ ఖాతా ఇండియా లోకేషన్‌ను చూపిస్తుంటే, కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేడా ఎక్స్ ఖాతా అమెరికా లోకేషన్‌ను చూపిస్తోందని తెలిపా రు. మహారాష్ట్ర కాంగ్రెస్ ఎక్స్ ఖాతా ఐర్లాండ్ లోకేషన్‌ను చూపించేదని, దాన్ని ఇటీవలే ఇండియా లోకేషన్‌కు మార్చారని ఆయన చెప్పారు. హిమాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ ఎక్స్ ఖాతా థాయ్‌లాండ్ లోకేషన్‌ను చూపిస్తోందని సంబిత్ పాత్ర పేర్కొన్నారు.

# ఢిల్లీ కాలుష్యంపై సీజేఐ సూర్యకాంత్ ఆందోళన

**ఢిల్లీ, నవంబరు27 :** ఢిల్లీ కాలుష్యం పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో అత్యంత ప్రమాద కరమైన పరిస్థితులు ఉన్నాయని వ్యాఖ్యా నించారు. వెంటనే స్వచ్ఛమైన గాలి వచ్చేలా తాము ఏం ఆదేశించగలమని ప్రశ్నించారు. ఈ సమస్యను పరిష్కరిం చేందుకు న్యాయస్థానాలు ఎలాంటి అద్భుతాలు చేయలేవని అభిప్రాయ పడ్డారు. ఢిల్లీ కాలుష్యంపై అత్యవసరం గా కేసు విచారణ జరపాలని పిటిషనర్



తరఫు న్యాయవాది కోరారు. ఈ క్రమంలో ఢిల్లీ కాలుష్యంపై జస్టిస్ సూర్యకాంత్ స్పందించారు.ఢిల్లీ కాలుష్య సమస్య ఏంటనేది అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. ఏ ఒక్క కారణంతో ఈ పరిస్థితి రాలేదని పేర్కొన్నారు. పొగమంచుకు కారణమవుతున్న అంశాలను సమగ్రంగా అంచనా వేయ గలిగేది సైంటిస్టులు మాత్రమేనని తెలిపారు. ఢిల్లీ ప్రభుత్వం ఏయే కమిటీలను ఏర్పాటు చేసింది, ప్రతి ప్రాంతంలో ఏ పరిష్కారాలు సాధ్యమో స్టడీ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఢిల్లీ కాలుష్యం నివారణ కోసం దీర్ఘకాలిక పరిష్కారం అవసరమని తెలిపారు. ఈ కాలుష్యం ప్రతి సంవత్సరం దీపావళి సమయంలో తెరపైకి వస్తుందని గుర్తుచేశారు. చలికాలం ముగిసిన తర్వాత కాలుష్యం మళ్లీ మాయమవుతుందని వివరించారు. ఢిల్లీలోని వాయు కాలుష్యం నేపథ్యంలో బయటకు వెళ్లడం, వాకింగ్ చేయడం మానేశానని తెలిపారు. వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టులో వచ్చే సోమవారం విచారణ జరుగుతుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు.

# ఇండియా కూటమిలో భారీ చీలిక విపక్ష ఎమ్మెల్యేలపై నీతీశ్ కన్ను

**బిహార్ :** విపక్ష ఇండియా (మహాగఠ్‌బంధన్) కూటమిలో భారీ చీలిక ఏర్పడబోతోందనే కోణంలో ఇప్పుడు వాడివేడి చర్చలు జరుగుతున్నాయి. కొన్ని విపక్ష పార్టీలు లేదా కొందరు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు అధికార ఎన్‌డీఏ కూటమిలో చేరేందుకు రెడీ అవుతు న్నారనే ప్రచారం జరుగుతోంది. ఆ ఆలోచన ఉన్న వారిని ఆకర్షించే స్కెచ్‌ను సీఎం నీతీశ్ రెడీ చేస్తున్నారనే టాక్ వినిపిస్తో ంది. అటువంటి వారి కోసమే 9 మంత్రి పదవులను భర్తీ చేయ కుండా వదిలేశారనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఈనే పథ్యంలో మహా కూటమిలోని ఇండియన్ ఇంక్లూజివ్ పార్టీ(ఐఐపీ) అధినేత, ఎమ్మెల్యే ఐపీ గుప్తాతో ఈటీవీ భారత్ మాట్లా డింది. తమ డిమాండ్లను నీతీశ్ అంగీకరిస్తే, ఎన్‌డీఏతో కలిసి నడిచేందుకు రెడీ అని ఆయన స్పష్టం చేశారు. ఐపీ గుప్తా చేసిన సంచలన వ్యాఖ్యలు, ఈ వ్యవహారంపై రాజకీయ పరిశీలకుల విశ్లేషణతో కథనమిది.భర్తీ చేయని 9 మంత్రి పదవులు అందుకోసమేనా!బిహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలు ఉన్నాయి. వీటిలో 202 స్థానాలను అధికార ఎన్‌డీఏ కూటమి గెల్చుకుంది. 89 సీట్లతో అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది.



సీఎం నీతీశ్‌కు చెందిన జేడీయూ 85 సీట్లతో రెండో అతిపెద్ద పార్టీగా నిలిచింది. బిహార్ రాష్ట్ర ప్రభుత్వంలో సీఎంను కలుపుకొని గరిష్ఠంగా 36 మంది మంత్రులు ఉండొచ్చు. కానీ ఇప్పటివరకు 26 మందినే మంత్రులుగా నియమించారు. సీఎంను కలుపుకుంటే ఈ సంఖ్య 27కు చేరింది. అంటే మరో 9 మందిని మంత్రులుగా చేయొచ్చు. ఖాళీగా ఉన్న ఈ మంత్రి పదవుల్లో 6 జేడీయూ కోటాకు చెందినవే కావడం గమనార్హం. సీఎం నీతీశ్ వ్యూహాత్మకంగానే ఈ మంత్రి పదవులను భర్తీ చేయకుండా వదిలేశారని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తు న్నారు.భవిష్యత్తులో విపక్ష పార్టీల ఎమ్మెల్యేలను జేడీయూలోకి చేర్చుకొని వారికి మంత్రి పదవులను కట్టబెట్టే అవకాశాలు ఉంటాయని అంచనా వేస్తున్నారు. గతంలోనూ సీఎం నీతీశ్ ఇలా చేశారని గుర్తు చేస్తున్నారు. 2020 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత బీఎస్పీ ఏకైక ఎమ్మెల్యే జామా ఖాన్, ఎల్‌జేపీ ఏకైక ఎమ్మెల్యేలను జేడీయూలో నీతీశ్ చేర్చుకున్నారు. ఆనాడు జామా ఖాన్‌కు మంత్రి పదవి ఇచ్చారు. 2024లో రాష్ట్ర ప్రభుత్వం విశ్వాస పరీక్షలో నెగ్గాల్సిన అవసరం వచ్చినప్పుడు, ఆర్జేడీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను జేడీయూలో చేర్చుకున్న ట్రాక్ రికార్డు కూడా నీతీశ్‌కు ఉందని రాజకీయ పరిశీలకులు ప్రియరంజన్ భారతి చెప్పారు. ఒకవేళ ఈసారి విపక్ష పార్టీల ఎమ్మెల్యేలను జేడీయూలోకి చేర్చుకునే అవకాశం లభించకుంటే, అలాంటి వారు చీలికవర్గంగా ఏర్పడేలా నీతీశ్ ప్రోత్సహించే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.

# ఢిల్లీలో ఎన్ కౌంటర్ హిమాన్షు భావు ముఠా సభ్యుడి అరెస్ట్



**ఢిల్లీ, నవంబర్ 27:** గురువారం నగరంలోని ద్వారకలో కాల్పుల ఘటన చోటుచేసుకుంది. ఢిల్లీలో యాంటీ నార్కోటిక్స్ సెల్ కు, హిమాన్షు భావు గ్యాంగ్ కు చెందిన అంకిత్‌కు మధ్య కాల్పులు జర్గా... అతని కుడి కాలుకు బులెట్ తగిలింది. ఈ ఎన్ కౌంటర్‌తర్వాత అంకిత్ ను నర్సుడిని యాంటీ-నార్కోటిక్స్ సెల్ అధికారులు అరెస్ట్ చేశారు. గత నెల చివర్లో రోహిత్ లాంబాపై నలుగురు వ్యక్తులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టగా... హిమాన్షు భావు గ్యాంగ్‌సభ్యులతో ప్రమేయం ఉన్నట్లు తేలింది. ఇప్పటికే నలుగురు నిందితులను అరెస్ట్ చేయగా, ఇద్దరు ప్రధాన షూటర్లు పరారీలో ఉన్నారు. పోలీసులు వారి కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.పరారీలో ఉన్న నిందితులను అంకిత్, దీపక్ లుగా పోలీసులు గుర్తించారు. ఈ ఇద్దరు నిందితులపై ఢిల్లీ పోలీసులు రూ. 25 వేలురివార్డు ప్రకటించారు. గురువారం నజాఫ్‌గఢ్‌లోని సాయిబాబా మందిర్ సమీపంలోకి నిందితుల్లో ఒకరైన అంకిత్ వస్తున్నట్లు ద్వారకలోని యాంటీ నార్కోటిక్స్ సెల్ బృందానికి సమాచారం అందింది.%అగురువారం ఉదయం 8:00 గంటల సమయంలో అంకిత్ బైక్ పై వస్తుండగా పోలీసులు పట్టుకోవడానికి ప్రయత్నించారు. అతను తప్పించుకోవడానికి ప్రయత్నించి పోలీసులపైకి మూడు రౌండ్ల కాల్పులు జరిపాడు. ఒక బుల్లెట్ ఓ పోలీసు కానిస్టేబుల్ బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌ను తాకింది. ఆత్మ రక్షణ కోసం పోలీసులు నిందితుడిపై మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో అతడి కాలికి గాయమైంది. ఆ తర్వాత నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.

# చొరబాటుదారులకు ఆధార్ ఉంటే ఓటు హక్కు ఇచ్చేయాలా

ఆధార్ కార్డును పౌరసత్వానికి ప్రామాణికం కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. చొరబాటుదారులు ఆధార్ కార్డులు సంపా దించ డంపై ఆందోళన వ్యక్తంచేసింది. పౌరులు కానివారు ఆధార్ కలిగిఉంటే,వారికి ఓటు హక్కు కూడా ఇచ్చేయాలా అంటూ ప్రశ్నించింది. అనేక రాష్ట్రాల్లో భారత ఎన్నికల సంఘం చేపట్టి సర్‌ను సవాలు చేస్తూ పిటిషన్లు దాఖలు అయ్యాయి. దీనిపై బుధ వారం విచారణను చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీతో కూడి ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది.తమిళనాడు, కేరళ, బంగాల్‌లో సర్ కసరత్తుపై ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చి ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. 'ఆధా ర్ అనేది సంక్షేమ పథకాలను పొందేందుకు రూపొందించిన చట్టబద్ధ పత్రం మాత్రమే. ఒక వ్యక్తికి రేషన్ ఇవ్వడం కోసం ఆధార్‌ను మంజారు చేసినందుకు, వాళ్లన్ని తప్పనిసరిగా ఓటరుగా చేయాలా పక్క దేశానికి చెందిన ఓ వ్యక్తి ఇక్కడ కార్మికుడిగా పనిచేస్తే, అతడికి కూడా ఓటు హక్కు ఇవ్వాలా ఓటరు నమోదు ఫారం-6లో పేర్కొన్న వివరాలు సరైనవో, కావో నిర్ధరించుకునే



అధికారం ఈసీకి ఉంది' అని ధర్మాసనం పేర్కొంది.కొంతమంది పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. సర్ ప్రక్రియ సాధారణ పౌరులపై రాజ్యాంగ విరుద్ధమైన భారాన్ని మోపుతుందని చెప్పారు. వారిలో అనేకమంది నిరక్షరాస్యులు ఉన్నారని పేర్కొన్నారు. ఈ మొత్తం ప్రక్రియ ప్రజాస్వామ్యాన్ని ప్రభావితం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక, తమిళనాడు, కేరళ, బంగాల్‌లో సర్ నిర్వహించడాన్ని ప్రత్యేకంగా సవాల్ చేసిన పిటిషన్ల విచారణకు సుప్రీం షెడ్యూల్ చేసింది. డిసెంబరు 1లోపు వీటిపై స్పందన తెలియజేయాలని ఈసీని కోరింది.మరోవైపు, ఢిల్లీలో వాతావరణ కాలుష్యం అధికంగా ఉన్నందున వర్చువల్ విధానంలో విచారణలను చేపట్టే యోచనలో సుప్రీంకోర్టు ఉంది. తమిళ నాడు, కేరళ, పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను నిర్వహించాలన్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై బుధవారం విచారణ సందర్భంగా ఎన్నికల సంఘం తరఫు సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ తాను అనారోగ్యానికి గురైన విషయాన్ని వెల్లడించారు. వర్చువల్ విధానంలో విచారణకు హాజరయ్యేందుకు అనుమతించాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌కు విజ్ఞప్తి చేశారు. ఉదయపు నడకకు వెళ్లినప్పుడు తీవ్ర కాలుష్యం కారణంగా తాను కూడా అస్వస్థతకు గురయ్యానని సీజేఐ వెల్లడించారు. అరవై ఏళ్లకు పైబడిన న్యాయవాదులు వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతించే ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. బార్ అసోసియేషన్ అభిప్రాయాలను తెలుసుకున్న తర్వాత నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

# హాంకాంగ్‌లో ఏడు భవనాలకు మంటలు


**హాంకాంగ్:** థాయ్‌పో జిల్లాలోని ఏడు 35 అంతస్తుల నివాస భవనాల్లో ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఏడు భవనాలకు మంటలు అంటుకొని 44 మంది మరణించారు. మరో 250 మందికిపైగా గల్లంతయ్యారు. మృతుల్లో ఒక అగ్నిమాపక సిబ్బంది కూడా ఉన్నారు. చైనా నగరం షెన్‌జెన్‌కు సరిహద్దుగా ఉన్న హాంకాంగ్ శివార ప్రాంతమైన థాయ్ పో‌లో బుధవారం



ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. మధ్యాహ్నా సమయంలో ఒక భవనంలో మంటలు చెలరేగాయి. సాయంత్రం వరకు ఏడు భవనాలకు అంటుకున్నాయి. ఓ భవనం సమీపంలో ఉన్న టవర్లను సైతం చుట్టుముట్టాయి. ఈ ప్రమాదం తర్వాత 900 మంది ప్రజలను ఖాళీ చేయించారు. వందలాది మందిని తాత్కాలిక శిబిరాలకు తరలించారు. ఈ కేసులో నిర్మాణ సంస్థకు చెందిన ఇద్దరు డైరెక్టర్లు, ఓ కన్సల్టెంట్‌ను అరెస్ట్ చేసినట్లు గురువారం తెల్లవారు జామున అధికారులు ప్రకటించారు. అపార్ట్‌మెంట్ కిటికీలపై మండే గుణమున్న పాలీస్టైరిన్ బోర్డులను ఏర్పాటు చేసినట్లుగా పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.

# ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ భారీగా ఆయుధాల కొనుగోలు

**పాకిస్తాన్ :** ఆపరేషన్ సిందూర్‌లో భారత్ శక్తి సామర్థ్యాలను చూసి పాకిస్తాన్ ఉక్కిరిబిక్కిరి అయింది. ఏం చేయాలో తెలియక కాళ్లబేరానికి వచ్చింది. పాకిస్తాన్ నుంచి వచ్చే డ్రోన్‌లను భారత్ సమర్థవంతంగా నేలకూల్చడంతో మన రక్షణ వ్యవస్థ సామర్థ్యం ఏంటో తెలుసుకుంది. అయితే ఆపరేషన్ సిందూర్ తర్వాత తన సైనిక సామర్థ్యాలను పెంచుకునే పనిలో పాకిస్తాన్ నిమగ్నమైంది. ప్రపంచవ్యాప్తంగా ఆయుధాలు, పేలుడు సామాగ్రి కొనుగోలు చేస్తోంది. అయితే అది ఆందోళనకరమైన విషయమని భారత నేవీ ఉన్నతాధికారి వ్యాఖ్యానించారు. పెరుగుతున్న చైనా దృఢత్వం నేపథ్యంలో శత్రుత సవాలుగా మిగిలిపోయిందని అన్నారు.ముంబయిలో బ్రహ్మ రీసెర్చ్ ఫౌండేషన్ నిర్వహించిన భద్రతా సమావేశంలో వెస్ట్రన్ నావల్ కమాండ్‌కు నాయకత్వం వహిస్తున్న వైస్ అడ్మిరల్ కె.స్వామినాథన్ కీలక వ్యాఖ్యలు




చేశారు. "చైనా నేవీ ఇప్పటికే ప్రపంచంలోనే అతిపెద్ద దళంగా మారింది. గత దశాబ్దంలో భారత నేవీ పరిమాణానికి సమానమైన 'నౌకాదళాన్ని' జోడించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా విస్తరిస్తోంది" అని పేర్కొన్నారు. "ఐదో, ఆరో తరం యుద్ధ విమానాల ప్రదర్శనతో పాటు చైనా నేవీ మూడో విమాన వాహక నౌక 'ఫుజియాన్'ను ప్రారంభించింది. ఇది కమ్యూనిస్ట్ దేశం ప్రపంచ వ్యూహాత్మక సిగ్నలింగ్‌లో భాగం. చైనా, హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఐదు నుంచి ఎనిమిది నౌకలను ఏర్పాటు చేస్తుంది. ఇది కొంచెం ఆందోళనకరంగా ఉంది" అని స్వామినాథన్ అభిప్రాయపడ్డారు.చైనా దళంలో యుద్ధనౌకలు, పరిశోధన నౌకలు, ఉపగ్రహ ట్రాకింగ్ నౌకలు, ఫిషింగ్ ట్రాలర్లు ఉన్నాయని తెలిపారు. "దక్షిణ చైనా సముద్రంలో మాత్రమే కాకుండా హిందూ మహాసముద్ర ప్రాంతంలో కూడా మరింత దృఢంగా బలపడుతోంది. అందువల్ల, చైనా శత్రుత్వ సవాలుగా కొనసాగుతుంది" అని ఆయన జోడించారు. ఆ తర్వాత తన పొరుగు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను పూర్తిగా విస్మరించి పాకిస్తాన్ తనను తాను ఆయుధ దేశంగా మార్చుకుంటున్నట్లు స్వామినాథన్ వ్యాఖ్యానించారు.

# భారత్‌లో 2030 కామన్వెల్త్ గేమ్స్




గ్లాస్గో : భారత్ మరో మెగా క్రీడాటోర్నీకి వేదిక కాబోతున్నది. సరిగ్గా రెండు దశాబ్దాల తర్వాత ప్రతిష్టాత్మక కామన్వెల్త్ గేమ్స్ నిర్వహణ ఆతిథ్య హక్కులను భారత్ సొంతం చేసుకుంది. అహ్మదాబాద్ వేదికగా 2030 ఈ పోటీలు జరగనున్నాయి. గత నెలలోనే అహ్మదాబాద్ నగరం ప్రాథమికంగా ఎంపిక కాగా బుధవారం ఇక్కడ జరిగిన కామన్వెల్త్ స్పోర్ట్స్ జనరల్ అసెంబ్లీలో కీలక నిర్ణయం తీసుకున్నారు. అహ్మదాబాద్‌ను శతాబ్ది కామన్వెల్త్ గేమ్స్ ఆతిథ్య వేదికగా ప్రకటిస్తూ అధికారికంగా ప్రకటించారు. జనరల్ అసెంబ్లీలో 74 మంది సభ్యులు భారత బిడ్డింగ్‌కు ఆమోదముద్ర వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో 2010(ఢిల్లీ) తర్వాత భారత్ మరోమారు ఈ టోర్నీకి వేదిక కాబోతున్నది. కామన్వెల్త్ స్పోర్ట్స్ ఎవల్యూషన్ కమిటీ పరిశీలన అనంతరం ఎగ్జిక్యూటివ్ బోర్డు ఈ మేరకు ఆతిథ్య హక్కులు అహ్మదాబాద్‌కు కేటాయిస్తున్నట్లు ప్రకటించింది.దీనిపై కామన్వెల్త్ స్పోర్ట్ అధ్యక్షుడు డాక్టర్ డొనాల్డ్ రూక్రె స్పందిస్తూ 'భారత్‌లో భారీ సంఖ్యలో ఉన్న యువతకు, ఘనమైన చరిత్రకు, క్రీడల పట్ల వారికున్న అంకితభావానికి గుర్తుగా తదుపరి వందేండ్ల కామన్వెల్త్ గేమ్స్‌ను అహ్మదాబాద్‌లో జరిపేందుకు నిర్ణయం తీసుకున్నాం' అని పేర్కొన్నారు. 2030లో కామన్వెల్త్‌గేమ్స్ ఆతిథ్య హక్కులు దక్కించుకోవడం ద్వారా 2036 ఒలింపిక్స్ క్రీడల రేసులో నిలిచేందుకు భారత్‌కు మంచి అవకాశం లభించిందని పలువురు క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు. కామన్వెల్త్‌తో పాటు 2036లో ఒలింపిక్స్ నిర్వహణకు అహ్మదాబాద్ ముందు వరుసలో ఉండటం ఖాయంగా కనిపిస్తుందని అన్నారు. ఇదిలా ఉంటే వాస్తవానికి అహ్మదాబాద్‌తో పాటు నైజీరియాకు చెందిన అబుజా నగరం కూడా 2030 కామెన్వెల్త్ గేమ్స్ కోసం పోటీపడింది. అయితే కామన్వెల్త్ గేమ్స్ కమిటీ భారత్ వైపు మొగ్గుచూపుతూ అబుజాకు 2034 హక్కులు కేటాయించింది.భారత్‌కు గర్వకారణం : ఐవోఐ చీఫ్ ఉష'కామన్వెల్త్ స్పోర్ట్ భారత్‌పై చూపించిన నమ్మకానికి చాలా గర్వంగా ఉంది. 2030లో జరిగేవి వందేండ్ల కామన్వెల్త్ మూమెంట్ మాత్రమే కాదు దేశంలో మరో శతాబ్దానికి సరిపడ క్రీడా పునాది పడనుంది. కామన్వెల్త్ గేమ్స్ ద్వారా వివిధ దేశాల అథ్లెట్లు, వారి సంస్కృతి అంతా స్నేహపూర్వక వాతావరణంలో ఒక చోటుకు చేరనుంది.2030లో 15 నుంచి 17 క్రీడలు!అహ్మదాబాద్ వేదికగా 2030లో జరిగే కామన్వెల్త్ గేమ్స్‌లో 15 నుంచి 17 క్రీడాంశాలకు చోటు దక్కే అవకాశముంది. దీనికి సంబంధించి వచ్చే నెల నుంచే మెగాటోర్నీలో ఏ క్రీడలను చేర్చాలన్న దానిపై ప్రక్రియ మొదలుకానున్నట్లు తెలిసింది.

వచ్చే ఏడాది గ్లాస్గోలో జరిగే కామన్వెల్త్‌లో కేవలం 10 క్రీడలకు పరిమితం కాగా, ఇందులో షూటింగ్, ఆర్చరీ, హాకీ, బ్యాడ్మింటన్ లాంటి వాటిని కూడా పక్కకు తప్పించారు. అయితే ఆతిథ్య హోదాలో భారత్‌కు రెండు కొత్త క్రీడాంశాలను చేర్చే అవకాశం లభిస్తుంది. ఇప్పుడిప్పుడే అంతర్జాతీయ దృష్టిని ఆకర్షిస్తున్న గ్రామీణ క్రీడలైన కబడ్డీ, ఖోఖోకు కామన్వెల్త్‌లో చోటు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనికి తోడు భారత్‌కు మెరుగైన పతక అవకాశాలు ఉన్న ఆర్చరీ, బ్యాడ్మింటన్, షూటింగ్, రెజ్లింగ్ జాబితాలో చేర్చనున్నారు. ఇవే కాకుండా 3%శ% 3 బాస్కెట్‌బాల్, 3%శ%3 వీల్‌చైర్ బాస్కెట్‌బాల్, బీచ్ వాలీబాల్, టీ20 క్రికెట్, సైక్లింగ్, డైవింగ్, హాకీ, జూడో, రిథమిక్ జిమ్నాస్టిక్స్, రగ్బీ సెవన్స్, స్క్వాష్, ట్రయథ్లాన్ ఉండనున్నాయి.మెగాటోర్నీలకు వేదికగా : ఇటీవల కాలంలో అహ్మదాబాద్ ప్రతిష్టాత్మక క్రీడాటోర్నీలకు వేదికగా మారుతున్నది. ఈ మధ్య కామన్వెల్త్ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ తోపాటు ఏషియన్ అక్వాటిక్ చాంపియన్‌షిప్, ఏఎఫ్‌సీ అండర్-17 ఏషియన్ కప్ 2026 క్వాలిఫయర్స్ జరిగాయి. వీటికి కొనసాగింపుగా వచ్చే ఏడాది ఏషియన్ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్, ఆసియా పారా ఆర్చరీ కప్, 2029లో వరల్డ్ పోలీస్, ఫైర్ గేమ్స్‌కు అహ్మదాబాద్ ఆతిథ్యమివ్వనుంది. ఇదిలా ఉంటే నగరంలోని సర్దార్ వల్లభాయ్‌పటేల్ స్పోర్ట్స్ ఎన్‌క్లేవ్‌ను ప్రధాన క్రీడా కేంద్రంగా మలిచేందుకు నిర్వాహకులు ప్రణాళికలు చేస్తున్నారు. ప్రస్తుతం లక్ష్య సీటింగ్ సామర్థ్యంతో క్రికెట్ స్టేడియం ఉండగా, అక్వాటిక్ సెంటర్, ఫుట్‌బాల్ స్టేడియం నిర్మించారు. కామన్వెల్త్ గేమ్స్ కోసం మూడు వేల మంది అథ్లెట్లకు సరిపోయే విధంగా గేమ్స్ విలేజ్‌ను రూపొందించనున్నారు.

# కోచ్ పదవికి గంభీర్ గుడ్ బై




సౌతాఫ్రికాతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత క్రికెట్ జట్టు 0-2 తేడాతో ఘోర పరాజయం పాలైన తర్వాత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ భవితవ్యంపై పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. గంభీర్ స్థానంలో మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ రెడ్ బాల్ కోచ్‌గా రావచ్చని ఊహాగానాలు వినిపించాయి. అయితే ఈ ఊహాగానాలను బీసీసీఐ వర్గాలు కొట్టిపారేశాయి. గౌతమ్ గంభీర్‌ను కోచ్ పదవి నుంచి తొలగించే ఉద్దేశం లేదని, ఆయనపై పూర్తి నమ్మకం ఉందని తెలిపాయి.గంభీర్‌పై బీసీసీఐ నమ్మకం ఏడాది కంటే తక్కువ వ్యవధిలో భారత్ రెండోసారి స్వదేశంలో టెస్ట్ సిరీస్‌ను కోల్పోయినప్పటికీ బీసీసీఐ గంభీర్‌కు మద్దతుగా నిలిచింది. "ప్రస్తుతానికి గౌతమ్ గంభీర్ స్థానంలో మేము ఎవరినీ నియమించడం లేదు. అతను జట్టును పునర్నిర్మిస్తున్నాడు. అతని ఒప్పందం 2027 ప్రపంచ కప్ వరకు కొనసాగుతుంది" అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. టీమ్ ట్రాన్స్‌ఫర్మేషన్ దశలో ఉన్నందున, గంభీర్‌కు పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశాయి. దక్షిణాఫ్రికా వైట్-బాల్ సిరీస్ ముగింపులో టీమ్ మేనేజ్‌మెంట్-సెలెక్టర్ల మధ్య సమావేశం ఉంటుందని, టెస్ట్ జట్టు ప్రదర్శనను మెరుగుపరచడానికి గంభీర్‌ను ఆయన వ్యూహాల గురించి అడుగుతారని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.గంభీర్‌కు సునీల్ గవాస్కర్ మద్దతు భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ కూడా గౌతమ్ గంభీర్‌కు గట్టి మద్దతుగా నిలిచారు. కోచ్‌ను లక్ష్యంగా చేసుకోవడం సరికాదని ఆయన విమర్శించారు. గవాస్కర్ మాట్లాడుతూ.. "గంభీర్ ఒక కోచ్. కోచ్ జట్టును సిద్ధం చేయగలడు. కానీ ఆటగాళ్లు మైదానంలో ఆడాలి. ఇప్పుడు అతన్ని జవాబుదారీగా ఉంచాలని అడుగుతున్న వారికి నా ప్రశ్న ఏమిటంటే.. అతని నాయకత్వంలో ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ గెలిచినప్పుడు ఏం చేశారు" అని ప్రశ్నించారు. జట్టు బాగా రాణించనప్పుడు మాత్రమే కోచ్‌ను అనడం కరెక్ట్ కాదని గవాస్కర్ గట్టిగా సమాధానం ఇచ్చారు.

# గంభీర్ జట్టు నుంచి గెంటేశాడు.. కట్ చేస్తే 99 బంతుల్లో అన్‌లక్కీ ప్లేయర్ అరాచకం




వన్డే జట్టులో చోటు దక్కించుకోలేకపోయిన టీమిండియా స్టార్ బ్యాటర్ సంజూ శాంసన్.. ఇటీవల ప్రారంభమైన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అద్భుతమైన అర్ధ సెంచరీతో అదరగొట్టాడు. తన సహచర బ్యాటర్ రోహన్ కున్నుమ్మల్‌తో కలిసి కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. వివరాల్లోకి వెళ్తే.. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో భారత స్టార్ బ్యాటర్ సంజూ శాంసన్, అతడి సహచర ఆటగాడు రోహన్ కున్నుమ్మల్ ఒడిశా బౌలర్లను చిత్తు చేశారు. ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్లు 16.3 ఓవర్లలో 177 పరుగులు చేసి, తమ జట్టుకు 10 వికెట్ల విజయాన్ని అందించారు. లక్నోలో జరిగిన ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఒడిశా జట్టు 20 ఓవర్లలో 176 పరుగులు చేసింది. ఇక 177 పరుగుల టార్గెట్ ఛేధనలో బరిలోకి దిగిన కేరళకు.. ఓపెనర్లు మంచి శుభారంభాన్ని అందించారు. సంజూ శాంసన్ అజేయంగా 51 పరుగులు చేయగా, అతని సహచర ఆటగాడు రోహన్ కున్నుమ్మల్ కేవలం 60 బంతుల్లో 121 పరుగులు సాధించాడు. ఈ తరుణంలో ఇద్దరూ కలిసి 16 ఫోర్లు, 11 సిక్సర్లు బాదేశారు. కేరళ జట్టు కేవలం 99 బంతుల్లోనే మ్యాచ్ గెలవడం గమనార్హం.వన్డేల నుంచి శాంసన్ అవుట్.మరో రెండు రోజుల్లో దక్షిణాఫ్రికాతో ప్రారంభమయ్యే వన్డే సిరీస్‌కు సంజూ శాంసన్‌ను పక్కనపెట్టింది బీసీసీఐ. అలాగే టీ20 సిరీస్‌కు కూడా శాంసన్‌ను పక్కనపెట్టి.. మెయిన్ వికెట్ కీపర్‌గా జితేష్ శర్మను తీసుకుంటారని టాక్ నడుస్తోంది. అటు వన్డేలు, ఇటు టీ20ల్లో చెప్పుకోదగ్గ ప్రదర్శనలు ఇచ్చి.. తన సత్తా నిరూపించుకుంటున్నప్పటికీ.. సంజూ శాంసన్‌ను పక్కనపెడుతోంది బీసీసీఐ. అయితే డొమెస్టిక్ క్రికెట్‌లో మళ్లీ తన సత్తా చాటుతున్నాడు శాంసన్

# మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్ అవ్వండి



మ్యూచువల్ ఫండ్ సెక్టార్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. మన దేశంలో 45కి పైగా మ్యూచువల్ ఫండ్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు ఉన్నాయి. దాదాపు 3,000 ఫండ్ పథకాలు ఉన్నాయి. వీటిలో – అసెట్ అండర్ మేనేజ్‌మెంట్) పెట్టుబడి పెట్టిన మొత్తం ఆస్తులు దాదాపు రూ.80 లక్షల కోట్లు. ఈ పరిశ్రమ చాలా వేగంగా అభివృద్ధి చెందుతోంది. షేర్లలో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి మ్యూచువల్ ఫండ్స్ ఒక సులభమైన మార్గం.మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్‌గా. మన దేశంలో ఒకటిన్నర లక్షలకు పైగా మ్యూచువల్ ఫండ్ పంపిణీదారులు ఉన్నారు. 3,000 మందిలో ఎవరు ఏ మ్యూచువల్ ఫండ్లకు సరిపోతారో చెప్పడానికి నిపుణుల అవసరం ఉంది. తగిన శిక్షణ పొందిన వ్యక్తులకు డిమాండ్ ఉంది. అదేవిధంగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్స్ () వివిధ శిక్షణలను అందిస్తుంది. ఇది మ్యూచువల్ ఫండ్ పంపిణీదారులుగా మారాలనుకునే వారికి శిక్షణా కార్యక్రమాలను కూడా అందిస్తుంది. మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్లకుఅనే ??పరీక్ష ఉంటుంది. మీరు కేవలం రూ.1,500 ఫీజ్‌తో వెబ్‌సైట్‌లో ఎగ్జామ్ కోసం నమోదు చేసుకోవచ్చు. కోర్సు మెటీరియల్ అదే వెబ్‌సైట్‌లో ఉచితంగా లభిస్తుంది. మీరు దానిని చదివి షెడ్యూల్ చేసిన రోజున పరీక్ష రాయాలి.100 ప్రశ్నలు మల్టీపల్ ఛాయిస్ రూపంలో ఇస్తారు. సమయం 2 గంటలు. ఉత్తీర్ణత కోసం కనీసం 50 మార్కులు సాధించాలి. మీరు ఉత్తీర్ణులైతే మీకు సర్టిఫికేట్ లభిస్తుంది. ఇది 3 సంవత్సరాలు చెల్లుతుంది. ఆ తర్వాత మీరు మళ్ళీ పరీక్ష రాసి కొత్త సర్టిఫికేట్ పొందడానికి దానిలో ఉత్తీర్ణులవ్వాలి. సర్టిఫికేట్ పొందిన తర్వాత మ్యూచువల్ ఫండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా రిజిస్ట్రేషన్ నంబర్) కోసం దరఖాస్తు చేసుకోవాలి. అవసరమైన పత్రాలు సర్టిఫికేట్, పాన్, ఆధార్, క్యాన్సిల్ చేసిన చెక్కు. పొందడానికి రూ.3,000 ఖర్చవుతుంది. ఇది కూడా 3 సంవత్సరాలు చెల్లుతుంది. 3 సంవత్సరాల తర్వాత, మీరు కొత్త సర్టిఫికేట్ తీసుకొని మళ్ళీ కోసం దరఖాస్తు చేసుకోవాలి.మ్యూచువల్ ఫండ్ కంపెనీలతో నుండనంబర్ పొందిన తర్వాత మీరు ఏదైనా మ్యూచువల్ ఫండ్ నమోదు చేసుకోవచ్చు. దీని ద్వారా మీరు మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్ కావచ్చు. ఆల ఫండ్ స్కీమ్‌లను అమ్మడం ద్వారా మీరు ఆదాయాన్ని సంపాదించవచ్చు. ఒకటి కంటే ఎక్కువలతో రిజిస్ట్రన్ట్‌గా మారే అవకాశం ఉంది.ఆదాయం ఎలా..? ఏజెంట్ల మాదిరిగానే మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్లు కూడా వివిధ కమీషన్ల ద్వారా ఆదాయాన్ని సంపాదించే అవకాశం ఉంది. మ్యూచువల్ ఫండ్ కంపెనీలు తమ ఫండ్ పథకాలకు కస్టమర్ల నుండి కొంత రుసుమును వసూలు చేస్తాయి. ఈ రుసుములో కొంత భాగాన్ని పంపిణీదారునికి చెల్లిస్తారు. మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్లు ట్రైల్ కమీషన్ల నుండి అత్యధిక ఆదాయాన్ని సంపాదిస్తారు. వారు సాధారణంగా 0.10 శాతం నుండి 1.20 శాతం వరకు ట్రైల్ కమీషన్లను సంపాదిస్తారు.ట్రైల్ కమిషన్ అంటే డిస్ట్రిబ్యూటర్ ద్వారా ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టే కస్టమర్ చేసే ప్రతి చెల్లింపుపై డిస్ట్రిబ్యూటర్‌కు చెల్లించే కమిషన్. ఈ కమిషన్ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో అత్యధికం. అదనంగా కొత్త పెట్టుబడి పెట్టినప్పుడు, ఆ పెట్టుబడికి పంపిణీదారునికి కొంత కమిషన్ ఇస్తారు. మొత్తంమీద పెట్టుబడిదారుడు క్రమం తప్పకుండా పెట్టుబడి పెట్టడం కొనసాగించినంత వరకు, పంపిణీదారుడు ట్రైల్ కమిషన్‌ను అందుకుంటూనే ఉంటాడు.

# మించిన స్కీమ్ మంచి రాబడి కోసం పెట్టుబడి






చాలా మంది తమ డబ్బును మంచి రాబడి ఇచ్చే పథకాల్లో పెట్టుబడి పెట్టాలనుకుంటారు. అలా మీరు కూడా మీ డబ్బును పెట్టుబడి పెట్టాలని చూస్తుంటే.. ప్రభుత్వ రంగ అతి పెద్ద బ్యాంక్ ఎస్‌బీఐలోని ఓ పెట్టుబడి పథకం గురించి తప్పకుండా తెలుసుకోవాల్సిందే. ఈ పథకంలో మీరు మీ డబ్బును బ్యాంకు %ఖీణ% లాగా సురక్షితంగా పెట్టుబడి పెట్టవచ్చు. అవసరమైతే దాన్ని ఉపసంహరించుకోవచ్చు. పథకం పేరు ఏంటంటే.. %హదీ×% మల్టీ-ఆప్షన్ డిపాజిట్ స్కీమ్.డబ్బు పెట్టుబడి విషయానికి వస్తే చాలా మంది తమ డబ్బును సురక్షితంగా, రాబడి కూడా ఎక్కువగా ఉండే ప్రదేశంలో పెట్టుబడి పెట్టాలని కోరుకుంటారు. దీని కోసం ప్రజలు బ్యాంక్ %ఖీణ%లలో మాత్రమే పెట్టుబడి పెడతారు. దేశంలోని అన్ని బ్యాంకులు తమ కస్టమర్లకు బ్యాంక్ %ఖీణ%లను అందిస్తాయి. కానీ %హదీ×% మల్టీ-ఆప్షన్ డిపాజిట్ స్కీమ్ అనేది ఒక రకమైన టర్మ్ డిపాజిట్, అంటే మీరు మీ డబ్బును %ఖీణ% లాగా దీనిలో పెట్టుబడి పెట్టాలి. మల్టీ-ఆప్షన్ డిపాజిట్ స్కీమ్‌లోని రాబడి కూడా %ఖీణ%ల మాదిరిగానే ఉంటుంది. కానీ ఈ పథకంలో పెట్టుబడిదారులు తమకు కావలసినప్పుడు డబ్బును ఉపసంహరించుకోవచ్చు. లోని డబ్బు ఒక నిర్దిష్ట కాలానికి లాక్ చేయబడుతుంది. కానీ ఈ పథకంలో డబ్బు ఖాతాలోనే ఉంటుంది.మల్టీ-ఆప్షన్ డిపాజిట్ పథకం కస్టమర్ కరెంట్ లేదా సేవింగ్స్ ఖాతాకు అనుసంధానించబడి ఉంటుంది. అటువంటి పరిస్థితిలో కస్టమర్ తన డబ్బును అవసరమైనప్పుడల్లా ఉపయోగించుకోవచ్చు. మిగిలిన డబ్బు గా మిగిలిపోతుంది. మల్టీ-ఆప్షన్ డిపాజిట్ పథకంలో మీరు ఒక పరిమితిని నిర్ణయించుకోవాలి. డబ్బు ఈ పరిమితిని దాటినప్పుడు, అది స్వయంచాలకంగా గా మారుతుంది. పరిమితికి మించి ఉన్న నిధులపై మీరు లాగా వడ్డీని పొందతారు. మల్టీ ఆప్షన్ డిపాజిట్ పథకం గురించి ప్రత్యేకత ఏమిటంటే మీరు మీ డబ్బుపై వడ్డీని లాగా సంపాదించవచ్చు. మీ డబ్బును ఎప్పుడైనా ఉపయోగించవచ్చు. వడ్డీ రేట్లు సాధారణ బ్యాంక్ల మాదిరిగానే ఉంటాయి. మేము మీకు ఈ సమాచారాన్ని అందించాము. ఇప్పుడు మీరు మీ బడ్జెట్ ప్రకారం పెట్టుబడి పెట్టవచ్చు. మంచి రాబడిని పొందవచ్చు.

# సూచీల్లో ఫెడ్ జోష్ఒక్క శాతానికి పైగా లాభపడిన ఇరు సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. వచ్చే ఫెడ్ సమీక్షలో వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండ టంతోపాటు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులు కుమ్మరించడంతో సూచీలు కదంతొక్కాయి. లాభాల్లో ప్రారంభమైన సూచీలు చివరి వరకు అదే ట్రెండ్‌ను కొనసాగించాయి. మధ్యాహ్నం తర్వాత అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలు కూడా తోడవడంతోపాటు దేశీయ మదుపరులు కూడా కొనుగోళ్ల వైపు మొగ్గుచూపడంతో ఇరు సూచీలు ఒక్క శాతానికి పైగా బలపడ్డాయి. 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ తిరిగి 85 వేల పాయింట్ల మైలురాయిని తిరిగి అధిగమించగా, నిఫ్టీ కూడా 26 వేల పైకి తిరిగి చేరుకున్నది. చివరకు స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,022.50 పాయింట్లు లేదా 1.21 శాతం లాభపడి 85,609.51 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ సైతం 320.50 పాయింట్లు లేదా 1.24 శాతం అందుకొని 26,205.30 వద్ద స్థిరపడింది. కేవలం తన రికార్డు స్థాయికి పది పాయింట్ల దూరంలో నిలిచింది. సెప్టెంబర్ 27, 2024 నిఫ్టీ రికార్డు స్థాయి 26,277 పాయింట్లకు చేరుకున్న విషయం తెలిసిందే. దీంతో మదుపరుల సంపద రూ.5.5 లక్షల కోట్లకు పైగా పెరిగింది. బీఎస్ఈలో లిట్కస్టైన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.474. 87 లక్షల కోట్లకు చేరుకున్నది.రిలయన్స్ ఏ 21 లక్షల కోట్లుదేశీయ శ్రీమంతుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ మరోసారి రూ.21 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌ను అధిగమించింది. క్రితం వారంలో ఈ కీలక మైలురాయిని అధిగమించిన సంస్థ.. మళ్లీ బుధవారం రూ.21 లక్షల కోట్లను దాటింది. కంపెనీ షేరు ధర 1.99 శాతం ఎగబాకి రూ.1,569.75కి చేరుకున్నది. ఇంట్రాడేలో 2.12 శాతం ఎగబాకి 52 వారాల గరిష్ఠ స్థాయికి చేరుకున్న షేరు చివర్లో ఈ భారీ లాభాలను నిలుపుకోలేకపోయింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.21,24,259. 89 కోట్లుగా నమోదైంది. ఈ ఏడాది ఇప్పటి వరకు కంపెనీ షేరు 29 శాతం ఎగబాకినట్టు అయింది.

శుక్రవారం, నవంబర్ 28, 2025
చర్చ
తెలుగు దిన పత్రిక
12

# నక్సలైట్ ఫ్యామిలీలో పుట్టి 'రాజు వెడ్స్ రాంబాయి



చిన్న సినిమాగా విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి సంచలన విజయం సాధించింది. హీరో, హీరోయిన్లు, డైరెక్టర్ అందరూ కొత్త వారైనా ఈ సినిమా అంచనాలకు మించి కలెక్షన్లు రాబడుతోంది. నవంబర్ 21న విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబడుతోంది. కేవలం నాలుగు రోజుల్లోనే ఈ సినిమా రూ.10 కోట్ల కలెక్షన్లకు చేరువైందని ట్రేడ్ నిపుణులు చెబుతున్నారు. చాలా తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ మూవీ ఇప్పటికే లాభాల బాటలోకి అడుగు పెట్టిందని చిత్ర నిర్మాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డైరెక్టర్ సాయిలు కంపాటి తెరకెక్కించిన రాజు వెడ్స్ రాంబాయి సినిమాలో అఖిల్ రాజ్- హీరోయిన్ తేజస్విని జంటగా నటించారు. ఖమ్మం జిల్లా ఇల్లెందులో జరిగిన ఓ యదార్థ సంఘటన ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించాడు సాయిలు. కొత్త డైరెక్టర్ అయినా తన టేకింగ్, మేకింగ్ స్టైల్ తో అందరి దృష్టిని ఆకర్షించాడు. కాగా ఈ సినిమా భారీ కలెక్షన్లు సాధిస్తోన్న నేపథ్యంలో చిత్ర బృందం సక్సెస్ మీట్స్, ఇతర ప్రమోషన్ ఈవెంట్స్ నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా మాట్లాడితన డైరెక్టర్ సాయిలు తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు.' రాజు వెడ్స్ రాంబాయి.. 2004వ సంవత్సరంలో నిజంగా జరిగిన కథ ఇది అప్పటికి మేము ఇకా చాలా చిన్న పిల్లలం. అప్పట్లో ఈ కథ సంచలనం. ఈ కథను మా నాన్న వాళు ఎక్కువగా వినేవాళ్లు. మా పెదనాన్న నక్సలైట్. అప్పట్లో నేను పెద్దగా దానిని పట్టించుకోలేదు. కానీ కొన్ని రోజులు తర్వాత ఇది నన్ను అలా వెంటాడుతూ వచ్చింది. ఈ వెలుగులోకి రాని కథను చెప్పడానికి ఈ డోలముఖి ఫిలిమ్స్ బ్యానర్ క్రియేట్ అయింది' అని చెప్పుకొచ్చాడు సాయిలు కంపాటి. మొత్తానికి సాయిలు ఇటువంటి విశిష్టమైన కథను ఎంచుకోవడానికి కారణం తనకి ఒక నక్సలైట్ బ్యాక్ డ్రాప్ ఉండటమేని ప్రధానంగా తెలుస్తోంది. అయితే రీసెంట్ గా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో కూడా ఆ పెదనాన్న నక్సలైట్ చెప్పొచ్చో లేదో అని డౌట్ గా చెప్పాడీ సెన్సేషనల్ డైరెక్టర్. అలాగే సినిమాలో విలన్ గా నటించిన వెంకన్న గురించి అడగ్గా.. అతను కొన్ని తర్వాత సూసైడ్ చేసుకొని చచ్చిపోయాడని చెప్పుకొచ్చాడు సాయిలు..

# ప్రభాస్ స్పిరిట్ ఆ సినిమాలో ఆ స్టార్ హీరో కూడా



పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ ఇప్పుడు వరుసగా సినిమాల్లో నటిస్తున్నాడు. అతను నటించిన లేటెస్ట్ సినిమా 'ది రాజా సాబ్' విడుదలకు సిద్ధమవుతోంది. మారుతి తెరకెక్కించిన ఈ కామెడీ హారర్ థ్రిల్లర్ వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలా ఉండగానే ప్రభాస్ నటిస్తోన్న మరో సినిమా ' స్పిరిట్' కూడా అధికారికంగా పట్టాలెక్కింది. అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, 'యానిమల్' సినిమాలతో పాన్ ఇండియా ఫేమస్ అయిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా ముహూర్తం జరిగింది. గా స్టార్ చిరంజీవి ముహూర్త వేడుకకు వచ్చి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా 'స్పిరిట్' చిత్ర తారాగణం గురించి ఇప్పుడు ఆసక్తికరమైన విషయాలు వినిపిస్తున్నాయి. సందీప్ రెడ్డి వంగా ఇప్పుడు పాన్ ఇండియా దర్శకుడు. అదేవిధంగా, ప్రభాస్ కూడా పాన్ ఇండియా స్టార్. కాబట్టి 'స్పిరిట్' సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదల అవుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇప్పుడు నటీనటుల ఎంపిక ప్రక్రియ జరుగుతోంది. బాలీవుడ్ నటి తృప్తి దిమ్రీ ఈ సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. అయితే ఇప్పుడు మరికొంత మంది బాలీవుడ్ స్టార్స్ ను ఈ క్రేజీ ప్రాజెక్టులో చేర్చే అవకాశం ఉంది.'స్పిరిట్' సినిమాలో ప్రభాస్, తృప్తి దిమ్రీ, వివేక్ ఒబెరాయ్, ప్రకాష్ రాజ్ వంటి స్టార్స్ నటిస్తున్నారు. ఇప్పుడు మరో స్టార్ హీరో ఈ ప్రాజెక్టులో భాగం కానున్నట్లు తెలుస్తోంది. అతను మరెవరో కాదు బాలీవుడ్ చాక్లెట్ బాయ్, యానిమల్ మూవీ హీరో రణ్ బీర్ కపూర్. 'స్పిరిట్' సినిమాలో రణ్‌బీర్ కపూర్ అతిథి పాత్రలో కనిపించనున్నాడని చెబుతున్నారు. సినిమాలోని ఒక ముఖ్యమైన సన్నివేశంలో రణ్ బీర్ ఎంట్రీ ఉంటుందని తెలుస్తోంది. ఈ వార్త విని అభిమానులు సంతోషిస్తున్నారు. ప్రభాస్, రణ్‌బీర్ కపూర్ ఒకే సినిమాలో నటించడం ఇదే మొదటిసారి కాబట్టి అంచనాలు ఎక్కువగా ఉన్నాయి.'పెద్ది' సినిమాలో జాన్వీకపూర్‌కి డూప్ గా తెలుగు హీరోయిన్!'స్పిరిట్' దర్శకుడు సందీప్ రెడ్డి వంగా, నటుడు రణబీర్ కపూర్ మధ్య మంచి అనుబంధం ఉంది. 'యానిమల్' సినిమాతో వారు బ్లాక్ బస్టర్ అందుకున్నారు . ఇప్పుడీ స్నేహం కారణంగానే రణబీర్ కపూర్ 'స్పిరిట్' సినిమాలో అతిథి పాత్ర చేయడానికి అంగీకరించి ఉండవచ్చు. అయితే దీనిపై చిత్ర బృందం నుండి అధికారిక సమాచారం లేదు.

# ౬ నెలలుగా బ్రేక్ ఫాస్ట్ ఇదే



ప్రస్తుతం సోషల్ మీడియా ప్రపంచంలో తారలకు సంబంధించిన ప్రతి చిన్న విషయం వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. సినిమాలే కాకుండా హీరోయిన్స్ వ్యక్తిగత విషయాల గురించి తెలుసుకోవడానికి జనాలు తెగ ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలోనే కొన్నిరోజులుగా హీరోహీరోయిన్ల ఫిట్‌నెస్, డైట్ సీక్రెట్స్ వైరలవుతున్నాయి.బాలీవుడ్ బ్యూటీ అనుష్క శర్మ గురించి చెప్పక్కర్లేదు. హిందీలో బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరించిన ఈ అమ్మడు.. ప్రస్తుతం ఇండస్ట్రీకి దూరంగా ఉంటుంది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే క్రికెటర్ విరాట్ కోహ్లీని ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఈ దంపతులకు బాబు, పాప ఉన్నారు. బాలీవుడ్ బ్యూటీ అనుష్క శర్మ గురించి చెప్పక్కర్లేదు. హిందీలో బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరించిన ఈ అమ్మడు.. ప్రస్తుతం ఇండస్ట్రీకి దూరంగా ఉంటుంది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే క్రికెటర్ విరాట్ కోహ్లీని ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఈ దంపతులకు బాబు, పాప ఉన్నారు.అనుష్క శర్మ తన ఫిట్నెస్, క్రమశిక్షణ లైఫ్ స్టైల్ తో ఎప్పుడూ అట్రాక్షన్ అవుతుంటుంది. ఆమె తరచూ తన ఆహారపు అలవాట్లతో అందరినీ ఆశ్చర్యపరుస్తుంటుంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన భోజనం, ఆహారపు అలవాట్ల గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించింది. అనుష్క శర్మ తన ఫిట్నెస్, క్రమశిక్షణ లైఫ్ స్టైల్ తో ఎప్పుడూ అట్రాక్షన్ అవుతుంటుంది. ఆమె తరచూ తన ఆహారపు అలవాట్లతో అందరినీ ఆశ్చర్యపరుస్తుంటుంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన భోజనం, ఆహారపు అలవాట్ల గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించింది.గత ఆరు నెలలుగా తన బ్రేక్ ఫాస్ట్ కేవలం ఇడ్లీ సాంబార్ అని తెలిపింది. తన ఆహారపు అలవాట్లతోనే ఫిట్నెస్, వెయిట్ నియంత్రణ ఆధారపడి ఉందంటోంది. ప్రముఖ పోషకాహార నిపుణుడు డాక్టర్ ర్యాన్ ఫెర్నాండో అనుష్క ఫుడ్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. గత ఆరు నెలలుగా తన బ్రేక్ ఫాస్ట్ కేవలం ఇడ్లీ సాంబార్ అని తెలిపింది. తన ఆహారపు అలవాట్లతోనే ఫిట్నెస్, వెయిట్ నియంత్రణ ఆధారపడి ఉందంటోంది. ప్రముఖ పోషకాహార నిపుణుడు డాక్టర్ ర్యాన్ ఫెర్నాండో అనుష్క ఫుడ్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.ఆమె మోనోట్రోపిక్ డైట్ లేదా మోనో డైట్‌ను అనుసరిస్తుందని వివరించారు. ఒక వ్యక్తి ఒకే భోజనంలో ఒక ఆహార పదార్థం లేదా ఒక రకమైన ఆహారాన్ని మాత్రమే తీసుకుంటున్నట్లు వెల్లడించారు. పండ్లు, పప్పు, బియ్యం, ఇడ్లీ సాంబార్ మాత్రమే తీసుకుంటారట. ఆమె మోనోట్రోపిక్ డైట్ లేదా మోనో డైట్‌ను అనుసరిస్తుందని వివరించారు. ఒక వ్యక్తి ఒకే భోజనంలో ఒక ఆహార పదార్థం లేదా ఒక రకమైన ఆహారాన్ని మాత్రమే తీసుకుంటున్నట్లు వెల్లడించారు. పండ్లు, పప్పు, బియ్యం, ఇడ్లీ సాంబార్ మాత్రమే తీసుకుంటారట.ఈ పద్ధతి జీర్ణ ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుందని అన్నారు. ఒకేసారి ఒకే రకమైన ఆహారాన్ని తీసుకున్నప్పుడు జీర్ణవ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని అన్నారు. ఇది ఆమ్లత్వం, ఉబ్బరం లేదా అజీర్ణం వంటి తక్కువ సమస్యలకు దారితీస్తుందని తెలిపారు. ఈ పద్ధతి జీర్ణ ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుందని అన్నారు. ఒకేసారి ఒకే రకమైన ఆహారాన్ని తీసుకున్నప్పుడు జీర్ణవ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని అన్నారు. ఇది ఆమ్లత్వం, ఉబ్బరం లేదా అజీర్ణం వంటి తక్కువ సమస్యలకు దారితీస్తుందని తెలిపారు.

# ఇంట్లోనే కూర్చుని నెలకు రూ.౬ లక్షలు సంపాదిస్తున్న స్టార్ హీరోయిన్ కాజోల్



బాలీవుడ్‌లో ఒకప్పుడు టాప్ హీరోయిన్‌గా అభిమానుల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న ఆమె%ొా% ఇప్పుడు సినిమాలు దాదాపు తగ్గించేసింది. కానీ ఆమె బ్యాంక్ అకౌంట్ మాత్రం ఖాళీ కావడం లేదు%ొా% బదులుగా ప్రతి నెలా లక్షల రూపాయలు జమ అవుతూనే ఉన్నాయి. అది కూడా ఏం చేయకుండానే. మరి ఇది ఎలా సాధ్యం? ఇంతకీ ఆ హీరోయిన్? ఎవరు?ఏ పని చేయకుండా బ్యాంక్? అకౌంట్లో లక్షలు పడటం వెనుక కథేంటో తెలుసా? ఆమెకు ముంబయిలో బ్యాంక్ స్ట్రీట్ పక్కనే భారీ కమర్షియల్ ప్రాపర్టీ ఉంది. ఆ భవనంలోని రిటైల్ స్పేస్‌ను భారతదేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ బ్యాంక్ అయిన %ఎణఖీజ% బ్యాంక్‌కు రెంట్‌కు ఇచ్చింది. ఒప్పందం ప్రకారం 9 ఏళ్లలో ఆమెకు మొత్తం 8.6 కోట్ల రూపాయలు వస్తాయి%ొా% అంటే సగటున ప్రతి నెలా సుమారు 6.9 లక్ష రూపాయలు!ఒక్క రోజు కూడా ఆఫీసుకు వెళ్లాల్సిన పని లేదు, కెమెరా ముందు నటించాల్సిన అవసరం లేదు, ఎడిటర్‌తో గొడవ పడాల్సిన అవసరం లేదు. ఇంట్లో కూర్చొని కాఫీ తాగుతూ, బ్యాంక్ నుంచి వచ్చే %హామీ%లు చూస్తూ ఇష్టమొచ్చినట్లు ఖర్చు పెట్టేయడమే. ఇంత పెద్ద ప్రాపర్టీ ఎలా వచ్చింది? ఎంత డబ్బు పెట్టుబడి పెట్టింది? ఎప్పటి నుంచి ఈ రెంట్ వస్తోంది? అసలు ఆమె ఎవరు?ఆ స్మార్ట్? ఇన్వెస్టర్? ఎవరో కాదు మన బాలీవుడ్ ఎవర్‌గ్రీన్ బ్యూటీ కాజోల్! 'దిల్‌వాలే దుల్హనియా లే జాయేంగే'తో దేశమంతా అభిమానులను సంపాదించుకున్న ఈ భామ ఒకప్పుడు షారుఖ్?కి బెస్ట్? జోడిగా చాలా సినిమాల్లో నటించి స్టార్ హీరోయిన్?గా ఎదిగింది. ఇప్పుడు ఏ పని చేయకుండా స్మార్ట్?గా నెలకు లక్షల్లో సంపాదిస్తూ ప్రాపర్టీ క్వీన్‌గా మారింది. ప్రస్తుతం కాజోల్ దేవ్‌గన్ ఇప్పుడు సినిమాల కంటే రియల్ ఎస్టేట్ నుంచే ఎక్కువ సంపాదిస్తున్నారు.ఆమె పేరుతో ముంబయిలో ఇంకా ఎన్నో ప్రాపర్టీలు ఉన్నాయని, వాటి నుంచి కూడా కోట్లలో రెంట్ వస్తుందని అంచనా. అందుకే 'స్మార్ట్ వర్క్ ఈజ్ బెటర్ దాన్ హార్డ్ వర్క్' అంటారు కదా.. దాన్నే పాటిస్తూ నటిగానే కాకుండా స్మార్ట్ ఇన్వెస్టర్?గానూ రాణిస్తోంది కాజోల్?. ఒకప్పుడు హార్డ్ వర్క్ చేసి సంపాదించిన డబ్బును ఇప్పుడు స్మార్ట్‌గా పెట్టుబడి పెట్టి%ొా% జీవితాంతం ఆర్థిక భద్రతను సాధించుకుంది ఈ బాలీవుడ్? బ్యూటీ!

# బోల్డ్ సీన్స్‌లో రెచ్చిపోయింది

చాలా మంది హీరోయిన్స్ నటనకు ప్రాధాన్యత పాత్రలను ఎంచుకుంటూ మంచి పేరును సొంతం చేసుకుంటున్నారు. డీగ్లామర్ లుక్ అయినా సరే అంటూ సినిమాలు చేస్తున్నారు. కొంతమంది తమ అద్భుత నటనతో అవార్డులు కూడా సొంతం చేసుకుంటున్నారు. అలాగే బోల్డ్ పాత్రల్లో నటించడానికి కొంతమంది ముద్దుగుమ్మలు సై అంటుంటే మరికొంతమంది మాత్రం నై అంటున్నారు. కానీ ఈ అమ్మడు మాత్రం బోల్డ్ గా నటించడమే కాదు అంతకు మించి కూడా చేస్తా అని చెప్పి అందరికి షాక్ ఇచ్చింది. సినిమా కోసం బికినీలో నైనా నటిస్తా లేదంటే మరో అడుగు కూడా ముందుకు వేసి నగ్నంగానూ నటిస్తా అని తెలిపింది ఆ ముద్దుగుమ్మ. దాంతో ఆమె పై కొందరు ఆరోపణలు చేశారు. కేసులు కూడా పెట్టారు. ఇంతకు ఆ హాట్ బ్యూటీ ఎవరో తెలుసా..? ఆమె మలయాళ ముద్దుగుమ్మ శ్వేతా మీనన్.ఏం సినిమా రా బాబు.! భయంతో వాంతులు చేసుకోవడం ఖాయం.. ఎక్కడ చూడొచ్చంటేగతంలో వచ్చిన రతి నిర్వేదం అనే బోల్డ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది ఈ బ్యూటీ. 2011లో వచ్చిన ఈ మలయాళ సినిమా తెలుగులోనూ డబ్ అయ్యి మంచి విజయాన్ని అందుకుంది. శృంగార నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కింది. ఈ సినిమా తర్వాత శ్వేతా మీనన్ క్రేజ్ భారీగా పెరిగిపోయింది. ఈ సినిమాలో హాట్ హాట్ అందాలతో అదరగొట్టింది శ్వేతా మీనన్. ఈ ముద్దుగుమ్మ అందాలకు కుర్రకారు ఫిదా అయ్యారు. గతంలో అడల్ట్ చిత్రాల్లో నటిస్తూ యువతను తప్పుదోవ పట్టిస్తోందని ఆమె పై ఆరోపణలు వచ్చాయి. మార్టిన్ అనే వ్యక్తి శ్వేత మీనన్ పై ఫిర్యాదు చేశాడు. గతంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. డబ్బుల కోసం ఎలాంటి సినిమాలైనా చేస్తా అని ఆమె చెప్పిందని మార్టిన్ తెలిపాడు. ఫిర్యాదు చేసినా కూడా పోలీస్లు పట్టించుకోవడం లేదని అతను కోర్టును ఆశ్రయించినట్లు తెలిపాడు. తాజాగా ఈ అమ్మడు అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ అధ్యక్షురాలిగా విజయం సాధించింది.లక్ అంటే ఈ బ్యూటీదే.. స్టార్ హీరో సినిమాతో రీ ఎంట్రీ ఇస్తున్న క్రేజీ హీరోయిన్.. 11ఏళ్ల తర్వాత ఇలా.తాజాగా ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేసింది.. తన కెరీర్, జీవితంలో ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి శ్వేతా మీనన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శ్వేతా మీనన్ మాట్లాడుతూ.. నా కూతురికి నేను ఎలాంటి ఆస్తులు కూడబెట్టలేదు.. మంచి ఆరోగ్యం, చక్కటి చదువు ఇవ్వగలిగితే చాలు. కానీ అప్పుడప్పుడూ విహారయాత్రలకు తీసుకెళ్తున్నా. కొన్నిసార్లు మేం నివసించే ఫ్లాట్‌ని నా కూతురు తనదేనని అంటుంది. కానీ 5 పైసలు కూడా ఆమెకు ఇవ్వను అని చెప్పుకొచ్చింది. తల్లిదండ్రులపై ఆధారపడకుండా తను ఎదగాలన్నదే నా పిల్లలకు ఇవ్వాలన్నది నా లక్ష్యం. పిల్లలు పెరిగి పెద్దయ్యే వరకు వాళ్లకు అన్నీ సమకూర్చి ఇవ్వకూడదని శ్వేత మీనన్ చెప్పుకొచ్చింది. అలాగే 12 ఏళ్ల క్రితం నాటి సినిమాపై ఇలా కేసులు పెట్టడం సరికాదు అంటూ తనపై వచ్చిన ఆరోపణల గురించి మాట్లాడింది శ్వేతామీనన్. ఆ సినిమాలు నాకు గుర్తింపును, అవార్డులను తెచ్చిపెట్టాయి. నా పై కేసులు పెట్టడం, ఆరోపణలు చేయడంతో మూడు రోజుల పాటు ఇంట్లోనే ఏడుస్తూ కూర్చొన్నా. కానీ నా కుటుంబం నన్ను నడిపించింది. ఆ సమయంలో అందరికంటే ఎక్కువగా బాధపడింది నా కూతురి గురించే అని శ్వేతా మీనన్ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి.



# క్లోజ్‌గా ఉండటంలో ఎలాంటి తప్పులేదు



బిగ్‌బాస్ సీజన్ 9.. మరికొన్ని వారాల్లో ముగియనుంది. ఈక్రమంలోనే 12వ వారం జరిగిన నామినేషన్స్ మాత్రం పెద్ద రచ్చ చేసాయి. కళ్యాణ్, డీమాన్ బీభత్సమైన గొడవ.. ఆ తర్వాత సంజన, రీతూ మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. అదే కోపంలో రీతూపై నోరు జారింది సంజన. రోజూ రాత్రైతే డీమాన్ పక్కన కూర్చొంటావ్.. నేను చూడలేకపోతున్నా అంటూ మాటలు వదిలింది. దీంతో హౌస్మేట్స్ ఒక్కసారిగా షాకయ్యారు. వెంటనే సంజనపై ఇమ్మాన్యుయేల్ సీరియస్ అయ్యారు. ఒక ఆడపిల్లను ఆ మాట ఎలా అంటావ్. తప్పు అంటూ సంజనపై మండిపడ్డారు. తన గురించి సంజన చేసిన వ్యాఖ్యలపై రీతూ కన్నీళ్లు పెట్టుకుంది.రీతూపై సంజన చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఆడపిల్ల క్యారెక్టర్ తప్పుపట్టేలా సంజన మాట్లాడిందంటూ విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా మాజీ బిగ్‌బాస్ కంటెస్టెంట్ అఖిల్ సార్థక్ సైతం సంజన వ్యాఖ్యలపై రియాక్ట్ అయ్యాడు. ఒక ఆడపిల్ల గురించి అలాంటి కామెంట్స్ చేయడం నచ్చలేదన్నారు. "రీతూపై సంజన గారు చేసిన కామెంట్స్ నన్ను తీవ్రంగా నిరాశపరిచాయి. హద్దులు దాటి అనవసరమైన , మిస్ లీడింగ్ కామెంట్స్ చేశారు. మొదటి నుంచి ఇప్పటివరకు రీతూ తన గౌరవాన్ని కొనసాగిస్తూ వచ్చింది. ఆమె ఎప్పుడూ డీమాన్ తో హద్దులు దాటలేదు. " అని అన్నారు.ఒక అమ్మాయి అబ్బాయి దగ్గరగా కూర్చోవడం.. ఫ్రెండ్షిప్ చేయడాన్ని అనుమానించడం కరెక్ట్ కాదు. అలా ఆలోచిస్తే ఆమె ఔట్ డేటెడ్ మైండ్ సెట్ అనాల్సిందే. ఒకవేళ హద్దులు దాటుంటే నాగార్జున సార్ ఎప్పుడో మాట్లాడేవారు. జనాలు కూడా వాళ్లకు సపోర్ట్ చేయరు. ఆడపిల్ల మీద ఇలాంటి కామెంట్స్ చేసి మళ్లీ ఎందుకు ఏడుస్తుందని అడగడం అన్యాయం. రీతూ ఏడుస్తుందంటే తన బాధను చెప్పడానికే.. కానీ సింపథి కోసం కాదు. బెస్ట్ ఫ్రెండ్ అనుకుంటే అమ్మాయి చేతిలోచేయి వేసి మాట్లాడడం, క్లోజ్ గా ఉండడం తప్పు కాదు. రీతూ ఏంటో జనాలకు తెలుసు" అంటూ చెప్పుకొచ్చారు.

Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com